సంచలన వార్తా పత్రిక

లీడర్

SANCHALANA VAARTHA PATRIKA LEADER

Read / Share / Follow

www.leaderepaper.com
www.facebook.com/leaderramanamurthy/
www.twitter.com/leaderramanamurthy/

ఆదివారం • 3 ఫిబ్రవరి 2019 । సంపుటి : 21 సంచిక : 190 । ఎడిటర్ : వి.వి.రమణమూర్తి । 8 పేజీలు । వెల : రూ. 2.00

Published from Visakhapatnam, Rajahmundry and Hyderabad



టీడీపీతోనే పేదలకు భరోసా

ప్రభుత్వ విప్ గణబాబు

3లో

చివరి బడ్జెట్‌లోనూ
ఆంధ్రాకి ద్రోహమే

బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రస్తావనే లేదు : చంద్రబాబు



అమరావతి: చివరి బడ్జెట్‌లో కూడా కేంద్రంలోని భాజపా ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు ద్రోహమే చేసిందని ముఖ్యమంత్రి చంద్రబాబు మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్ అనే మాటే ఈ బడ్జెట్‌లో ప్రస్తావించలేదన్నారు. రోజుకు 16 రూపాయలు ఇస్తే రైతులకు ఒరిగేదేమీ లేదని విమర్శించారు. 5ఎకరాల భూమి ఉంటే 500 రూపాయలు భిక్ష వేస్తారా అని కేంద్రాన్ని ప్రశ్నించారు. కేంద్రబడ్జెట్ పేదలపై ఏమాత్రం ప్రభావం చూపలేదని పేర్కొన్నారు. పార్టీ నేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన ముఖ్యమంత్రి కేంద్ర బడ్జెట్ లో సామాన్యులకు ఒరిగిందేమీ లేదన్నారు. ఈబీసీ రిజర్వేషన్ల ఆదాయ పరిమితి 8లక్షల రూపాయలు ఉంటే.. ఆదాయపన్నుకు మాత్రం 5లక్షలు పెట్టారని ఇటువంటి విరుద్ధతలు అనేకం ఉన్నాయన్నారు. దేశంలో నిరుద్యోగంపై చైనా కూడా హెచ్చరించిందన్న సీఎం మన రాష్ట్రంలోనే 14లక్షల మందికి ఉపాధి కల్పించామని తెలిపారు. ఒక్క 'కియా' లోనే వేలాదిమందికి

మిగతా 2లో

ఘోర రోడ్డు ప్రమాదం

మినీ బస్సును ఢీకొన్న లారీ.. ఆరుగురు మృతి

చెన్నై : తమిళనాడులో శనివారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. తిరువన్నామలై వద్ద మినీ బస్సును లారీ ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఆరుగురు అక్కడికక్కడే మృతిచెందగా, మరో 31 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనలో గాయపడినవారిలో 8 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలుస్తోంది. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను వైద్యం కోసం సమీపంలోని హాస్పిటల్‌కు తరలించారు. ప్రమాద సమయానికి వ్యాన్‌లో దాదాపు 40 మంది వరకు ఉన్నట్టు సమాచారం. కాంచీపురం నుంచి తిరువన్నామలై వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందని బాధితులు తెలిపారు.



మన నేతలందరూ ఉత్తరులే..!


రైల్వే జోనూ పాయే....!!
ఇది రాజకీయ వైఫల్యమే
ఉత్తరాంధ్రకు రిక్తహస్తం
స్థానికేతర ఎంపీలే సమస్య

(ప్రత్యేక ప్రతినిధి)

మొత్తానికి చివరాఖరి ఆశ కూడా ఆవిరైపోయింది. విశాఖకు రైల్వే జోన్ రాదని తేలిపోయింది అయిదేళ్లుగా ఊరిస్తున్న జోన్ అన్నది ఉత్తమాటేనని పాలకులు తేల్చేశారు. మోడీ సర్కార్ తాజాగా ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో రైల్వే జోన్ ఊసేలేకుండా ముగించేశారు. నిజానికి దీనికీ, బడ్జెట్‌కు కూడా సంబంధం లేదు. కేంద్రం ఓ ప్రకటన ద్వారా కూడా జోన్ ఇవ్వవచ్చును. కానీ, బడ్జెట్‌లో వచ్చే అనేక హామీలు, ప్రకటనలతో భాగంగా జోన్ కూడా ఉంటుందని అంతా ఆశించారు. విశాఖకు రైల్వే జోన్ రాకపోవడానికి ప్రధాన కారణం రాజకీయ పార్టీల, నాయకుల పూర్తి వైఫల్యమేనన్న మాట గట్టిగా వినిపిస్తోంది. గత ముప్పయ్యేళ్లుగా విశాఖ ఎంపీ సీటు వలస నేతల చేతుల్లోనే ఉంది. వారికి విశాఖ జిల్లా ప్రయోజనాలు ఏ మాత్రం పట్టని పరిస్థితి ఉంది. 1989 నుంచి ఉమాగజపతిరాజు, ఎంవీవీఎస్‌మూర్తి, టి సుబ్బరామిరెడ్డి, నేదురుమల్లి జనార్ధనరెడ్డి, దగ్గుబాటి పురంధేశ్వరి, కంభంపాటి హరిబాబు వంటి వారు విశాఖ ఎంపీలుగా ఉంటూ వస్తున్నారు. వీరంతా ప్రకాశం, నెల్లూరు, గోదావరి జిల్లాలకు చెందిన వారు. దాంతో, విశాఖకు సంబంధించిన స్థానిక సమస్యలపై పార్లమెంట్ వేదికగా వీరు తమ వాణిని గట్టిగా వినిపించడంలేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీనికి తోడు స్థానికంగా ఉన్న నాయకులు సైతం విశాఖ జోన్ విషయంలో పెద్దగా స్పందించిన దాఖలాలు లేవన్న ఆవేదన జనంలో ఉంది. ఈ రోజు రైల్వే జోన్ అంటూ ఢిల్లీకి జనఘోష పేరిట కార్యక్రమాలను నిర్వహిస్తున్న మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ తాను అనకాపల్లి ఎంపీగా ఉన్న కాలంలో జోన్ కోసం కృషి చేసింది లేదన్నది కూడా నిష్టుర సత్యమే. అలాగే, విజయనగరం నుంచి ఎంపీలుగా నెగ్గిన బొత్స సత్యనారాయణ, బొత్స ఝాన్సీలక్ష్మి, శ్రీకాకుళం నుంచి ఎంపీగా ఉన్న టీడీపీ నేతలు కింజరపు ఎర్రంనాయుడు వంటి వారు సైతం జోన్ కోసం ఘనమైన పోరాటాలుచేసిన దాఖలాలు లేవు. ఇక్కడ విచారించాల్సిన విషయమేంటంటే యునైటెడ్ ఫ్రంట్ హయాంలో రైల్వే బోర్డు చైర్మన్‌గా ఎర్రంనాయుడు పనిచేశారు. ఆ టైమ్‌లోనే బీహార్, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాల్లో కొత్త జోన్లు వరసగా ఏర్పాటుచేసుకున్నారు. కానీ, ఏపీకి సంబంధించి మాత్రం రైల్వే జోన్‌ను తీసుకురాలేకపోయారు. ఉమ్మడి ఏపీలో దక్షిణ మధ్య రైల్వే జోన్ ఉందని నాడు కారణాలు చెప్పారు. అయితే, విభజన తరువాత ఏపీలో జోన్ అన్నదే లేకుండా పోయింది. దానికి తోడు అయిదేళ్ల క్రితం 2014 ఎన్నికల వేళ అప్పటి

మిగతా 2లో

కమ్మగా చెడగొట్టారు





విభజన చట్టంలో పెట్టిన రైల్వేజోన్ అంశాన్ని కేంద్రప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదట్లో సీరియస్‌గానే కసరత్తుచేసింది. విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ ఏర్పాటుకు గ్రౌండ్ లెవెల్ వర్క్ మొదలుపెట్టింది. ఒరిస్సా గర్నమెంట్‌తో మాట్లాడి ఆదాయంలో ఎక్కువ భాగం వాళ్లకే చెందేటట్లు రాజీ ప్రతిపాదనలు కూడా సిద్ధం చేసింది. ఆదాయం పోయినా జోన్ వస్తే చాలని మనవాళ్లుకూడా అయిష్టంగానే అంగీకరించారు. ఈ దశలో రాజమండ్రి ఎంపీ మురళీమోహన్, నర్సారావుపేట ఎంపీ రాయపాటిసాంబశివరావులు రైల్వే జోన్‌ని విశాఖకు బదులు రాజమండ్రి లేదా గుంటూరులో పెట్టే అవకాశాలను పరిశీలించమని కోరారు. అలాగే అమరావతి

మిగతా 2లో

జగమేమాయ!



ట్రైలర్ ఆకట్టుకోలేదు..సినిమాఏమో అట్టర్‌ప్లాప్.. ఇక ఓట్లు అనే కలెక్షన్లు ఏమొస్తాయ్..!



అక్షరం మురిసిన వేళ...

ఘనంగా 'ప్రరవే' పదో వార్షికోత్సవం
సిరిపురం నుండి హిందీభవన్‌వరకు 'వాక్ విత్ రైటర్స్"
సదస్సులు,పుస్తకావిష్కరణలు
రచయితలతో నిండిన యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ సెమినార్ హాల్

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ప్రజాస్వామిక రచయిత్రుల వేదిక (ప్రరవే) పదేళ్ల వార్షికోత్సవ సంబరాలను నగరంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రరవే ఆధ్వర్యంలో శనివారం ఆంధ్రవిశ్వవిద్యాలయంలోని హిందీశాఖలో యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ సెమినార్ హాల్‌లో ' సమాలోచన- వార్షిక సదస్సు' జరిగింది. ఈసందర్భంగా " స్త్రీ అస్తిత్వ చైతన్యం, సాంస్కృతిక సవాళ్లు" అంశంపై పలువురు వక్తలు ప్రసంగించారు. సదస్సుకు ముందు 'వాక్ విత్ రైటర్స్" నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కృష్ణాబాయి, జి. సీతామహాలక్ష్మీ, కత్తి పద్మ, అనిల్ డ్యాని ప్రారంభించారు. సిరిపురం నుండి హిందీభవన్ వరకు ఈ ర్యాలీ

మిగతా 2లో

అరబిందో పాదయాత్ర



శ్రీకాకుళం : శ్రీకాకుళం జిల్లా రణస్థలం మండలం పైడి భీమవరం పంచాయితీ పరిధిలోని అరబిందో ఫార్మా యాజమాన్యం కార్మిక చట్టాలను, రాజ్యాంగాన్ని అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తోందని, గత 15సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులు న్యాయమైన వేతన ఒప్పందం అడుగుతున్న నేపథ్యంలో కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని,కార్మికులను రకరకాల కారణాలు చూపిస్తూ వేధింపులకు గురిచేస్తోందని అరబిందో

మిగతా 2లో

సంచలన వార్తాపత్రిక

లీడర్

క్లాసిఫైడ్స్

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు. - మేనేజిమెంట్

విశాఖపట్నం | ఆదివారం 3-2-2019



ఆటో నడిపిన చంద్రబాబు



అమరావతి : ఆటోలపై జీవితకాల పన్ను రద్దు చేసినందుకు కృత జ్ఞతలు తెలిపేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నివాసానికి పెద్దసంఖ్యలో ఆటో డ్రైవర్లు శనివారం తరలివచ్చారు. పన్ను ఎత్తివేత నిర్ణయంపై ఆటోడ్రై వర్లు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు ఆటో డ్రైవర్ల నుద్దేశించి మాట్లాడారు. తన జీవితానికి ఆటో డ్రైవర్ల జీవితానికి ఎన్నో దగ్గర పోలికలు ఉన్నాయన్నారు. ఆటో నడుపుతూ కుటుంబాన్ని డ్రైవర్లు పోషిస్తుంటే రాష్ట్రాన్ని నడుపుతూ ప్రజల సంక్షేమాన్ని తాను చూస్తున్నానని చంద్రబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆటోవాలాలకు ముఖ్యమంత్రి మరిన్ని వరాలు కురిపించారు. ఆటో డ్రైవర్ చొక్కా ధరించి తన నివాస ప్రాంగణంలో స్వయంగా ఆటో నడిపి అందరిలోనూ హుషారు నింపారు. ఇంధన ఛార్జీలు, ఇన్సూరెన్స్ భారం కూడా తగ్గించేలా చర్యలు తీసుకుం టామని సీఎం వెల్లడించారు. ఆటోడ్రైవర్లందరికీ పెద్దన్నగా తానుంటాన్నారు. 'ప్రయాణికుల క్షేమం మీరు చూసుకోండి.. మీ క్షేమం నేను చూసుకుం టాను' అని వారితో సీఎం అన్నారు.

ఆంధ్రాకి ద్రోహమే

(మొదటిపేజీ తరువాయి)

ఉద్యోగాలు లభించాయన్నారు. భాజపా వైఫల్యం వల్లే దేశంలో నిరు ద్యోగ సమస్య ఏర్పడిందన్నారు. శాసనసభలో నిన్నటి రోజు చరిత్రలో నిలిచి పోనుందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. వందలాది ఎమ్మెల్యేలు నల్ల చొక్కాలతో నిరసన తెలపటం ఎప్పుడూ జరగలేదన్నారు. దిల్లీలో మన ఎంపీ లు నల్లచొక్కాలతో ధర్నా చేశారని తెలిపారు. రాష్ట్రంలో జేఏసీ బంద్ విజ యవంతమైందన్నారు. అన్యాయాన్ని నిలదీసేందుకే ఈ తీవ్ర నిరసనలని పేర్కొన్నారు. నిన్న నిరసనల్లో పాల్గొన్నవారందరికీ సీఎం ధన్యవాదాలు తెలిపారు.

కమ్మగా చెడగొట్టారు

(మొదటిపేజీ తరువాయి)

చుట్టుప్రక్కల ప్రాంతాల ఎంపీలుకూడా విజయవాడ కేంద్రమైతే బాగుంటుందని ప్రభుత్వానికి రాతపూర్వకంగా సూచించారు. దీంతో రైల్వే అధికారులు, కేంద్రప్రభుత్వం పునరాలోచనలో పడింది. మరోపక్క ఒరిస్సా ప్రభుత్వం వత్తిడి ఎక్కువైంది. దీంతో విశాఖ రైల్వేజోన్ ప్రతిపాదన అటకెక్కింది. కేవలం అమరావతి అభివృద్ధికి అక్కడ భూములు కొన్న తమసామాజిక వర్గానికి మేలు చేయడానికే రైల్వేజోన్‌ను విశాఖ నుంచి తరలించాలని ఈ ఇద్దరు ఎంపీలు సూచించి జోన్ ఆశలపై నీళ్లు చల్లారు.

అక్షరం మురిసిన వేళ...

(మొదటిపేజీ తరువాయి)

కొనసాగింది. అనంతరం జాతీయ అధ్యక్ష, కార్యదర్శులు జెండా ఆవిష్కరించారు.పలు సాం స్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనం తరం జాతీయ అధ్యక్షులు అనిశెట్టి రజిత అధ్యక్షత సభ ప్రారంభమైంది.సదస్సు లక్ష్యాలను జాతీయ కార్యదర్శి కే ఎన్ మల్లీశ్వరి తెలియ చేశారు.కె. సతీష్‌చందర్ ప్రారంభోపన్యాసం చేయగా, ముఖ్యఅతిథి సందేశాన్ని జి. కళ్యాణ రావు అందించారు.అనంతరం బోల్షివిక్ష్ సదస్సు పత్రాల పుస్తక ఆవిష్కరణను ఎం. లక్ష్మీ చేతులు మీదుగా నిర్వహించారు. అరుణాంక్ లత పుస్తక సమీక్షచేశారు. సమన్వయకర్తలుగా డైసీ బెంజిమన్, బేబీ షామిలి వ్యవహరించారు. భోజన విరామం తరువాత మొదటి సమావేశం " పితృస్వామిక సంప్రదాయాలు- లైంగిక ఆధిపత్య ధోరణులు" అనే అంశంపై తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ తిరునగరి దేవకీదేవీ అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. 'వివక్ష సాంస్కృతిక వ్యక్తికరణ వ్యవస్థలు, రూపాలు' అంశంపై కొండవీటి సత్యవతి ప్రసంగించారు.' సింగిల్ విమెన్ జీవితం సామాజిక సాంస్కృతిక సమస్యలు' అంశంపై సజయ, 'లైంగిక దాడు లు, వేధింపులు సాంస్కృతికమూలాలు' అంశం పైబలా బందగీ, 'పితృస్వామిక సంప్రదాయాలు రాజకీయ కోణాలు' అంశంపై ఆచార్య ఎం. నళిని ప్రసంగించగా, సమన్వయకర్తలుగా కొమ్రరాజు రామలక్ష్మీ, అమరజ్యోతి వ్యవహరిం చారు. అనంతరం జరిగిన రెండో సమావేశంలో "మహిళలు- కుల,మత,జాతి సాంస్కృతిక సవాళ్లు" అంశంపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పుట్ల హేమలత అధ్యక్షతన జరిగింది. " కుల వ్యవస్థ అంతర బాహ్య సాంస్కృకతిక సవాళ్లు"అంశంపై ప్రియాంక, మత వ్యవస్థ- ఆంతర బాహ్య సాంస్కృతిక సవాళ్లు అంశంపై జహోరా, ఆదివాసీ మహిళా- సామాజిక సాంస్కృతిక సవాళ్లుపై పద్దం అనసూయ, ప్రత్యామ్మాయ సంస్కృతి నిర్మాణం స్త్రీల నిర్మాణం అంశంపై బి. అనూరాధ ప్రసం గించగా, మందరపు హైమవతి, కొలిపాక శోభారాణి సమన్వయకర్తలుగా వ్యవహరిం చారు. అనంతరం సాయంత్రం 5 గంటలు నుండి 6.30 వరకు సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అరసం ఏపీ, తెలంగాణ, విరసం, జనసాహితి, సాహితీ ప్రవంతి, వికాసం, మంజీరా రచయితల సం ఘం, తెలంగాణ రచయితల సంఘం, ఉత్తరాం ధ్ర రచయితల కళాకారుల వేదిక , తెలంగాణ రచయితల వేదిక, సాహితీ మిత్రులు, కథా సాహితి, శ్రీకాకుళ సాహితి, స్నేహ కళా సాహితి, తెలుగు సాహితీ సాంస్కృతిక సంస్థ, యువ స్పందన, కృష్ణా జిల్లా రచయితల సంఘం, మనోజ్ఞ సాహిత్య సాంస్కృతిక అకాడమీ, చైతన్య వేదిక, సహజ సాంస్కృతిక సంస్థ, పెన్నా రచయితల సంఘం, సాహిత్య సురభి,వరంగల్ రచయితల సంఘం,గోదావరి సాహితీ మిత్రులు,శ్రీలేఖ సాహితి, మిత్ర సాహితి, మొజాయిక్ ఫౌండేషన్, స్ఫూర్తి సాహితి సామాఖ్య, ఉటుకూరి లక్ష్మీకాంతమ్మ పీఠం, గుంటూరు జిల్లా రచయితల సంఘం, నవ్యాంధ్ర రచయితల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానిక పుస్తకాలు పురుగులు గ్రూప్ , సంస్కృత గ్లోబల్ స్కూల్, ఎమెస్కో, గురదక్షిణ చారిటబుల్ ట్రస్ట్, క్రెడాయ్ (విశాఖపట్నం), పేరిచర్ల లక్ష్మీకాంతమ్మ, రైటర్స్ అకాడమీ చైర్మన్ వి.వి. రమణమూర్తి, శివలక్ష్మీపార్వతి, యలవర్తి రాజేంద్రప్రసాద్, మండపాక కామేశ్వరరావు, సతీష్‌రెడ్డి తదితరులు సహకరించారు.

3న ముగింపు సమావేశం

రెండు రోజులు పాటు నిర్వహిస్తున్న పదేళ్ల ప్రరవే కార్యక్రమంలో భాగంగా మూడోతేదీ ఆదివారం మూడో సమావేశాన్ని నిర్వహించను న్నారు. కార్యక్రమంలో భాగంగా ఉదయం 9.30 గంటలు నుండి 12.30 వరకు 'ప్రరవే పదేళ్ల ప్రయాణం-మరొక పదేళ్ల ప్రణాళిక' అంశంపై కాత్యాయాని విద్యహే,పి. రామలక్ష్మీ అధ్యక్షతన చర్చాగోష్ఠి నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమానికి విష్ణుప్రియ, శాంతి ప్రబోధ సమన్వయకర్తలుగా వ్యవహరించనున్నారు. అలాగే నాల్గో సమావేశంలో ' భిన్న అస్తిత్వాలపై సాంస్కృతిక అణచివేత-సాహితి ప్రతిఫలనాలు" అంశంపై నల్లూరి రుక్మిణి అధ్యక్షతన కార్యక్ర మం జరగనుంది. 'స్త్రీల సాహిత్యంలో ప్రతిఫ లించిన సాంస్కృతిక ఒత్తిళ్లు" అంశంపై డాక్టర్ వాడ్రేవు వీరలక్ష్మీదేవి ప్రసంగించను న్నారు. 'కుల సాంస్కృతిక సవాళ్లు- సాహిత్యం' అంశంపై డాక్టర్ కాసిం, మత సాంస్కృతిక సవాళ్లు- సాహిత్యం అంశంపై ఖాదర్ మొహి యద్దీన్, ఆదివాసీ మహిళ జీవన సంస్కృతి సాహిత్యం అంశంపై ఊకే రామకృష్ణదొర ప్రసంగించనున్నారు. సమన్వయవర్గంగా తాయమ్మ కరుణ, సమతారోష్ని వ్యవహరిం చనున్నారు. మధ్యాహ్నం 3 గంటలు నుండి 4 గంటలవరకు జాతీయ సమన్వయకర్త భండా రు విజయ, జాతీయ కోశాధికారిగా రెహన, ముఖ్యఅతిథి సందేశాన్ని కుప్పిల పద్మ, ప్రరవే కథా సంకలనం ఆవిష్కర్త ఎమ్మెస్కో కృష్ణ జ్యోతి, ప్రరవే కథా సంకలనం సమీక్షను వాసిరెడ్డి నవీన్, సమన్వయకర్తగా మానస ఎండ్లూరి వ్యవహరించనున్నట్టు నిర్వాహకులు తెలిపారు.

అరబిందో పాదయాత్ర



(మొదటిపేజీ తరువాయి)

ఫార్మా లిమిటెడ్ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి (ఐఎఫ్‌టియు) ఎస్.అప్పలనాయుడు ఆవేదన వ్యక్తం చేసారు. కార్మికుల కనీస వేతనం 15వేలనుంచి 18 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. కార్మిక అధికారుల, రెవెన్యూ అధికారుల, పోలీస్ అధికారుల కనుసన్నల్లో కార్మిక హక్కులను కాలరాస్తున్నారని విమర్శించారు. ఇఫ్టూ అనుబంధ అరబిందో ఫార్మా లిమిటెడ్ కార్మిక సంఘం ఇచ్చిన ఛార్టర్ ఆఫ్ డిమాండ్ల పత్రాన్ని యాజమాన్యం నిరాకరించిందని ఆరోపిం చారు. యాజమాన్య నిరంకుశ వైఖరికి పారిశ్రామిక అశాంతి ఏర్పడుతోందన్నారు .నిరంతరం కార్మికులను కేసుల పేరుతో బెదిరిస్తున్నారని యూనియన్‌నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.దీనిలో భాగంగా 50మందిపై అక్రమకేసులు బనాయించి 56మందిని విధులనుంచి తొలగించడం సరికాదన్నారు. ఫిబ్రవరి 2 నుంచి 4వ తేదీవరకు పైడిభీమవరం అరబిందో కం పెనీ నుండి శ్రీకాకుళం జిల్లా కలెక్టరేట్ వరకు తలపెట్టిన పాదయాత్రను జెండా ఊపి ప్రారంభిం చారు. ఈ పాదయాత్ర పైడిభీమవరం, కోష్ట, రణస్థలం మీదుగా సుభద్రాపురం చేరుతుందన్నారు. అక్రమంగా విధులనుంచి తొలగించిన కార్మికులను పనిలో పెట్టుకోవాలని, అక్రమకేసులు తక్షణమేఎత్తివేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్ఐయు రాష్ట్ర కార్యదర్శి జె వెంకటేశ్వర్లు, యూనియన్ అధ్యక్షులు, ఐఎఫ్ఐయు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం వెంకటేశ్వర్లు, రైతుకూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి తాండ్ర పిఒడబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం లక్ష్మి, ఉపాధ్యక్షులు పి రమ, రాష్ట్ర నాయకులు ఎస్ వెంకటలక్ష్మి, ఐఎఫ్ఐయు శ్రీకాకుళం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ నీలంరాజు, ఐఎఫ్ఐయు విశాఖజిల్లా ప్రధాన కార్యదర్శి కె మల్లయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కె నిర్మల, అరుణోదయ నాయకులు అప్పల హరి, అరబిందో ఫార్మా కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి దొర్లె అప్పలనాయుడు, ఉపాధ్యక్షులు సిహెచ్ రాము నాయుడు, కార్యదర్శి పి ఆదినారాయణ, కోశాధికారి రమణ, నాయకులు చిన్నారావు, తిరుపతిరావు, ఎంకలపల్లి శ్రీనివాసరావు, ఎం.మహాలక్ష్మినాయుడు, కెల్ల, శ్రీను, గోవింద్, రమణ ప్రజాస్వామిక వాదులు, రాజకీయపార్టీలు, ప్రజలు సంఘీభావం తెలుపుతూ జయప్రదం చేయాలని కోరారు.

ఎక్స్‌ప్రెస్ టీవీ ఎండి హత్యకు అక్కడే కుట్ర ?

ఆయన మేనకోడలు పాత్రపై ఆరా



విజయవాడ, అనుమానాస్పద స్థితిలో మ ృతిచెందిన కోస్టల్ బ్యాంకు వాటాదారుడు చిగురుపాటి జయరాం చౌదరిది హత్యేనని పోలీసులు నిర్ధరించిన విషయం తెలిసిందే. ఈ కేసుకు సంబంధించిన దర్యాప్తును నందిగామ పోలీసులు ముమ్మరం చేశారు. ఇప్పటికే ఈ విషయమై జయరాం కుటుంబ సభ్యులు, బంధువులు, సన్నిహితులు, కోస్టల్ బ్యాంకు సిబ్బందిని పోలీసులు ప్రశ్నించారు. దర్యాప్తులో భాగంగా హైదరాబాద్‌లో ఉంటున్న జయరాం మేనకోడలు మాధురి అలియాస్ శిఖా చౌదరిని పోలీసులు నందిగామకు తరలించారు. హత్యలో ఆమె పాత్రపై కూడా అనుమానం వ్యక్తమవుతోంది. గతంలో ఎక్స్‌ప్రెస్ టీవీ ఎండీగా ఉన్న శిఖాకు జయరాంతో విభేదాలు ఉన్నట్టు సమాచారం. ఇప్పటి వరకూ వెల్లడైన విషయాలను బట్టి హైదరాబాద్ కేంద్రంగానే జయరాం హత్యకు కుట్ర జరిగినట్టు పోలీసులు భావిస్తున్నారు. కారులో మద్యం సీసాలు లభ్యం కావడంతో జయరాంతో ఉన్నవారే ఈ హత్యకు పాల్పడి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. అలాగే, ఆయనకు మద్యం సేవించే అలవాటులేదని, డ్రైవర్ లేకుండా కారులో ప్రయాణించరని సన్నిహితులు చెబుతున్నారు. పతంగి టోల్‌గేట్ వద్ద నమోదైన సీసీటీవీ ఫుటేజ్‌లో కారులో జయరాంతోపాటు మరో ఇద్దరు ప్రయాణించినట్టు తేలింది. అలాగే తెలుపు రంగు చొక్కా ధరించిన ఓ వ్యక్తి కారు నడిపినట్టు గుర్తించారు. జయరాం చౌదరికి భద్రతకు గన్‌మెన్ ఉన్నా, ఇంటి నుంచి బయలుదేరినప్పుడు అతడిని తీసుకెళ్లలేదని విచారణలో తేలింది. కాల్ డేటా ఆధారణంగా కీలక ఆధారాలను సేకరించడానికి పోలీసులు ప్రయత్నిస్తున్నారు. కృష్ణా జిల్లా నందిగామ మండలం ఐతవరం వద్ద జాతీయ రహదారిపై శుక్రవారం తెల్లవారుజామున కారులోని మ ృత దేహాన్ని చూసిన స్థానికులు.. పోలీసులకు సమాచారం అందించారు. దీంతో అక్కడకు చేరుకున్న పోలీసులు, తర్వాత కారులో ఉన్నది చిగురుపాటి జయరాంగా గుర్తించారు. జయరామ్ మ ృతదేహం కారు వెను క సీట్లో ఉండగా, ఆయన తలకు బలమైన గాయాలయ్యాయి. మరోవైపు, జయరాం మ ృతదేహానికి పోస్ట్‌మార్టం నిర్వహించిన అనంతరం హైదరాబాద్ తరలించారు. ప్రస్తుతం ఆయన మ ృతదేహాన్ని బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ మార్చురీలో ఉంచారు. ఆయన భార్య, పిల్లలు శనివారం సాయంత్రానికి హైదరాబాద్ చేరుకోనున్నారు. ఆదివారం మధ్యాహ్నం జయరాం అంత్యక్రియలు హైదరాబాద్‌లో నిర్వహించున్నారు.

ఉత్తరులే..!

(మొదటిపేజీ తరువాయి)

బీజేపీ ప్రధాని అభ్యర్థిగా నరేంద్రమోడీ విశాఖలో జరిగిన సభలో ఆయనతో పాటు, బీజేపీ నేతలు రైల్వే జోన్‌పై గంభీరమైన హామీ ఇచ్చారు. తాము అధికారంలోకి వస్తే ఆరు నెలలలో జోన్ కల సాకారం చేస్తారమని చెప్పు కొచ్చారు. అనుకున్నట్లుగానే కేంద్రంలో మోడీ సర్కార్ వచ్చింది. తొలిగా రైల్వేశాఖ మంత్రిగా నియమితుడైన కర్నాటకకు చెందిన సదానంద దగౌడ ఈ విషయంలో సానుకూలంగా ఉన్నా రని కూడా వార్తా కథనాలు వచ్చాయి. అప్పట్లో ఏపీ నుంచి బీజేపీ తరపున కీలకపాత్ర పోషించిన కేంద్ర మంత్రి వెంకయ్యనాయుడు సైతం జోన్ కోసం తన వంతుగా గట్టిగానే ప్రయత్నాలు చేశారు. ఓ దశలో జోన్ ఖాయమ ని కూడా అనుకున్నారు. కానీ, ఎక్కడ పడిందో తెలియదు కానీ రెడ్ సిగ్నల్ పడిపోయింది. ఇక, కేంద్రంలో వరుసగా రైల్వే మంత్రులు మారుతూ వచ్చారు. ఏపీ నుంచి రాజ్యసభ కోటాలో ఎన్నికైన సురేష్ ప్రభు రైల్వే మంత్రిగా ఉన్నారంటే ఇక రైల్వే జోన్ ఖాయమని కూడా గట్టి నమ్మకం ఏర్పడింది. ఆయన టైమ్‌లోనూ ఏదీ జరగలేదు. తరువాత పీయూష్ గోయల్ వచ్చారు. ఆయన పరిశీలిస్తాం, చూస్తామంటూ పుణ్యకాలమంతా నెట్టేశారు. ఓ దశలో విభజన హామీలలో రైల్వే జోన్ విషయం పరిశీలించమనే ఉంది తప్ప ఇవ్వాలని లేదని బాంబు పేల్చారు. ఇక, బీజేపీ నేతలు సైతం ఏపీకి రైల్వే జోన్ ఖాయమని, అది విశాఖలో వస్తుందా, విజయ వాడ పోతుందా చెప్పలేమంటూ తోచిన రీతిన ప్రకటనలు చేశారు. ఈ ప్రకటనలు పట్టుకుని టీడీపీ నేతలు ప్రాంతీయ వాదానికి తెర లేపారు. విజయవాడలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌లో జరిగే ఎంపీల వార్షిక సమావేశంలో సైతం నరసారావుపేట ఎంపీ రాయపాటి సాంబశివరావు విశాఖ రైల్వేజోన్ వద్దని డిమాండ్ చేశారు. విశాఖకు రైల్వే జోన్ అన్నది దశాబ్దాల నాటి డిమాండు. అసలు ఈ ఆలోచన అన్నది ఇంకా పాతదంటారు. 1970 దశకం తొలినాళ్లలో అప్పటి నాయకులు తెన్నేటి విశ్వనాథం వంటి వారు విశాఖకు రైల్వే జోన్ కావాలని మొదటిసారి నినదించారని చరిత్ర చెబు తోంది. ఇక, 1990 దశకంలో ఈ డిమాండు బాగా పెరిగి పెద్దదైంది. దేశంలో ఇప్పటికి 17 వరకూ జోన్లు ఉన్నాయి. కొత్త జోన్లకు విధి విధానాలు రూపకల్పన చేయాలని పలు మార్లు రైల్వే బోర్డు చెబుతూ వస్తున్నా రాజకీయ కారణాలతోనే జోన్లు ఏర్పాటుకావడం జరుగుతోంది. విశాఖ జోన్‌కు మాత్రం అన్నీ ఉన్నా రాజకీయ నాయకత్వం సరైనది లేకపో వడం వల్లనే జోన్ రావడంలేదని అర్థమవుతోంది. ఇక్కడ మరో ఆసక్తికరమైన కథనం కూడా వినిపిస్తోంది. ప్రస్తుతం విశాఖలోని వాల్తేరు డివిజన్ ఒడిషాలోని తూర్పు కోస్తా రైల్వే జోన్‌లో కలసిఉంది. రేపటి రోజున జోన్‌గా విడగొ ట్టాలంటే తూర్పు కోస్తాను ముక్కలు చేయాల్సి ఉంటుంది. ఏడాదికి 18 వేల పై చిలుకు ఆదాయం గడిస్తున్న వాల్తేరు రైల్వే డివిజన్‌ను వదులుకునేందుకు ఒడిషా సర్కార్ ఒప్పుకో వడంలేదని కూడా ప్రచారంలో ఉంది. అయితే, విశాఖకు జోన్ ఇస్తే తమకు అభ్యంతరంలేదని కొద్ది కాలం క్రితమే ఒడిషా ఎంపీలు కూడా విస్పష్టంగా ప్రకటించారు. కానీ, ఇపుడు కూడా జోన్ ఇవ్వలేకపోవడానికి అదే ఒడిషా రాజకీయమే కారణంగా చెబుతున్నారు. రేపటి రోజున ఒడిషాలో అధికారంలోకి రావాలని, ఎక్కువ ఎంపీ సీట్లు నెగ్గాలని ఆరాటపడుతున్న అక్కడి బీజేపీ నేతలే విశాఖ రైల్వే జోన్‌కు అడ్డుగా మారారని అంటున్నారు. విశాఖకు రైల్వే జోన్ ఇచ్చినా ఏపీలో బీజేపీ ప్రాబల్యం ఏమాత్రం పెరగదని, అదే, ఒడిషాలో రాజకీయంగా మంచి దూకుడు మీద ఉన్న బీజేపీకి ఈ జోన్ ఇవ్వడం వల్ల ప్రత్యర్థి బీజేడి, కాంగ్రెస్‌ల నుంచి విమర్శలతో పాటు స్థానిక ఒడిషా ప్రజానీకం వద్ద కూడా రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుకోలేకపోయారన్న విమర్శలు వస్తాయన్న కారణంలోనే కాషాయ నాయకులు కోరి మరీ విశాఖ జోన్ రాకుండా రెడ్ సిగ్నల్ చూపిస్తున్నారని అంటున్నారు. దానికి ధీటుగా ఏపీ బీజేపీ నేతలు స్పందించి కేంద్రాన్ని ఒప్పించలేకపోవడంవల్లనే విశాఖ రైల్వే జోన్ అన్నది కలగా మిగిలిపోతోందని అంటున్నారు.

ఇపుడున్న పరిస్థితులలో జోన్ రాకపోతే రేపటి రోజున మళ్లీ మోడీ ప్రధాని అయినా జోన్ రాదు, ఆయన స్థానంలో సంకీర్ణ ప్రభు త్వాలు అధికారం చేపట్టినా ఆ ఊసే ఉండదని అంటున్నారు. మొత్తానికి చూసుకుంటే అన్నీ రకాలైన అవకాశాలూ ఉన్నా కూడా రాజకీయపరమైన నాయకత్వ వైఫల్యం మూలంగానే విశాఖకు రైల్వే జోన్ దక్కడంలేదన్నది అందరి మాటగా ఉంది.

రూ. లక్ష కోట్లు దాటిన జీఎస్‌టీ

దిల్లీ: ఈ ఏడాది తొలి నెలలో వస్తు, సేవల పన్ను(జీఎస్‌టీ) వసూళ్లు రూ. లక్ష కోట్లు దాటాయి. 2018 డిసెంబరులో జీఎస్‌టీ వసూళ్లు రూ. 94,725 కోట్లుగా ఉండగా.. గత నెలలో ఇవి రూ. 1.02లక్షల కోట్లకు పెరిగాయి.

2018 జనవరిలో వసూలైన రూ. 89,825కోట్ల జీఎస్‌టీతో పోలిస్తే ఇది 14శాతం ఎక్కువ.

ఇక ఈ ఏడాది జనవరి 31 నాటికి రిటర్నులు దాఖలు చేసిన వారి సంఖ్య 73.3లక్షలకు చేరింది. '2019 జనవరిలో జీఎస్‌టీ వసూళ్లు రూ. 1,02,503కోట్లుగా ఉన్నాయి.

ఇందులో కేంద్ర జీఎస్‌టీ రూ. 17,763కోట్లు కాగా.. రాష్ట్ర జీఎస్‌టీ రూ. 24,826కోట్లు, ఇంటిగ్రేటెడ్ జీఎస్‌టీ రూ. 51,225కోట్లు, సెస్ రూ. 8,690కోట్లుగా ఉంది' అని ఆర్థికశాఖ శనివారం ఓ ప్రకటనలో వెల్లడించింది.

2017 జులై 1న జీఎస్‌టీ అమల్లోకి వచ్చిన తర్వాత వసూళ్లు రూ. లక్ష కోట్ల మైలురాయిని దాటడం ఇది మూడోసారి. గతేడాది ఏప్రిల్, అక్టోబరులోనూ వసూళ్లు లక్ష కోట్లు దాటాయి.

2018 ఏప్రిల్‌లో జీఎస్‌టీ వసూళ్లు రూ. 1.03లక్షల కోట్లుగా ఉండగా.. అక్టోబరులో రూ. 1,00,710 కోట్లు జీఎస్‌టీ కింద వసూలయ్యాయి. కాగా.. ఏప్రిల్ తర్వాత అత్యధిక జీఎస్‌టీ వసూలవడం మళ్లీ ఇప్పుడే.

17న బీసీ గర్జన



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: 2014 ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా తెలుగు దేశం ప్రభుత్వం అన్యాయం చేసిందని ఇప్పుడు హామీలను నెరవేర్చమంటే ఎదురుదాడి చేస్తోందని వైసీపీ కోస్తా ఉత్తరాంధ్రా బీసీ రీజనల్ కో ఆర్డినేటర్ వివిఎస్ దివాకర్ పక్కి అన్నారు. ఈ ఘటనపై వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నిర్ణయాల మేరకు ఈ నెల 17వ తేదీన ఏలూరులో బీసీల గర్జన కార్యక్రమం చేపడుతున్నట్టు వెల్లడించారు. రాష్ట్రంలో బీసీ రాజకీయ, రాజకీయేతర సాంఘిక కుల సంఘాల నాయకులు ప్రజలు గర్జలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా సోమవారం విశాఖ నగర వైసీపీ కార్యాలంలో కోస్తా ఉత్తరాంధ్రా జిల్లాల పార్లమెంట్ అధ్యక్షులు, కో ఆర్డినేటర్లు, అసెంబ్లీసమన్వయ కర్తలు, బీసీ విభాగ అసెంబ్లీ పార్లమెంటరీ అధ్యక్షులు, రాష్ట్ర జిల్లా,నియోజక వర్గ, మండల, వార్డు స్థాయిల్లోని బీసీఅధ్యక్షులు, కార్యదర్శులు, సంయుక్త కార్యదర్శులు బీసీ విభాగ ప్రతినిధులు పాల్గొని గర్జనపై సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ సమావేశంలో వివిధ తీర్మానాలు, సబ్‌ప్లాన్, అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలు ప్రస్తావించారు. ఈసమావేశంలో రాష్ట్ర బీసీ అధ్యయన కమిటీ సభ్యులు నర్సగౌడ, రాష్ట్ర బీసీ సమన్వయకర్త ప్రభాకర్, అదనపు కార్యదర్శి రవిరెడ్డి, విశాఖ అనకాపల్లి పార్లమెంట్ బీసీ విభాగం అధ్యక్షులు రామన్న పాత్రుడు, కోటాను రాము, నాయకులు చొక్కర శేఖర్ రవి తదితరులు పాల్గొన్నారు.

43వ వార్డులో పింఛన్ల పంపిణీ



పింఛన్లు అందజేస్తున్న ఎమ్మెల్యే గణబాబు

ఎన్ఏడ,న్యూస్‌లీడర్ స్థానిక జీవీఎంసీ 43వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు శనివారం పచ్చుని వర్గం శాసన సభ్యుడు పి గణబాబు చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు .ఈ సందర్భముగా ఎంఎల్ఏ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రంలో లోటు బడ్జెట్ ఉన్న బడుగు బలహీన వర్గాలకు వ ృద్ధులకు వికలాంగులకు వారి అభ్యున్నతే ధ్యేయంగా ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా జిల్లాలో 4.13 లక్షల మంది పిం ఛన్లు పొందుతున్నారు. వీరిలో జనవరి వరకు దివ్యాంగులు మినహాయించి మిగతా పింఛన్లన్నింటికీ రూ.1000 ఇచ్చేవారు. దివ్యాం గులకు రూ.1500 చొప్పున పింఛన్లు ఇస్తున్నారు. దీనికోసం నెలకు రూ.44 కోట్ల వరకు ఖర్చయ్యేది. ఫిబ్రవరికి వచ్చేసరికి భరోసాను రెట్టింపు చేశారు. రూ.వెయ్యి పింఛను అందుకునే వారికి రూ.2 వేలు, 1500 పింఛను అం దుకునే వారికి రూ.3 వేలు చొప్పున ఇవ్వను న్నారు. అంతేకాకుండా జనవరి ఎరియ ర్ పింఛను కూడా ఫిబ్రవరి రెట్టిం పు భరోసాతో కలిపి ఇస్తుం డడంతో ఈనె ల ఒక్కొక్కరికి రూ.3 వేల నుంచి రూ.4500 వరకు లబ్ధిచే కూరనుంది అని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో వార్డు టిడిపి అధ్యక్షుడు శరగడం రాజ శేఖర్ ,జోనల్ కమిషనర్ రమణమూర్తి ఎపీడివో గౌరీశంకర్ ,కె వెంకటరావు జోగినా యుడు పెంటకోట ఈశ్వరరావు, స్థానికులు మహిళలు పాల్గొన్నారు

32వ వార్డులో 'రావాలి జగన్- కావాలి జగన్



రావాలి జగన్-కావాలి జగన్ కార్యక్రమంలో పాల్గొన్న కె.కె. రాజు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ :32వ వార్డు 80 అడుగుల రోడ్డు,రమ చంద్ర నగర్, లో వార్డు అధ్యక్షులు కె.వి.బాబా ఆధ్వర్యంలో80,81,82,100 బూత్ లలో నిన్ను నమ్మం బాబు , రావాలి జగన్ కావాలి జగన్ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె. రాజు, 32వ వార్డు అధ్యక్షులు కె.వి.బాబా,అయుబ్,ని జాం,భాష, వల్లి, సోపియ, అక్తరి,భలమని, శాజాన్,ఆశిఖ్,ఇస్మాయిల్,ప్ర సాద్,పి.రాంబాబు, కిరణ్ రాజు,ఆళ్ళ.శివ గణేష్,రాయుడు శ్రీను,పి.మధు లత నాయుడు, ముత్యం. సుధ,పమోటి.బాబ్జీ,సేనాపతి.అప్పారావు, బొడ్డేటి. నాగు,సి హెచ్. ఈశ్వర రావు,ముత్యం.సూర్యారావు, కె.పి.రత్నాకర్,షేఖ్. బాబ్జీ, బి. అనురాధ, రామలక్ష్మి,ఎన్.రవికు మార్,జి.జ్యోతి,నంభాళ్ళ.ఈశ్వర రావు,కె.సూర్య, కె.చి న్నా,బి.గోవింద్,పద్మ, శేఖర్,బాబ్ జాన్,పి.పద్మ, అమ్మ జీ,కవిత రెడ్డి, చిరం జీవి,గోవింద రాజు, కె.రమణమ్మ, పాల్గొన్నారు.

వైసీపీ కార్యకర్తల సమావేశం



గోపాపట్నం,న్యూస్‌లీడర్ 57వ వార్డు కోట నరవ లో వైసీపీ కార్యకర్తల సమావేశం అధ్యక్షుడు దాడి నూకరాజు ఆధ్వర్యంలో జరిగింది ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపిం చాలన్నారు ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడు వేలే పనిచేయాలన్నారు బూత్ స్థాయి నుండి పటిష్టంగా తయారవ్వాలి అన్నారు తెలుగుదేశం అక్రమాలకు పాల్పడుతుందని దాన్ని మన అరికట్టాలన్నారు



ఏయూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ లా కళాశాలలో శనివారం ఉదయం నిర్వహించిన యువ పార్లమెంట్ సభ ను ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వరరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు నిర్వహిస్తున్న పార్లమెంటు సభ. – న్యూస్‌లీడర్, విశాఖపట్నం

ప్రజాశాంతి అధికారంలోకి రావడం ఖాయం

సర్వేలో 79 అసెంబ్లీ స్థానాల్లో విజయం కేఏ పాల్

విశాఖపట్నం,న్యూస్‌లీడర్ ప్రజాశాంతి పార్టీ రానున్న ఎన్నికల్లో ఘన విజయం సాధించబోతోందని, ఇందుకు సంబంధించి సర్వేలో కూడా తమకు అనుకూలంగా ఫలితాలు వచ్చాయని ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కేఏ పాల్ అన్నారు. శనివారం నగరంలోని ఒక హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2019 సార్వత్రిక ఎన్నికలను ప్రజాశాంతి పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నదన్నారు. రాష్ట్రంలో ఏదైనా రాజకీయ పార్టీతో పొత్తులు కుదిరితే కొన్ని స్థానాల్లోను, లేకపోతే అన్ని స్థానాల్లో ను పోటీచేసేందుకు సిద్ధమౌతున్నామన్నారు. ప్రజాశాంతి పార్టీ, ఆంధ్రప్రదేశ్‌లో 79 అసెంబ్లీ స్థానాల్లో విజయం సాధిస్తుందని ఒక సర్వేలో స్పష్టమైందన్నారు. బీజేపీకి 2 శాతం, జనసేనకు 5 శాతం, వైసీపీకి 15 శాతం, టీడీపీకి 18 శాతం, ప్రజా శాంతి పార్టీకి 39 శాతం ఓట్లు వస్తాయని వెల్లడించారు.తనపై కేసులు పెట్టి ఇబ్బంది



సమావేశంలో మాట్లాడుతున్న కేఏ పాల్

పెట్టాలనుకున్న చంద్రబాబు కుట్ర సఫలీకృతం కాలేదని.. అందుకే కోర్టులో విజయం సాధించానని తెలిపారు. ఈ సమావేశంలో పాల్ సతీమణి అలివా మేరి కిలారి, పలువురు ప్రజాశాంతి నాయకులు పాల్గొన్నారు.

టీడీపీతోనే పేదలకు భరోసా : గణబాబు

ఎన్ఏడీ, న్యూస్‌లీడర్ : పేదల అభ్యు న్నతి తెలుగుదేశం పార్టీతోనే సాధ్య మని పశ్చిమ నియోజకవర్గం ఎమ్మె ల్యే పి గణబాబు అన్నారు. నియోజక వర్గంలోని 36,41,42, 67 వార్డుల లో పసుపు – కుంకుమ 2 చెక్కుల పంపిణీ, ఎన్టీఆర్ భరోసా పది రెట్ల కు పెంపు కార్యక్రమంలో పాల్గొన్న అయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి అనేక కార్య క్రమాలు చేపడు తుందన్నారు. వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకుని, ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. నియోజకవర్గ అభివృద్ధికి నాలుగున్నర యేళ్లలో అన్నివిధాల కృషి చేసినట్లు తెలిపారు. తను ఎమ్మెల్యేగా నిరంతరం నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తూ , ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రాధాన్యత ఇచ్చానన్నారు. ఈ సందర్భంగా లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ వార్డ్ అధ్యక్షులు పెంటకోట త్రినాథ రా వు సర్వసిద్ది ఉమామహేశ్వర రావు, 40వ వార్డు టీడీపీ కార్య నిర్వాహక కార్యదర్శి సదరం జ్ఞానేష్ , మాజీ కార్పొరేటర్



సభను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే గణబాబు

పెంటకోట వీర లక్ష్మి , కార్తీక్ (కుట్టా)కార్యకర్తలు, లబ్ధిదారులు , స్థానికులు మహిళలు పాల్గొన్నారు.

సంగీతంతో మానసిక ప్రశాంతత

ఈపీడీసీఎల్ సీఎండీ హెచ్‌వై.దొర

విశాఖపట్నం,న్యూస్‌లీడర్ : సంగీతంతో మానసిక ప్రశాంతత లభించడం తోపాటు వారు కోరుకున్న రంగంలో ఉన్నత స్దాయి లక్ష్యాలు అధిరోహిం చడానికి అవకాశం కలుగుతుందని ఈపీడీసీఎల్ సీఎండీ హెచ్.వై.దొర అన్నారు. వైజాగ్ జర్నలిస్టుల ఫోరమ్, చైల్డ్ రైట్ ప్రొటక్షన్ ఫోరమ్ ఆధ్వర్యంలో శనివారం ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సంగీతం శిక్షణ కార్యక్ర మాన్ని దొర, హెచ్.పి.సి.ఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ వి.రతన్‌రాజ్ తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా దొర మాట్లాడుతూ పిల్లలు విద్యతో పాటు, సంగీతం, క్రీడలు వంటి అంశాలలో తర్ఫీదు పొందితే వారికి ఆరోగ్యంతో పాటు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. హెచ్.పి.సి.ఎల్ సి.జి.యమ్ వి.రతన్‌రాజ్ మాట్లాడుతూ జర్నలిస్టులు నిరంతర శ్రామికులని కొనియాడారు. సమాజాభివృద్దిలో జర్నలిస్టుల పాత్ర అభినందనీయమని కొనియాడారు. పిల్లలకు గీటార్, కీ బోర్డ్, ఫ్లూట్‌తో పాటు సంగీతంలో ఇతర అంశాలకు సంబంధించి విజెఎఫ్‌లో శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమానికి సబాధ్యక్షత వహించిన వైజాగ్ జర్నలిస్టు ఫోరమ్ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ సభ్యులు సంక్షేమమే ధ్యేయంగా ముందుకుసాగుతున్నామన్నారు. విద్య, వైద్యంతోపాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. డిల్లీకి చెందిన సంగీత శిక్షకుడు గీటార్ రావు మాట్లాడుతూ తాను ఎంతో మందికి సంగీతంలో శిక్షణ నివ్వడం జరిగిందన్నారు. శిక్షణ కోసం తనను ఎప్పుడైనా సంప్రదించవచ్చునన్నారు. సంగీతమే పరమావధిగా భావించి



ఉన్నత స్దాయి ఉద్యోగాన్ని సైతం వదులుకున్నట్లు తెలియజేశారు. భవిష్యత్తులో అవకాశమున్న మేరకు సంగీతం నడిపించేందుకు కృషిచేస్తామన్నారు. వి.జె.ఎఫ్ ఉపాధ్యాక్షులు ఆర్.నాగరాజు పట్నాయక్ ఆధ్వర్యంలో సంగీత శిక్షణ శిభిరం కొనసాగింది. ఈ సందర్భంగా ప్రతిభా పాటవాలు ప్రదర్శించిన పలువురు పిల్లలకు అతిధుల చేతులమీదుగా ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో హెచ్.పి.సి.ఎల్ ఎజిఎమ్‌లు సుఖీభవ శర్మ, కాళీ, చైల్డ్ రైట్ ప్రొటెక్షన్ ఫోరమ్ రాష్ట్ర అధ్యక్టులు గొండు సీతారాం తదితరులను ఘనంగా సత్కరించారు. వి.జె.ఎఫ్ కార్యవర్గ సభ్యులు ఎమ్.ఎస్.ఆర్ ప్రసాద్, శేఖరమంత్రి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రికార్డులు నెలకొల్పుతున్న ఆర్‌ఎంహెచ్‌సీ ఉద్యోగులు

అభినందించిన స్టీల్ సిఐటియు నాయకులు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: విశాఖ ఉక్కు కర్మాగారంలో రామెటీరియల్ హ్యాండ్లింగ్ చేస్తున్న ఆర్ఎంహెచ్‌పి విభాగ ఉద్యోగులు ఉత్తత్తిలో రికార్డులు తిరగరాస్తున్నారని స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయిస్ యూనియన్ ఉపాధ్యక్షులు డిసిహెచ్ వెంకటేశ్వరరావు అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రారంభం నుంచి నేటి వరకు సైజ్డ్ ఓర్ ఫిఫ్రరేషన్ (లంప్ ఓర్‌ను కావాల్సిన సైజుకు ఉత్పత్తి) చేయడంలో జనవరి 19న సగటున 189900 టన్నులు తయారుచేసి సరికొత్త రికార్డు నెలకొల్పారన్నారు. నెలవారీ టిప్లింగ్‌లో జనవరి 19న సగటున 352 రైల్వే రేక్స్ అత్యధికంగా టిప్లింగ్ చేసి రికార్డు సృష్టించారన్నారు. ఈ సందర్భంగా ఆయన ఉద్యోగులను కార్మికులను అభినందించారు. డిపార్ట్‌మెంట్ హెచ్ఓడీ డి వసంతరావును గుర్తింపు యూనియన్ సిఐటియు ప్రతినిధులు గత రెండు నెలలుగా ఆర్ఎంహెచ్‌పి కార్మికులు చేస్తున్న కృషిని పరిగణనలోకి తీసుకుని ఇన్సెంటివ్ స్కీంలో మార్పులుచేసి, కార్మికులకు ఆర్థిక ప్రోత్సాహం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. జీఎంను కలిసినవారిలో కెఎం శ్రీనివాసరావు, జి రత్నం, జె రమేష్, జి శ్రీనివాసరావు, ఎం దానయ్య, కె శ్రీనివాస్, ఎల్లాజీరావు, ఎంవిరమణయ్య తదితరులు పాల్గొన్నారు.

అంధుల క్రికెట్ టోర్నీ ప్రారంభం



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : పోర్ట్ స్టేడియంలో శ్రీ గరుడా చారిటబుల్ ట్రస్ట్ నిర్వహించిన టీ-20 క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ అందుల క్రికెట్ టీమ్స్ ఫైనల్స్‌లో పాల్గొన్నాయి. మ్యాచ్ ప్రారంభోత్సవంలో ఇన్‌కం ట్యాక్స్ కమిషనర్ బి.బి. రెడ్డి బ్యాటింగ్ చేసి ప్రారంభించారు.





డంపింగ్ యార్డ్‌ను తక్షణమే తరలించాలి

వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలా గురువులు



విశాఖపట్నం,న్యూస్‌లీడర్ ప్రజల ఆరోగ్యంతో జీవీఎంసీ చెలగాటమా డుతోందని 25 వ వార్డులో డంపింగ్‌యార్డ్ తొలగించమని చాలా కాలంగా ప్రజలు కోరుతున్నప్పటికీ అధికారులు నిర్లక్ష్యం వహించడమే ఇం దుకు తార్కాణమని వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కోలా గురువులు అన్నారు. దక్షిణ నియోజకవర్గంలోని 25 వ వార్డులోని డంపింగ్ యార్డ్ ను శనివారం గురువులు నేతృత్వంలో వైసీపీ బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా అక్కడ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గమనించి ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కోలా గురువులు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన జీవీఎంసీ అధికారులే అనారోగ్యానికి గురయ్యేలా చేస్తున్నారన్నారు. జనావాసాల్లో డంపింగ్ యార్డ్‌ను ఏర్పాటుచే యడంతోపాటు, ఇక్కడి ప్రజల సమస్యలను పరిష్కరించకపోవడం జీవీఎంసీ యంత్రాంగం, పాలకుల నిర్లక్ష్యానికి పరాకాష్టన్నారు. తక్షణమే డంపింగ్ యార్డ్‌ను ఇక్కడ నుంచి తరలించకపోతే వైసీపీ ఆధ్వర్యంలో ఆం దోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీకార్పోరే టర్ జి. ఆనందరావు , వైసీపీ అధికార ప్రతినిధి నాగభూషణ రావు, 25 వ వార్డు ప్రెసిడెంట్ ఎన్. తాతారావు,23 వ వార్డు అధ్యక్షుడు అలమండ విజయ్,25వ వార్డు మైనార్టీ సెల్ సలీం, 21మైనార్టీ సెల్ నబీ, 25 యువ జన అధ్యక్షుడు సి. హెచ్. అప్పలరాజు, బీసీ సెల్ అధ్యక్షుడు టి. కృష్ణ, 29వ వార్డు మహిళా నాయకురాలు అనురాధ తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన మాట ప్రకారం రెట్టింపు పింఛన్లు

ఆర్ అండ్ బి మంత్రి సిహెచ్ అయ్యన్నపాత్రుడు



ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న మంత్రి అయ్యన్న

నర్సీపట్నం, ఈ సంవత్సరం జనవరి నెల నుండి వివిధ వర్గాల వారికి అందజేస్తున్న పింఛను మొత్తాలను రెట్టింపు చేశామని రోడ్లు భవనాల శాఖ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు తెలిపారు. స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. అంతేకాకుండా శుభసందర్భానికి తోడుగా మంత్రి ఆయన కుటుంబ సభ్యులు లబ్ధిదారులందరికీ చీరలు, పంచెలు బహుకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎటువంటి ఆసరా లేని వృద్ధులు, వితంతువులు వికలాంగులు మొదలైన 12 రకాల లబ్ధిదారులకు సీఎం చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం ఐదు రెట్లు పెంచారని, ప్రస్తుత పరిస్థితులను గమనించిన ముఖ్యమంత్రి పింఛన్లను రెట్టింపు చేసి జనవరి నెల నుండి అందిస్తున్నట్లు చెప్పారు. గత నెలలో పెంచిన సొమ్ము, ఈనెల పింఛను కలిపి రూ 3000 చొప్పున అందజే స్తున్నట్లు చెప్పారు. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, కల్లుగీత కార్మికులు, మత్స్య కారులు, చేనేత కార్మికులు, చర్మకరులకు రూ. 2000, వికలాంగులు, డప్పు కళాకారులు, హిజ్రాలు మొదలైన వారికి రూ 3000, అభయ హస్తం 500, కిడ్నీ వ్యాధి రోగులకు డయాలసిస్ నిమిత్తం రూ 3 500 ప్రతి నెల అందించడం జరుగుతుందని వివరించారు. వివిధ కుల వృత్తు లు చేసుకునే వారికి ఆదరణ పథకంలో పరికరాలు ఆస్తులు అంద జేస్తున్నామన్నారు. మహిళా సాధికారత కోసం పాడి పశువు ఉన్నవా రికి రెండవ పాడిగేదెను అందిస్తున్నామన్నారు. అయితే ప్రభుత్వ పథకా లను దుర్వినియోగపరుచు కోకుండా సద్వినియోగం చేసుకోవాలని, తద్వా రా కుటుంబ అభివృద్ధి సాధించాలని పిలుపునిచ్చారు. నర్సీపట్నం మున్సి పాలిటీ లో కొత్తగా 227 మందికి పింఛన్లు ఇస్తున్నట్లు వెల్లడిం చారు. మున్సిపల్ చైర్ పర్సన్ చింతకాయల అనిత మాట్లాడుతూ పేద బల హీన వర్గాల వారికి తోడుగా ప్రతి ఇంటికి పెద్ద కొడుకుగా ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు అందరి అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. పట్నంలో 64 72 మంది లబ్ధిదారులకు నెలకు రెండు కోట్ల 3 లక్షల చొప్పున సంవ త్సరానికి 24 కోట్ల 36 లక్షలు చెల్లిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్ర మం లో వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు (జమీలు), మంత్రి సతీమణి పద్మావతి, కుటుంబ సభ్యులు,జె.సురేంద్ర, పాల్గొన్నారు.

షోటోకాన్ కరాటే పోటీలు ప్రారంభం



కరాటే పోటీలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గణబాబు

ఎన్ఏ,న్యూస్‌లీడర్ మూడో అంతర్జాతీయ యునైటెడ్ షోటోకాన్ ఆహ్వానపు కరాటే పోటీలు పోర్టు ఇండోర్ స్టేడియంలో ప్రారంభమయ్యాయి. పోటీలను ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు ప్రారంభించారు. ఈ సందర్భం గా సినీనటుడు, మార్షల్ ఆర్ట్స్ ఛైర్మన్ సుమన్ మాట్లాడుతూ కరాటేను క్రీడా కారులు డబ్ల్యూకేఎఫ్ఐ నిబంధనలు ప్రకారం ఆడాలని, అందుకు రిఫరీలు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. భవిష్యత్‌లో పెద్ద పెద్ద టోర్నీలకు విశాఖ వేదిక కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. గీతం వర్సిటీ ఛైర్మన్ ఎం.భరత్ మాట్లాడుతూ కరాటే వల్ల మానసికంగా ఎదుగుదల, ఆత్మరక్షణ లభిస్తా యన్నారు. అనంతరం జరిగిన పోటీల్లో బంగ్లాదేశ్, శ్రీలంక, నేపాల్, భూ టాన్, ఇంగ్లండ్, భారత్ దేశాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. ప్రారం భోత్సవ కార్యక్రమంలో టోర్నీ నిర్వాహకులు ఎం.డి.హైదర్అలీ, తాజుద్దీన్, కోచ్‌లు పాల్గొన్నారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్

ఎడిటోరియల్

పంచాంగం

శ్రీ విళంబి నామ సంవత్సరం,
ఉత్తరాయనం,
హేమంత ఋతువు
పుష్య మాసం
బహుళ పక్షం

చతుర్ధశి రా. 11-52 వరకు
ఉత్తరాషాఢ రా. 2-55 వరకు
వర్జ్యం ప. 8-55 నుండి10-43 వరకు
దు.ము:సా. 4-16 నుండి 5-13 వరకు
రా.కా.సా. 4-22నుండి 5-59 వరకు

విశాఖపట్నం

ఆదివారం 3-2-2019

ఉగ్ర చంద్రుడు

ఏ పూట ఏ మాట మాట్లాడతారో ఆయనక్కూడా తెలియదేమో. ఇలాంటి నాయకుడ్ని మనం సమీప భవిష్యత్తులో చూడగలమా.? అనిపించేంతటి ప్రత్యేకత ఆయన సొంతం. ఆయనే ఫార్టీ ఇయర్స్ ఇన్ పాలిటిక్స్.. నారా చంద్రబాబునా యుడు. తనను తాను 'నిప్పు' అని చంద్రబాబు చెప్పుకోవడం తప్ప, నిఖార్సయిన రాజకీయాలు చేయడం ఆయనకి తెలియదు గాక తెలియదు. మైక్ దొరికితే చంద్రబాబు నోట 'హుందాతనం' అనేమాట వస్తుంటుంది. దురదృష్టవశాత్తూ చంద్రబాబు అసెంబ్లీలో ఆ హుందాతనాన్ని ప్రదర్శించిన దాఖలాలు చాలా తక్కువ. తాజాగా నల్ల షర్ట్ ధరించి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాల్లో హల్‌చల్ చేసిన చంద్రబాబు, ఆ 'నల్ల' ప్రభావం వల్లనేనేమో.. ఇదివరకెన్నడూ లేనంత ఆగ్రహావేశాలకు లోనయ్యారు. అదీ పాతమిత్రుడు, బీజేపీ శాసనసభాపక్ష నేత విష్ణుకుమార్ రాజు మీద. కేంద్రప్రభుత్వం తరపున తాము ఆంధ్రప్రదేశ్‌కి ఏమేం చేశామో, ఏమేం చెయ్యదలచుకున్నామో చెప్పడమే విష్ణుకుమార్‌రాజు చేసిన నేరంగా మారింది. చంద్రబాబుకి విష్ణుకుమార్‌రాజు మాటలు రుచించలేదు. అంతమాత్రాన, రంకెలేస్తామంటే ఎలా.? ముఖ్యమంత్రికి సభలో అందరూ గౌరవమివ్వాలి.. అదే సమయంలో ఆయన సభను గౌరవించాలి. అసెంబ్లీలో వున్నానన్న విషయాన్నీ, తాను ముఖ్యమంత్రినన్న విషయాన్నీ చంద్రబాబు మర్చిపోయారు. అటువైపున్నది ఓ పార్టీకి ప్రాతినిథ్యం వహిస్తోన్న శాసనసభా పక్షనేత అన్న విషయాన్నీ చంద్రబాబు పక్కన పెట్టేశారు. పరిస్థితిని టీవీల్లో లైవ్ చూస్తున్నవారు ఒకింత షాక్‌కి గురయ్యారు.బీజేపీ తరపున విష్ణుకుమార్‌రాజు తాను చెప్పదలచుకున్నది చెప్పారు.. దానికి కౌంటర్ ఇచ్చేందుకు టీడీపీకి ఎలాగూ మెజార్టీ సమయం దక్కుతుంది. సభలో వున్నవే రెండు పార్టీలు. అందులోనూ సంఖ్యా బలం టీడీపీకే ఎక్కువ. అధికారంలో వున్నది టీడీపీ గనుక, ఆ పార్టీ కోరుకున్న సమయం దొరుకుతుంది. మరెందుకు చంద్ర బాబు అసహనానికి గురయ్యారట.? అసెంబ్లీలో చంద్ర బాబు ప్రత్యేకహోదా కావాలన్నారు, ఆ ప్రత్యేకహోదా దండగ అని కూడా చెప్పారు. ఇక్కడే ప్రధాని నరేంద్రమోడీని అభినందిస్తూ తీర్మానం చేశారు.. ఇక్కడే చంద్రబాబు నరేంద్రమోడీని తూలనాడుతు న్నారు. అఫ్‌కోర్స్ విష్ణుకుమార్‌రాజు కూడా నిన్న మొన్నటి దాకా చంద్రబాబు భజనలో మునిగి తేలారనుకోండి.. అది వేరే విష యం. అయితే జగన్ ప్రత్యేకహోదా కావాలని, ప్రత్యేకహోదా కోసం పోరాడదామని, రాష్ట్రానికి ప్రత్యేకహోదా ప్రాణప్రదమని చెప్పినంత సేపూ చంద్రబాబు నాయుడు అందుకు వ్యతిరేకంగా మాట్లాడాడు. హోదాతో ఏమీరాదు అని అన్నాడు. హోదా రాకపోవడం వల్ల నష్టంలేదన్నాడు, హోదా సంజీవని కాదన్నాడు. హోదావద్దే వద్దన్నాడు. హోదాకు మించిన ప్యాకేజీ అన్నాడు, హోదా అంటే జైలుకే అని కూడా హెచ్చరించాడు. అప్పుడంతా చంద్రబాబు నాయుడుకు మోడీతో స్నేహం ముఖ్యం. కేంద్రంతో సఖ్యత ముఖ్యం. మోడీ మహానుభావుడు, కేంద్రం అద్భుతంగా సాయం చేస్తోంది, కేంద్రానికి ధన్యవాదాలు తెలుపుతూ అసెంబ్లీలో తీర్మానం కూడా పెట్టాడు ఇదే చంద్రబాబు నాయుడు. ఇప్పుడు మాత్రం జగన్ అప్పుడు ఏం మాట్లాడాడో.. అదే మాట్లాడుతూ ఉన్నాడు.మాటెత్తితే తనది నలభై ఏళ్ల అనుభవం అని చెప్పుకొంటాడు. జగన్‌కు పంచాయతీ ప్రెసిడెంట్ అనుభవం కూడా లేదని ఎద్దేవాచేస్తూ ఉంటాడు. తీరా విధానాల్లో మాత్రం జగన్ ను కాపీకొట్టడమే సరిపోతోంది చంద్రబాబుకు.

రైతన్న వైపు ఏలికల చూపు..!!

ఎకరానికి రూ. 5 వేల చొప్పున పంట పెట్టుబడి సాయం కింద ఏటా రైతులకు అందిస్తామని బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రకటించారు. అదే విధంగా రేపో మాపో ఏపీలోనూ ఇదే తరహా పథకాన్ని ప్రారంభించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూడా అనుకుంటున్నారు. దానికి అన్నదాత సుఖీభవ అన్న పేరు కూడా పెడతారని అపుడే ప్రచారంలో ఉంది. మరి, రైతుల గురించి ఇంతలా రాజకీయ పార్టీలు అదీ ఎన్నికల వేళ ఆలోచించడం అంటే ఇందులో చెప్పుకోవడానికి పెద్దగా వింత ఏమీ లేదు. రైతుల గురించి పాలకులు తమ పాలనాకాలంలో మరచిపోయి తీరా ఎన్నికలలో ఓట్ల కోసం ఇలాగేలం వేయడమేనని బహుశా అన్నదాతలకు కూడా తెలియకుండా ఉండదు. ఏది ఏమైనా ఈ దేశంలో చిట్టచివరి లబ్దిదారుడు ఎవరు అంటే అన్నదాతే ఠక్కున గుర్తుకువస్తారు. దేశానికి ఇంత అన్నం పెడుతున్న రైతును ఎపుడూ మన పాలకులు చిన్నచూపే చూస్తూ వస్తున్నారు. ఈ దేశంలో లక్షల కోట్ల కుంభకోణాలకు పాల్పడుతూ బ్యాంకులను లూటీ చేస్తున్న పారిశ్రామికవేత్తలకు సలాం కొడుతున్న పాలకులు రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించమంటే ముఖం చాటేస్తాయి. మద్దతు ధర పెంచమంటే మాట్లాడకుండా పోతాయి. పరిశ్రమలకు నీరు, భూమి, పన్నుల రాయితీలు, రుణాలు, అన్ని రకాలైన అనుమతులు మంజూరు చేస్తున్న పాలకులు రైతుల విషయంలో మాత్రం సవతిప్రేమనే చూపిస్తున్నాయనడంలో అనుమానమే లేదు. దేశానికి అన్నంపెట్టే రైతన్న పరిస్థితిఈ రోజు చాలా దారుణంగా ఉంది. కనీస వేతనం ఈ దేశంలో పద్దెనిమిది వేలు ఉంటే రైతు కనీస ఆదాయం నెలకు వేయి రూపాయలు కూడా రాని దుస్థితి దాపురించింది. సాగు నీరు లేక, విద్యుత్ సదుపాయాలు లేక ఆకాశం వైపు చూస్తున్న రైతన్న ప్రకృతి ప్రకోపాలను ఎదుర్కొని మరీ తన వ్యవసాయాన్ని చేస్తూ వస్తున్నాడు.



2019 బడ్జెట్‌లో భాగంగా కేంద్రప్రభుత్వం 'ప్రధాన్ మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి' పథకాన్ని ప్రకటించింది. అందులో భాగంగా 5ఎకరాల్లోపు భూమి ఉన్న రైతులకు సంవత్సరానికి 6వేల రూపాయలు ఇస్తామని తాత్కాలిక ఆర్థిక శాఖ మంత్రి పియూష్ గోయెల్ తెలిపారు. ఈ పథకం ద్వారా కేంద్రంపై సంవత్సరానికి రూ. 75వేల కోట్ల భారం పడనుంది. కేంద్రప్రభుత్వ పథకంలో, 2హెక్టార్ల లోపు భూమి(5 ఎకరాలు) ఉన్న రైతులు లబ్దిదారులు అవుతారు. ఈ రైతులకు సంవత్సరానికి రూ. 6వేల రూపాయలను మూడు విడతల్లో వారివారి ఖాతాల్లో జమ చేస్తారు. ఈ పథకం ద్వారా దేశవ్యాప్తంగా 12కోట్ల మంది రైతులు లబ్ది పొందు తారని, ఈ ఆర్థిక సంవత్సరం నుంచే ఈ పథకం అమలవుతుందని కేంద్రమంత్రి పియూష్ గోయెల్ తెలిపారు.

ఈ పథకం రైతుల ఆదాయానికి ఒక భరోసా ఇస్తుందని, వారి ఆర్థిక, సామాజిక అభివృద్ధికి తోడ్పాటును అందిస్తుంది" అని కేంద్ర ఆర్థిక మండలి మాజీ సెక్రటరీ అరవింద్ సుబ్రమణియన్ అన్నారు. ఈ పథకం అన్ని రాష్ట్రాల్లో ఆచరించదగినదని, దేశవ్యాప్తంగా అమలు చేసే అంశాన్ని కేంద్రం పరిశీలించాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఇక దేశంలో ఈ తరహా పథకం ఇదే మొదలు అయినా తెలంగాణాలో ఇప్పటికే ఇది అమలవుతోంది. ముందస్తు ఎన్నికలకు ఆరు నెలల ముందు ఈ పథకాన్ని ప్రారంభించిన కేసీఆర్ ప్రభుత్వం అద్భుతమైన విజయాన్ని సాధించింది. బహుశా ఇదే మోడీ రైతు లకు నేరుగా నగదు పథకం ప్రక టించడానికి కారణం అయి ఉంటుం దని అంటున్నారు. రైతులకు మద్దతిచ్చే అత్యున్నత పథకం ఇదేనని ఒక వైపు ప్రభుత్వం చెబుతుంటే పెద్ద రైతులకే దీని వల్ల ఎక్కువ లబ్ధి చేకూరుతోందని, కౌలు రైతులను ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. తక్కువ భూమి, అసలు భూమి లేని రైతులకు దీని వల్ల పెద్దగా ఉపయోగం లేదని అంటున్నాయి.

ఇక తెలంగాణలో అమలవుతున్న రైతు బంధు పథకంవైపు ఇతర రాష్ట్రాలు ఆసక్తి కనబరుస్తున్నాయి. ఇప్పటికే ఇదే తరహా పథకాన్ని ఒడిశా, జార్ఖండ్ ప్రభుత్వాలు కొన్ని మార్పులతో ప్రవేశపెట్టాయి. ఒడిశాలో 'కృషక్ అసిస్టెన్స్ ఫర్ లైవ్లీహుడ్ అండ్ ఇన్‌కమ్ ఆగ్మెంటేషన్' (కాలియా) పేరిట రైతు బంధు తరహా పథకాన్ని ప్రవేశపెట్టారు. ఇందుకోసం బడ్జెట్‌లో రూ. 10 వేల కోట్లను కేటాయించారు. ఈ పథకాన్ని రాష్ట్రంలోని 30 లక్షల మంది చిన్న, సన్నకారు రైతులకు వర్తింపజేస్తామని సీఎం నవీన్ పట్నాయక్ ప్రకటించారు.

పథకంలో భాగంగా ఏటా ప్రతి రైతులకు రెండు విడతలుగా రూ. 10వేల పెట్టుబడి సాయం అందజేస్తామన్నారు. అలాగే కౌలు రైతులు, కూలీలు కూడా దీని పరిధిలోకి వస్తారని తెలిపారు. కాలియా పథకం ద్వారా రాష్ట్రంలోని 92శాతం మంది అన్నదా తలకు లబ్ధి చేకూరుతుందని నవీన్ పట్నాయక్ చెప్పా రు. జార్ఖండ్ ప్రభుత్వం కూడా ఏడాదికి ఎకరాకు రూ. 5వేల చొప్పున రైతులకు అందించాలని నిర్ణయించింది. ఇందుకోసం 5 ఎకరాల వరకు పరిమితి విధించింది. ఈ పథకానికి రూ. 2250 కోట్లు కేటా యిస్తున్నట్లు ముఖ్యమంత్రి రఘుబర్‌దాస్ ప్రకటించారు. ముఖ్యమంత్రి కృషి యోజన కింద దీన్ని వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి అమలు చేస్తామన్నారు. ఈ నిర్ణయంతో రాష్ట్రంలో 22.76 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరుతుందని ఆయన తెలిపారు. పశ్చిమ బెంగాల్ కూడా ఇదే తరహా పథకాన్ని ప్రకటించింది. ఎకరానికి రూ. 5 వేల చొప్పున పంట పెట్టుబడి సాయం కింద ఏటా రైతులకు అందిస్తామని బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రకటించారు. అదే విధంగా రేపో మాపో ఏపీలోనూ ఇదే తరహా పథకాన్ని ప్రారంభించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూడా అనుకుంటున్నారు. దానికి అన్నదాత సుఖీభవ అన్న పేరు కూడా పెడతారని అపుడే ప్రచారంలో ఉంది. మరి, రైతుల గురించి ఇంతలా రాజకీయ పార్టీలు అదీ ఎన్నికల వేళ ఆలోచించడం అంటే ఇందులో చెప్పుకోవడానికి పెద్దగా వింత ఏమీ లేదు. రైతుల గురించి పాలకులు తమ పాలనాకాలంలో మరచిపోయి తీరా ఎన్నికలలో ఓట్ల కోసం ఇలాగేలం వేయడమేనని బహుశా అన్నదాతలకు కూడా తెలియకుండా ఉండదు. ఏది ఏమైనా ఈ దేశంలో చిట్టచివరి లబ్దిదారుడు ఎవరు అంటే అన్నదాతే ఠక్కున గుర్తుకువస్తారు. దేశానికి ఇంత అన్నం పెడుతున్న రైతును ఎపుడూ మన పాలకులు చిన్నచూపే చూస్తూ వస్తున్నారు. ఈ దేశంలో లక్షల కోట్ల కుంభకోణాలకు పాల్పడుతూ బ్యాంకులను లూటీ చేస్తున్న పారిశ్రామికవేత్తలకు సలాం కొడుతున్న పాలకులు రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించమంటే ముఖం చాటేస్తాయి. మద్దతు ధర పెంచమంటే మాట్లాడకుండా పోతాయి. పరిశ్రమలకు నీరు, భూమి, పన్నుల రాయితీలు, రుణాలు, అన్ని రకా లైన అనుమతులు మంజూరు చేస్తున్న పాలకులు రైతుల విషయంలో మాత్రం సవతిప్రేమనే చూపి స్తున్నాయనడంలో అనుమానమే లేదు. దేశానికి అన్నంపెట్టే రైతన్న పరిస్థితిఈ రోజు చాలా దారుణం గా ఉంది. కనీస వేతనం ఈ దేశంలో పద్దెనిమిది వేలు ఉంటే రైతు కనీస ఆదాయం నెలకు వేయి రూపాయలు కూడా రాని దుస్థితి దాపురించింది. సాగు నీరు లేక, విద్యుత్ సదుపాయాలు లేక ఆకాశం వైపు చూస్తున్న రైతన్న ప్రకృతి ప్రకోపాలను ఎదుర్కొని మరీ తన వ్యవసాయాన్ని చేస్తూ వస్తున్నాడు. అయినా పండించిన పంటకు గిట్టుబాటుధర దక్కడంలేదు. దళారీ వ్యవస్థ ఆరుగేలం కష్టంచి పనిచేసిన దాన్ని అప్పనంగా దోచు కున్నా పాలకులు పట్టించుకోని దుస్థితి. ఈ నేపథ్యం నుంచి చూసినపుడు కేంద్రం తాజాగా ప్రకటించిన రైతు లకు నగదు బదిలీ పథకం నిజంగా హర్షించతగినదే. ఎన్నికల తాయిలం అయినా సరే ఆలస్యంగా ఇచ్చినా సరే ఇది మంచి పరిణామంగానే చూడాలి.

ఎలక్షన్ కౌంట్‌డౌన్



కొత్త సంవత్సరంలో జనవరి వెళ్లి నేటి నుండి ఫిబ్రవరి మొదలవుతోంది అంతే కాదు దేశ సార్వత్రిక ఎన్నికల సంరంభానికి కూడా ఇంచుమించి కౌంట్‌టౌన్ స్టార్టయినట్లే. సరిగ్గా వందరోజుల్లో లోక్ సభ సార్వత్రిక ఎన్నికల పోలింగ్ దాదాపు పూర్తిఅయ్యే అవకాశాలున్నాయి. ఫిబ్రవరిలో దాదాపుగా ఎన్నికల షెడ్యూల్ విడుదల అయ్యే అవకాశం ఉంది. మార్చినెల తొలివారంలోనే ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావొచ్చు. మార్చి నెల ఆఖరి నుంచి దేశవ్యాప్తంగా లోక్ సభ ఎన్నికల పోలింగ్ వివిధ దశల్లో సాగే అవకాశం ఉంది. ఏప్రిల్ ఆసాంతం దేశవ్యాప్తంగా వివిధ దశల్లో పోలింగ్ జరగవచ్చు. మే నెల ఆరంభంలోనే ఈసారి మొత్తం పోలింగ్ తంతుముగిసే అవకాశం ఉంది.అలా సరిగ్గా వందరోజుల్లో లోక్ సభ ఎన్నికల పోలింగ్ అన్ని దశల్లోనూ ముగిసే అవకాశం ఉంది. లోక్ సభ సార్వత్రిక ఎన్నికలకు తోడు.. ఏపీకి అసెంబ్లీ ఎన్నికలు కూడాజరగనున్నాయి. ఆంధ్రప్రదేశ్ పోలింగ్ ఆఖరి విడతల్లో ఉండే అవకాశం ఉంది.

వందరోజుల్లో కేంద్రంలో ఎవరు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశం ఉంది, రాష్ట్రంలో జోరు ఎవరిది ఉంటుందనే అంశంపై దాదాపు స్పష్టత రావొచ్చు కూడా. ఎన్నికల ఫలితాల అనౌన్స్ మెంటే బ్యాలెన్స్ ఉండొచ్చు. లేదా ఎన్నికల కమిషన్ కాస్త ముందుగా షెడ్యూల్ విడుదల చేస్తే.. హండ్రెడ్ డేస్ లో ఎన్నికల ఫలితాలు కూడా రానే వస్తాయి!అయితే రాజకీయ పార్టీలు మాత్రం ఇంకా ఏమీ తేల్చడంలేదు. అసెంబ్లీ ఎన్ని కలు జరగాల్సిన ఏపీలో ఇంకా అభ్యర్థుల ప్రకటనల జోరు కనపడటం లేదు. ప్రధాన పార్టీలు ఇంకా తర్జనభర్జనల్లోనే ఉన్నాయి. ఇరుపార్టీల వైపునా సగం సగం నియోజకవర్గాలకు దాదాపుగా అభ్యర్థులు ఖరారు అయినట్టే కానీ, మిగిలిన సీట్ల విషయంలో మాత్రం ఇంకా ఏమీ తేల్చడంలేదు.ఇక జనసేన ఇంకా పదిశాతం సీట్లకు కూడా అభ్యర్థులను ఖరారు చేయలేదు. ఫిబ్రవరిలో అభ్యర్థుల ఖరారుకు సంబంధించిన రాజకీయం పీక్స్ కు వెళ్లే అవకాశం ఉంది.


సర్వత్రా సర్వేశ్వరులు

వచ్చే లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ఇంటెలిజెన్స్ బ్యూరో రూపొందించిన నివేదికలు బయటకు వచ్చాయి. కేంద్రంలోని బీజేపీ సర్కారు తాజా రాజకీయాలపై ఇంటెలిజెన్స్ ద్వారా సమాచారం సేకరించింది. ఈ నివేదికలో వచ్చే లోక్ సభ ఎన్నికల తర్వాత దేశంలో వైఎస్ ఆర్ సీపీ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి - టీఆర్ ఎస్ అధినేత కేసీఆర్ 'కింగ్ మేకర్లు'గా తయారవుతారని నివేదికలో ఉన్నట్టు సమా చారం. గడిచిన రెండు సంవత్సరాలుగా కేంద్ర ఇంటెలి జెన్స్ ఏజెంట్లు క్షేత్ర స్థాయిలో పర్యటించి పార్టీల బలాబలాలను అంచనా వేసి ఈ సర్వే రూపొందించారని, లోక్‌సభ ఎన్నికలకు ముందు ఓటర్ల పల్స్ ను అంచనా వేసేందుకు ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు ఈ సర్వే నిర్వహించినట్లు తెలిసింది.ఈ ఐబీ సర్వే నివేదిక ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ లో వైఎస్సార్ సీపీ మొత్తం 25 లోక్ సభ స్థానాలకు గాను 20 సీట్లలో గెలుపొందుతుందట.. ఇక టీఆర్ ఎస్ మొత్తం 17 స్థానాల్లో 16 సీట్లు గెలుచుకుంటుందని తేలింది. అయితే ఈ ఐబీ నివేదిక ప్రకారం.. కేంద్రంలో ఎన్డీఏ కానీ..యూపీఏ కానీ మేజిక్ ఫిగర్ 272 సీట్లను సొంతంగా సాధించలేవని సర్వేలో తేలింది. దీంతో వచ్చే లోక్ సభ ఎన్నికల తర్వాత వైఎస్ ఆర్ సీపీ లేదా టీఆర్ ఎస్ మద్దతు తోనే కేంద్రంలో యూపీఏ కానీ ఎన్డీఏ కానీ అధికారంలోకి రావచ్చని తేల్చారు.ఒకవేళ కేంద్రంలో థర్డ్ ఫ్రంట్ అధికారంలోకి రావాలన్నా వైసీపీ - టీఆర్ఎస్‌కు తోడుగా పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి - తృణమూల్ అధినేత్రి మమతా బెనర్జీ కలిసి వస్తేనే సాధ్యమని సర్వేలో తేల్చారు. ఎందుకంటే ప్రస్తుతం దేశంలో వైసీపీ - టీఆర్ ఎస్ మాత్రమే ఇటు కాంగ్రెస్‌కు - అటు బీజేపీకి సమదూరం పాటిస్తే తటస్థ వైఖరిని అవలంభిస్తున్నాయి. కేంద్రంలో తమ హామీలకు మద్దతిచ్చే పార్టీలకే మద్దతు ఇవ్వడానికి ఈ రెండు పార్టీలు రెడీ అయ్యాయి.ఇక మమత బెంగాల్ లో బీజేపీకి వ్యతిరేకంగా నిర్వహించిన ర్యాలీలో కూడా వైసీపీ అధినేత జగన్ - టీఆర్ ఎస్ అధినేత కేసీఆర్ పాల్గొనలేదు. ఈ ర్యాలీలో వీరి ఉమ్మడి ప్రత్యర్థి టీడీపీ అధినేత చంద్రబాబు పాల్గొనడంతో వీరిద్దరూ వెళ్లలేదు. చంద్రబాబుతో కలిసి జాతీయ రాజకీయాల్లో కలిసి సాగడానికి జగన్ - కేసీఆర్ సిద్ధంగా లేరు. దీంతో వచ్చే ఎన్నికల్లో వీరిద్దరూ కీలకంగా మారబోతున్నారు. అందుకే వీరిపై బీజేపీ అధిష్టానం - మోడీ గురిపెట్టినట్టు తెలుస్తోంది.



ఇంతకీ అసలు కారణమేంటి.!

'సర్వేలన్నీ చంద్రబాబు వర్సెస్ జగన్ అన్నట్టుగానే కన్పిస్తున్నాయి. అలా సర్వే టెంప్లేట్స్‌లో జనసేన పేరు అసలు ప్రస్తావనకే రావడంలేదు. 'మా పార్టీలోకి ఇద్దరు సిట్టింగ్ ఎమ్మెల్యేలు వచ్చారు. మా పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్‌కి సినీ నటుడిగా ఫాలోయింగ్ వుంది. దానికితోడు, రాజకీయాల్లో ఆయన్ని గౌరవించే యువత చాలామంది మా పార్టీకి అండగా నిలబడుతున్నారు..' అని కొందరు జనసేన నేతలు చెప్పుకోవచ్చుగాక.. కానీ, జనసేనకు ఏమాత్రం అనుకూలంగా సర్వేలు కన్పించడంలేదు. సర్వేలు అన్నీ నిజమే అవుతాయని అనుకోలేంగానీ.. మెజార్టీ సర్వేల ఫలితాలకు దగ్గరగానే వాస్తవ ఫలితాలు వుండడం చూస్తూనే వున్నాం.టీడీపీతో ఇంకోసారి కలిసి వెళ్ళాలా.? వద్దా.? అన్న విషయమై జనసేన ఇంకా ఎటూ తేల్చుకోలేకపోతోంది. 'మేం ఎవరితోనూ పొత్తు పెట్టుకోం, వామపక్షాలతో తప్ప..' అని పదే పదే జనసేనాని పవన్‌కళ్యాణ్ చెబుతున్నా, తెలుగుదేశం పార్టీ మాత్రం జనసేన తమతో కలిసి వస్తుందనే విశ్వాసం వ్యక్తంచేస్తూ.. జనసేనకు మిగిలిన ఆ కాస్త క్రెడిబిలిటీని కూడా దెబ్బతీస్తోంది.



తమ్ముడు "ఆటలో అరటిపండా?

అంతన్నాడు ఇంతన్నాడే గంగరాజు పాటలా ఉంది పొలిటికల్ గబ్బర్ సింగ్ పరిస్థితి.ఏ జాతీయ సర్వే కూడా అస్సలు గుర్తించటమే లేదు..కోపం ఉంటే దండించు...తప్పు చేస్తే క్షమించు..నేను ఉన్నానని గుర్తించు..గుర్తించు... ఆంధ్రప్రదేశ్‌లో ఎట్టి పరిస్థితుల్లోనూ అధికారంలోకి వచ్చి తీరతామంటోంది జనసేన పార్టీ. అధికారం సంగతి దేవుడె రుగు, అసలంటూ పార్టీ ఉనికి చాటుకునే అవకాశం కూడా లేదని పలు జాతీయ సర్వేలు తేల్చి చెబుతు న్నాయి. ఐదుశా తమో, మూడుశాతమో.. కనీసం ఒక్కశాతమో.. జనసేనకు ఓట్లు దక్కుతాయా.? లేదా.? అంటే, జనసేనను జస్ట్ ఆటలో అరటిపం డగా లెక్క కట్టేశాయి జాతీయ సర్వేలు. ఏ సర్వే చూసినా, ఎక్కడ జనసేన ప్రస్తావన కన్పించడంలేదు.

-కొడుకుల శ్రీనివాస్

దిన ఫలాలు

ఆదివారం 3-2-2019

మేషం: కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలే శ్రేయస్కరం. సన్నిహితుల నుంచి సహాయ సహకారాలు అందుతాయి. కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన ఉంటుంది.

వృషభం: అనుకోని విధంగా అతిథుల నుంచి కీలక విషయాలను గ్రహిస్తారు. వివాదాలకు దూరంగా ఉండటం ఉత్తమం. కుటుంబం నుంచి సహాయ సహకారాలు లభిస్తాయి.

మిథునం: ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది. కీలక నిర్ణయాలలో తొందరపాటు తగదు. చేపట్టిన పనులలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు.

కర్కాటకం: బంధువుల నుంచి లబ్ది పొందుతారు. చేపట్టిన పనిలో వజయం సాధిస్తారు. రుణాలు కొంతవరకు తీరుస్తారు. గృహ నిర్మాణ ఆలోచనలు నిదానంగా సాగుతాయి.

సింహ: సన్నిహితుల నుంచి విలువైన సమాచారం అందుతుంది. వృత్తి, వ్యాపారాలను విస్తరిస్తారు. వస్తులాభం ఉంది. అనుకోని ఆహ్వానాలు అందుకుంటారు.

కన్య: ప్రయాణాలలో స్వల్ప ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. వివాదాలకు దూరంగా ఉండటం ఉత్తమం. ఆర్థిక ఇబ్బందుల నుంచి బయటపడతారు. సంతానం నుంచి ధనలాభం.

తుల: కుటుంబ సమస్యల నుంచి బయటపడతారు. సన్నిహితులతో ఏర్పడిన విభేదాలను పరిష్కరించుకుంటారు. ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి. పనిలో జాప్యం తగదు.

వృశ్చికం: ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా ఉంటుంది. చేపట్టిన పనులు సకాలంలో పూర్తిచ్తేరు. కుటుంబంతో ఆనందంగా గడుపుతారు. కొత్త మిత్రులతో పరిచయాలు ఏర్పడతాయి.

ధనుస్సు: దూర ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి. కొత్త మిత్రులతో పరిచయం ఏర్పడుతుంది. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. కార్య జయం ఉంది.

మకరం: రుణాలు తీరి ఊరట చెందుతారు. సన్నిహితుల నుంచి కీలక సమాచారం అందుతుంది. వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు.

కుంభం: ఆర్థిక ఇబ్బందుల నుంచి బయటపడతారు. ఆస్తి వివాదాలు తీరడంతో ఊరట పొందుతారు. సన్నిహితుల నుంచి శుభవార్తలు అందుకుంటారు. లాభసాటిగా సాగుతాయి.

మీనం: దూర ప్రయాణాలు లాభిస్తాయి. అనుకోని విధంగా అతిథుల నుంచి కీలక సమాచారం లభిస్తుంది. సోదరులతో కష్ట సుఖాలను పంచుకుంటారు.సమావేశాల్లో చురుకుగా పాల్గొంటారు.

మహాభారతం

ధర్మరాజు కోపం! అర్జునుని శపథం


కర్ణుణ్ణి కృష్ణ డయినా చంపుతాడేమోనని నా ఆశ" అన్నాడు ధర్మరాజు. "అన్నానని కాదుగాని పనికిరానప్పుడు అలంకారప్రాయంగా నీ చేతికి ఆ గాండీవం ఎందుకు? కాల్చనా" అన్నాడు. ఆ మాటతో అర్జునుని కోపం కట్టలు తెంచుకుంది. రెచ్చిపోతున్న ధర్మరాజును తెగ నరకాలనిపిం చింది. అంతే! ఒరలో ఉన్న కత్తిని తీయబోయాడు. గమ నించాడది శ్రీకృష్ణుడు. అర్జునుని చేతిని పట్టుకున్నాడు. "ఇప్పుడు కత్తితో నీకు పనేముందయ్యా? ఎందుకంత ఆవే శం? ఎదురుగా ఉన్నది కర్ణుడు కాదు, ధర్మరాజు. భలేవాడివే! కత్తిని ఒరలోనే ఉండనీ" అన్నాడు కృష్ణుడు. కత్తిని ఒరలో ఉంచేట్టుగా అర్జునుని చేతిని బలంగా నొక్కిపట్టాడు."మనం ఇక్కడికి వచ్చింది, ధర్మరాజు క్షేమసమాచారం తెలుసుకునేందుకు. యుద్ధానికి కాదుగదా? అయిన ఇక్కడ నీకు శత్రువులు ఎవరున్నారని? అంతకోపం ఎందుకొ చ్చిందయ్యా నీకు" అని అర్జునుని భుజాన్ని తట్టాడు కృష్ణ డు. 'పద' అన్నట్టుగా కళ్ళతో సైగ చేసి, అర్జునునితో ముందుకి నడిచాడు. ధర్మరాజుకి దూరంగా వచ్చారిద్దరూ. "ఏంటి బావా? ఏంటా కత్తి దూయడం"అడిగాడు కృష్ణుడు."కాకపోతే ఏంటి బావా? అన్నగారు మాట్లాడే తీరే బాగా లేదు. పైగా నా గాండీవాన్ని ఇంకొకరికి ఇయ్యాల్సిం దిగా ఎవరయినా అంటే ఆ అన్నవారి శిరస్సు ఖండిస్తానని ఘోర శపథం చే శాను. చూశావా బావా! ఎన్నెన్ని మాటల న్నాడో తను? నీ ముందే అన్నాడు. విన్నావు కదా! తట్టుకో లేకపోయాను. ఎంత ధర్మాత్ముడయితే మాత్రం? పద్ధతిగా మాట్లాడకపోతే ఫలితం అనుభవించాల్సిందే" అన్నాడు అర్జునుడు.

"అయితే ధర్మనందనుని చంపి తీరాలంటావు""తప్పదు బావా! నా శపథం నేను నెరవేర్చుకోవాల్సిందే""చాల్చాలు! తగ్గు" అన్నాడు కృష్ణుడు."కర్ణుని దారుణ బాణాఘాతాలకు బాగా గాయాలయి ఉన్నాడు ధర్మరాజు. ఆ బాధలో ఏదేదో అన్నాడు. అన్నంత మాత్రాన ఆయనకు నీ మీద ప్రేమ లేదని కాదు. అయినా అన్నగారి మీద కత్తి దూయడం



మహాపాపం""పాపమే కాని, ప్రతిజ్ఞ మరి" అన్నాడు అర్జునుడు."ప్రతిజ్ఞాపాలన ఎలా చెయ్యాలో చెబుతాను. నీ మాట పొల్లు పోనివ్వను" అన్నాడు కృష్ణుడు."నీ మీద ఎలా అయితే ధర్మనందనుడు నిందలు మోపాడో అలాగే నువ్వు కూడా అతని మీద నిందలు వెయ్యి. నువ్వు అలాంటి వాడివి. ఇలాంటి వాడివంటూ కోపంతో రెచ్చిపో! ఆ మాటలే అతన్ని వధించినట్టుగా అవుతుంది. తర్వాత అన్నగారి కాళ్ళ మీద పడి క్షమించమని అడుగుదువు గాని. ఇలా చేస్తే నీ శపథమూ నెరవేరినట్టవుతుంది. తర్వాత అన్నగారిని వధించాలనుకున్నానే అన్న పాపభీతీ పోతుంది.

భయాలన్నీ పోయిన తర్వాత ధర్మనందనుని అనుమతి తీసుకుని కర్ణుని అంతు చూడ్డానికి మనం ఇక్కణ్ణుంచి బయల్దేరవచ్చు" అన్నాడు కృష్ణుడు."మంచి ఉపాయం చెప్పావు బావా! రక్షించావు" అన్నాడు అర్జునుడు."నిన్ను రక్షించడానికే నేను ఉన్నది" అని నవ్వాడు కృష్ణుడు. ధర్మరాజు సమీపానికి అర్జునుని తీసుకుని వచ్చి నిలిపాడు. అర్జునుని కళ్ళు ఎర్రగా ఉన్నాయి. రగిలిపోతు న్నట్టుగా ఉన్నాడు. ధర్మరాజుని చూసి ఇలా అన్నాడతను.



సింహాన్ని ఎవరూ ఆహ్వానించి అడవికి రాజును చేయలేదు.. దాని శక్తి సామర్థ్యాలే దానికి ఆ ఘనతను తెచ్చి పెట్టాయి... మనిషికైనా అంతే..

పింఛన్లు పెంచిన ఘనత చంద్రబాబుదే

ఎంపీ ముత్తంశెట్టి, ఎమ్మెల్యే పీలా



ఫించన్లు అందిస్తున్న ఎమ్మెల్యే పీలా, ఎంపీ ముత్తంశెట్టి

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: దేశంలో రెండువేల రూపాయలు వృద్ధాప్య, వితంతు, వికలాంగ పింఛన్లను అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదేనని ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. శనివారం ఎన్టీఆర్ స్టేడియంలో వృద్ధాప్య, వికలాంగుల పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి వీరు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయాంలో ఆ పార్టీకి చెందిన వారికే పింఛన్లను అందజేసేవారన్నారు. చంద్రబాబు ప్రభుత్వం హయాంలో కులాలు, మతాలు, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో జరగని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. పింఛన్ల మంజూరులో లంఛాలు ఎవరు అడిగినా 1100కు ఫోన్‌చేసి సమాచారాన్ని ఇవ్వాలన్నారు. డ్వాక్రా సంఘాల సృష్టికర్త ముఖ్యమంత్రి చంద్రబాబు అని, ప్రతీ మహిళ నెలకు పదివేల రూపాయలు సంపాదించాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ధ్యేయమని ఎమ్మెల్యే పీలా, ఎంపీ ముత్తంశెట్టి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి బుద్ద నాగజగదీశ్వరరావు, పట్టణ టీడీపీ అధ్యక్షులు డాక్టర్ కేకేవీఏ నారాయణరావు, టీడీపీ నాయకులు మళ్ల సురేంద్ర, కొణతాల వెంకటరావు, గుత్తా ప్రభాకరచౌదరి, బీఎస్ఎంకే జోగినాయుడు, బొలిశెట్టి శ్రీనివాసరావు, తాడి రామకృష్ణ, కోట్ని బాలాజీ, బోడి వెంకటరావు, కోట్ని ఉమ, జీవీఎంసీ జోనల్ కమిషనర్ బి.రాము, టీపీఆర్‌వో రమేష్ పాల్గొన్నారు.

అనకాపల్లి మండలంలో... మండలంలోని కోడూరు, కొండుపాలెం, పాపయ్యపాలెం, పాపయ్య సంతపాలెం, ఊడేరు, దిబ్బపాలెం గ్రామాలలో శనివారం ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ సతీమణి విజయలక్ష్మి పాల్గొని పసుపు కుంకుమ చెక్కులను, పింఛన్లను అందజేశారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ కొణతాల వెంకట సావిత్రి అధ్యక్షత వహించి మాట్లాడుతూ దేశంలోనే ఏ రాష్ట్రంలోనూ అభివృద్ధి చెందని విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అభివృద్ధి చేయడమే కాకుండా పేద ప్రజలను సంక్షేమ పథకాలతో ఆదుకుంటున్న ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది తెలుగుదేశం ప్రభుత్వం మాత్రమేనని చెప్పారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పల్లెల గంగాభవానీ, కొణతాల శ్రీనివాసరావు, పల్లెల నాగేశ్వరరావు, శెట్టి వెంకటరమణ, గంగిరెడ్ల గోవింద్, దాడి నాగేశ్వరరావు, ఇంటి సూరిబాబు, పీలా శంకరరావు, శెట్టి పైడియ్యానాయుడు, అర్జా ప్రేమ్‌కుమార్, ఎంపీడీవో వెంకటరమణ, ఆర్ఐ అచ్చిబాబు, ఇతర అధికార సిబ్బంది పాల్గొన్నారు.



అనంతగిరి మండలం కాశీపట్నం పంచాయితీలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ప్రసంగిస్తున్న మంత్రి శ్రావణ్‌కుమార్



చెక్కులను అందిస్తున్న ఎమ్మెల్యే సతీమణి విజయలక్ష్మి, ఎంపీపీ సావిత్రి

కశింకోటలో... మండలంలోని బయ్యవరం గ్రామంలో శనివారం సాగర్ సిమెంట్ ఫ్యాక్టరీ ఆర్థిక సహాయంతో 30లక్షలతో ఇంటింటికి మంచినీటి కొళాయిల కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పీలా మాట్లాడుతూ సాగర్ సిమెంట్ ఫ్యాక్టరీ బయ్యవరం గ్రామాన్ని దత్తత తీసుకున్నారని, దీనిలో భాగంగా ఇంటింటికి మంచినీటి కొళాయిలు అందించడానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో సాగర్ సిమెంట్ ఫ్యాక్టరీ అధ్యక్షులు కె.గణేష్, ఫ్యాక్టరీ జీఎం కె.శ్రీనివాసరావు, ఫోర్‌మెన్ పాండురంగారావు, జెడ్పీటీసీ మలసాల ధనమ్మ, ఎంపీపీ పంచదార్ల లక్ష్మి, ఉగ్గిన రమణమూర్తి, సిదిరెడ్డి శ్రీనివాసరావు, పంచదార్ల సూరిబాబు, గొల్లవిల్లి జయ, గొల్లవిల్లి సాయిబునాయుడు, కమిరిశెట్టి నర్సింగరావు (సింగ్), తహశీల్దార్ జ్ఞానవేణి, ఎంపీడీవో బీవీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. అలాగే తేగాడలో ఇళ్ల పట్టాల పంపిణీ, పసుపు కుంకుమ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సిదిరెడ్డి సూర్యనారాయణ ఆధ్వర్యంలో జరిగింది.

పల్లెల్లో పండగ

'పసుపు కుంకుమ' నిధుల పంపిణీ



అనకాపల్లి, న్యూస్‌లీడర్

రాష్ట్ర ప్రభుత్వం లాంఛనంగా నిర్వహిస్తున్న 'పసుపు కుంకుమ' కార్యక్రమం మండలవ్యాప్తంగా పలు గ్రామాల్లో విజయవంతంగా జరుగుతున్నాయి. పసుపు కుంకమ ద్వారా మహిళా సంఘాల సభ్యులకు చెక్కుల పంపిణీ కార్యక్రమాలు జరిగింది. ప్రతి మహిళకు పది వేల రూపాయల చొప్పున తమ గ్రూపు ఖాతాలో జమ చేశారు. ప్రతి గ్రూప్‌కి ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ నెలలకు సంబంధించి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. అదే విధంగా ప్రభుత్వం వికలాంగులు, వితంతువులు, వృద్ధులకు రెట్టింపు చేసిన ఫించన్ సొమ్ము రెండు వేల రూపాయల చొప్పున అందచేశారు. డప్పు కళాకారులు, హిజ్రాలు మూడు వేల రూపాయల చొప్పున పెన్షన్, కిడ్నీ వ్యాధితో బాధపడేవారికి డయాలసిస్ కోసం మూడు వేల ఐదు వందల రూపాయల చొప్పున ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ చేస్తున్నారు.

విద్యార్థులకు శిక్షణా తరగతులు



అచ్యుతాపురం, న్యూస్‌లీడర్: జిల్లా విద్యాశాఖ అధికారి విశాఖపట్నం వారి ఆదేశాల మేరకు అచ్యుతాపురం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మండలంలో ఉన్న 11 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు 10/10 మార్కులు వచ్చినటువంటి విద్యార్థులను గుర్తించి మండల కేంద్రంలో6 రోజు లు శిక్షణ కేంద్రం నిర్వహిస్తున్నారు. కేంద్రంలో రోజుకి రెండు సబ్జెక్టులు చొప్పున 11 పాఠశాల లో ఉన్నటువంటి ఉపాధ్యాయులతో రోజుకి ఇద్దరు ఉపాధ్యాయులు సబ్జెక్టు పై విద్యార్థులకు బోధిస్తారు ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పాఠశాల సమయంలో ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి దేవర్ రాయల్ ఎంపీడీవో బలరాముడు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు కె విజయ కృష్ణానంద ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఫ్యాన్‌కు ఉరివేసుకొని యువకుడు మృతి



అనకాపల్లి, న్యూస్‌లీడర్: పట్టణంలోని విజయా రెసిడెన్సీ హోటల్‌లో సప్లయర్‌గా పనిచేస్తున్న బడబండస్వామి (21) హోటల్ స్టాఫ్ రూమ్‌లో శుక్రవారం రాత్రి ఫ్యాన్‌కు ఉరిపోసుకొని మృతి చెందాడు. బండబండస్వామి రావికమతం మండలం దొండపూడి గ్రామం బీసీకాలనీకి చెందినవాడని ఆధార్‌కార్డు ద్వారా గుర్తించామని ఎస్ఐ వెంకటరావు తెలిపారు. ఇంకా పూర్తి వివరాలు సేకరించవలసి ఉందని, వారి కుటుంబానికి తెలియపరుస్తామన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దరాప్తు చేస్తున్నారు. మృతిగల కారణాలు త్వరలో తెలియజేస్తామన్నారు.

బకాయిలు చెల్లించాలని రైతుల ధర్నా

తక్షణమే గానుగాట ప్రారంభించాలని నినాదాలు




అనకాపల్లి, న్యూస్‌లీడర్: వి.వి.రమణ కో-ఆపరేటివ్ చక్కెర కర్మాగారం కార్మికులు శనివారం ఫ్యాక్టరీ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ 3 రోజులలో చెరుకు తోలినప్పటికి పేమెంట్ చేస్తామని కర్మాగార ఎమ్.డీ హామీ ఇచ్చారన్నారు. నెల రోజులు కావస్తున్న నేటికి పేమెంట్ రాలేదని వాపోయారు. అదేవిధంగా గానుగాట నిలిపి వేయటంతో పొలాల్లో చెరుకు ఉండిపోయిందని చెరుకును తీసుకొని వెంటనే గానుగాట చెయ్యాలని డిమాండ్ చేస్తూ నినాదాలు పెద్ద ఎత్తున చేశారు. ఈ కార్యక్రమంలో కర్మాగారానికి చెరుకు తోలిన రైతులు పల్లేల బాబోజీ, ఆడారి రాము, బుద్ద ఆదిబాబు, ఆడారి రాము, దాడి అప్పారావు వీరికి సంఘీభావం తెలిపారు. సహాకార రైతు వేదిక కన్వీనర్ కనిశెట్టి సురేష్‌బాబు, లోక్‌సత్తా నాయకుడు పెతకంశెట్టి రామచంద్రరావు, వైఎస్ఆర్ జిల్లా కార్యదర్శి రాపేటి వెంకటేశ్వరరావు, వైఎస్సార్ బీసీసెల్ ప్రధాన కార్యదర్శి బుద్ద లహరీ, జనసేన పార్టీ మళ్ళ సురేష్, రాపేటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఘనంగా డెయిరీ ఛైర్మన్ తులసీరావు జన్మదిన వేడుకలు



మాడుగుల, న్యూస్‌లీడర్: రైతులకు ఎన్నో విధాలుగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి రైతులు ఆర్థికంగా ఎదగడానికి విశాఖ డెయిరీ ద్వారా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రైతు బాంధవుడుగా పేరుపొందిన విశాఖ డెయిరీ ఛైర్మన్ ఆడారి తులసీరావు రైతుల గుండెల్లో సుస్థిరమైన స్థానాన్ని సంపాదించుకున్నారని మాడుగుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి గవిరెడ్డి రామానాయుడు అన్నారు. శనివారం ఉదయం డెయిరీ ఛైర్మన్ తులసీరావు జన్మదిన వేడుకలు సందర్భంగా మాడుగుల శ్రీమోదకొండమ్మ అమ్మవారి ఆలయంలో తులసీరావు పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు పెరు మాళ్ల వెంకటరావు, టీడీపీ నాయకులు లెక్కల కాశిబాబు, మరువాడ ఈశ్వరరావు, శ్రీనాధు మధు, వేగి రాంబాబు, సూర్యనారాయణ వర్మ యల్లపు శ్రీనివాసరావు, శ్రీమోదకొండమ్మ ఆలయ కమిటీ సభ్యులు పుట్టా నానాజీ, చల్లా రామస్వామి, చింతాడ శివబాబు, రాకేటి నూకరాజుతో పాటు చీడికాడ, మాడుగుల మండలాలకు చెందిన పాల సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులతో పాటు మాడుగుల పాల సంఘం కార్యదర్శి గండి జోగినాయుడు పాల్గొన్నారు.

డిల్లీలో కాగడాల ప్రదర్శన



కాగడాల ప్రదర్శనలో పాల్గొన్న ఉత్తరాంధ్ర చర్చావేధిక సభ్యులు

బుచ్చెయ్యపేట, న్యూస్‌లీడర్: మోదీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పట్ల అనుసరిస్తున్న వివక్షతను నిరశిస్తూ ఉత్తరాంధ్ర చర్చావేధిక కన్వీనరు కొణతాల రామకృష్ణ ఆధ్వర్యంలో డిల్లీలో శుక్రవారం నిరశన దీక్షలు నిర్వహించారు. రాజ్‌ఘాట్‌లోని మహాత్మగాంధీ సమాధి వద్ద నల్లదుస్తులు ధరించి, ప్లకార్డులు ప్రదర్శిస్తూ ఏపీకీ న్యాయం చేయాలని ఆందోళన చేశారు. రాత్రి కాగడాలు ప్రదర్శిస్తూ నిరశన తెలిపారు. ఇందులో భాగంగా పలు రూపాలలో నిరశన కార్యక్రమాలు చేపడుతున్నట్లు మాడుగుల ని యోజకవర్గ ప్రతినిధి పీవీజీ కుమార్ డిల్లీ నుండి ఇక్కడి విలేకరులకు తెలిపారు. ఈ బృందంలో మండలంలోని వడ్డాదికి చెందిన సీనియర్ నాయకులు అడపా నర్శింహమూర్తి, డీసీసీబి మాజీడైరెక్టర్ కోవెల జనార్ధనరావు, చీడికాడ జెడ్పీటీసీ పి.సత్యవతి ఉన్నారు.

బ్రాండిక్స్‌లో క్లీన్ అండ్ గ్రీన్

అచ్యుతాపురం, న్యూస్‌లీడర్: స్వచ్ఛ్ బ్రాండిక్స్ ఆధ్వర్యంలో 57వ స్వచ్ఛ బ్రాండిక్స్ క్లీన్ అండ్ గ్రీన్ శనివారం జరిగింది బ్రాండిక్స్ నిర్వహించే "స్వచ్ఛ బ్రాండిక్స్"లో శనివారం హౌస్ కీపింగ్ స్టాఫ్ తో పాటు మిగిలిన కొద్ది ఉద్యోగులు కూడా అందులో పాల్గొని మెయిన్ గేట్ నుండి చుట్టుపక్కల పరిసరాలన్నీ కూడా చెత్తాచెదారాన్ని తీసివేసి పిచ్చి మొక్కలు తొలగించడం జరిగింది. ఈ విధంగా ప్రతీ శనివారం చేయడం వలన బ్రాండిక్స్ సంస్థ మెయిన్ గేట్ నుండి చుట్టుపక్కల కిలోమీటర్ పరిసరాల వరకు దాదాపుగా చాలా పరిశుభ్రంగా ఉండడానికి దోహద పడుతున్నది. ప్రతి ఒక్కరు కూడా వారు పని చేసే స్థలాన్ని చుట్టుపక్కల ఉన్నటువంటి పరిసరాలని ప్రతి ఉద్యోగి శుభ్రంగా ఉంచుకోవాలి ని. నినాదంతో స్వచ్ఛ బ్రాండిక్స్ కార్యక్రమం ప్రజలందరూ ఆదర్శంగా తీసుకోవాలని ప్రతి ఒక్కరూ తమ తమ వారు ప్రదేశాల్లో చుట్టుప్రక్కల పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు బ్రాండిక్స్ ఉద్యోగులు. ప్రతి శనివారం ఇందులో అందరూ భాగస్వామ్యులు కావాలని బ్రాండిక్స్ ఇండియన్ పార్ట్నర్ దొరస్వామి పిలుపునిచ్చారు.



ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే సీఎం ధ్యేయం

వృత్తిశిక్షణ జిల్లా మేనేజర్ సాయి శ్రీనివాస్



హాజరైన వివిధ కంపెనీల ప్రతినిధులు, నిరుద్యోగ యువతీ, యువకులు



మాట్లాడుతున్న వృత్తిశిక్షణ జిల్లా మేనేజర్ సాయి శ్రీనివాస్

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: ముఖ్యమంత్రి యువ నేస్తంలో ఎంపికైన వారికి పది రోజుల పాటు శిక్షణ ఇచ్చి జాబ్ మేళాల ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని వృత్తి విద్య శిక్షణా కేంద్రం జిల్లా మేనేజర్ సాయి శ్రీనివాసరావు అన్నారు. శనివారం ఉదయం ఎన్టీఆర్ స్టేడియం ఎదురుగా గల దాడి వీరునాయుడు డిగ్రీ కాలేజీలో దాడి విద్యా సంస్థల అధినేత దాడి రత్నాకర్, ప్రభుత్వం వృత్తి శిక్షణ సంస్థల ఆధ్వర్యంలో జాబ్ మేళాను నిర్వహించారు. ఈ సందర్భంగా సాయి శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో 87 వృత్తి నైపుణ్యకేంద్రాలున్నాయని వీటి ద్వారా ఇప్పటికే 16వేల మందికి శిక్షణ ఇచ్చామన్నారు. వీరిలో ఎనిమిదివేల మందికి వివిధ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలను కల్పించడం జరిగిందన్నారు. ఈ జాబ్ మేళాలో ఎంపికైన నిరుద్యోగ యువతీ, యువకులకు వారం రోజులలో ఉద్యోగ అవకాశాలను కల్పించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ముఖ్య ఉద్దేశం చదువుకున్న ప్రతీ ఒక్కరు వారి కాళ్లమీద వారు నిలబడి ఉన్నత ఉద్యోగులుగా స్థిరపడాలన్నదే ధ్యేయమన్నారు.

రాష్ట్ర వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రం ద్వారా గత నెలలో నాలుగు జాబ్ మేళాలు నిర్వహించి 1,250మందిని ఎంపిక చేయడం జరిగిం దన్నారు. ప్రతీ నెల నాలుగు జాబ్ మేళాలు నిర్వహిం చడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సాయి శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఫార్మాస్యూటికల్స్ కో-ఆర్డినేటర్ ఎస్.విజయ్, దాడి వీరునాయుడు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కోరిబిల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ జాబ్ మేళాలో హెట్రో డ్రగ్స్, కోవలెంట్ ల్యాబ్స్, డెక్కన్ కెమికల్, ఎంఎస్ఎన్ ల్యాబ్స్, అపోలో హాస్పటల్స్ ఫార్మా, మెడ్ ప్లస్ కంపెనీలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

ముగిసిన శ్రీసౌర పంచాయతన మహాయగం



సౌరయాగంలో పాల్గొన్న డాక్టర్ కేకేవీఏ నారాయణరావు దంపతులు



సౌరయాగంలో పాల్గొన్న మాజీ మంత్రి దాడి వీరభద్రరావు

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: సకల జనుల ఆరోగ్యం, ఆనందం, అభివృద్ధి, ఐశ్వర్యం, ఆయుష్షు ఆకాంక్షిస్తూ గత నెల 20వ తేదీ నుంచి శ్రీగౌరీ పంచాయతన దేవాలయం ఆవరణలో నిర్వహించిన శ్రీసౌర పంచాయతన మహాయాగం ప్రజలందరి సహకారంతో శనివారం ఘనంగా ముగిసిందని గౌరీ సేవా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కర్రి సన్యాసినాయుడు, బొడ్డేడ రామ సత్యనారాయణలు అన్నారు. శతాధిక దేవాలయ ప్రతిష్ఠాపకులు, రాష్ట్ర అర్చక ఎగ్జామీనర్ బ్రహ్మశ్రీ బంకుపల్లి సత్యనారాయణ, అంపోలు గోపాలకృష్ణ శర్మ, అంపోలు రుద్ర కోటేశ్వర శర్మల ఆధ్వర్యంలో 12రోజుల పాటు సౌర పంచాయతన మహాయాగ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయం పూర్ణాహుతి, అవభ్రుధస్నానం, ఉత్సవాంత కళ్యాణము, పండిత సత్కారం తదితర కార్యక్రమాలతో వేద పండితులు, పట్టణ ప్రముఖుల మధ్య ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, విశాఖ గౌరీ సేవా సంఘం అధ్యక్షులు బుద్ద శివాజీ, డాక్టర్ కేకేవీఏ నారాయణరావు దంపతులు, వర్తక సంఘం అధ్యక్షులు కొణతాల లక్ష్మీనారాయణరావు (పెదబాబు), సినీ ఎగ్జిబిటర్ మళ్ల నర్సింగరావు దంపతులు, కాండ్రేగుల నాయుడు దంపతులు, కోరిబిల్లి కాంతారావు దంపతులు, అగనంపూడి షిరిడీసాయిబాబా ఆలయం అధ్యక్షులు కొయ్య వెంకటరమణారెడ్డి దంపతులు, వ్యాసశర్మ దంపతులు, పోకూరి శ్రీనివాసరావు దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు శరగడం జగదీష్, ఆళ్ల వెంకట సత్య ప్రసాద్, దొడ్డి నూక అప్పారావు, మళ్ల సూర్య ప్రకాష్‌రావు, కొణతాల రాము, యల్లపు వెంకటరమణ, కర్రి దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

క్రమ శిక్షణకు మారుపేరు మళ్ల శేషు

ఏసీపీ లంక అర్జున్




ఎన్ఏడి, న్యూస్‌లీడర్: విధి నిర్వహణలో క్రమశిక్షణకు మారుపేరు సిఐ మళ్ల శేషు అని ఏసిపి లంక అర్జున్ కొనియాడారు. ఈ మేరకు ఇటీవలే ఎయిర్‌పోర్ట్ పోలీస్ స్టేషన్ నుండి విధులు నిర్వహించి కమిషనర్ ఆదేశాల మేరకు విశాఖ రేంజ్‌కి బదిలీ అయిన మళ్ల శేషుకు ఎయిర్ పోర్టు పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆయనకు ఘనంగా సన్మానం చేశారు. నగరంలో అతి కీలకమయిన ఎయిర్‌పోర్ట్ పోలీస్ స్టేషన్లో ఎన్నో ఒత్తిళ్లు ఉన్నా వాటిని ఎదుర్కొంటూ సమంజసంగా సునాయసంగా విధులు నిర్వర్తించి ఇటు ప్రజలకు అటు నాయకులకు ఏ ఆటంకం కలగకుండా బాధ్యతతో సమర్ధవంతమైన విధులను అంకిత భావంతో నిర్వర్తించే వారని ఏసిపి సిఐను కొనియాడారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు చేయాలని ఎక్కడైనా ఆయన సమర్ధవంతంగా విధులు నిర్వర్తించే సమర్ధవంతమైన నాయకత్వ లక్షణాలున్నాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ క్రైమ్ పాల్గుణరావు, ఎయిర్‌పోర్ట్ పోలీస్ స్టేషన్ సీఐ జెర్రీ పోతుల శ్రీనివాసరావు, సీఐలు సూర్యనారాయణ, భవాని ప్రసాద్, రమణయ్య, వెంకీ నాయుడు, అశోక్ కుమార్, భవాని ప్రసాద్, ఎస్ఐలు నరసింగరాజు, సురేష్, సూర్యనారాయణ, రవికుమార్, మన్మధరావు తమ్మునాయుడు, ఎం రఘురాం ఎయిర్‌పోర్ట్ పోలీస్‌స్టేషన్ రైటర్ శ్రీనివాసరావు, ఏఎస్ఐ బేగం, అధిక సంఖ్యలో సిబ్బంది పాల్గొని ఆయనకు సన్మానం చేశారు.

ఆంధ్రాకి అన్యాయం చేసిన మోడీ బడ్జెట్


విశాఖ రూరల్ టీడీపీ ప్రధాన కార్యదర్శి బుద్ధా నాగజగదీష్

అనకాపల్లి, న్యూస్‌లీడర్: పేరుకి ఓటాన్ అకౌంట్ బడ్జెట్ అయినప్పటికీ నిన్న మోడీ ప్రవేశపెట్టినది అచ్చు ఓట్ల అకౌంట్ బడ్జెట్‌గా ఉందని మధ్యంతర బడ్జెట్ ప్రసంగంలో కనీసం ఆంధ్ర ప్రదేశ్ ప్రస్తావనే లేదని,ముఖ్యంగా విశాఖ రైల్వేజోన్ ఊసే లేదని విశాఖజిల్లా రూరల్ టీడీపీ ప్రధాన కార్యదర్శి బుద్ధా నాగజగదీష్ విమర్శించారు. తనను కలిసిన విలేకర్లతో ఆయన శనివారం మాట్లాడారు. రాష్ట్రలో పలు పెండింగ్ ప్రాజెక్టులపై ఊసే ఎత్తక పోగా... ఇప్పటికే ప్రారంభమైన ప్రాజెక్టులకు నిధులు కేటాయించలేదన్నారు. నూతన రాజధాని అమరావతి... దుగరాజు పట్నం.. కడప స్టీల్ ప్లాంట్.. విశాఖ రైల్వే జోన్ వంటి ప్రాజక్ట్‌ల గురించి బడ్జెట్‌లో ప్రతిపాదనలే లేవని మరీ ముఖ్యంగా గతంలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రత్యేక ప్యాకేజీ నిధులపై కేంద్రం నుంచి స్పందన లేదని నాగజగదీష్ అన్నారు. రాష్ట్రంలో ఏర్పాటు చేసే పరిశ్రమలకు వడ్డీ రాయితీలు ఇవ్వాలని రాష్ట్ర విభజన చట్టంలో ఉందని అయితే గతేడాది ఈ మేరకు ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు కలిపి రూ. 100 కోట్లు కేటాయించారని కానీ ఈ ఏడాది ఒక్క రూపాయి కూడా కేటాయించలేదన్నారు. కాగా, రాష్ట్ర విభ జన చట్టం ప్రకారం కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్న విద్యాసంస్థల్లో కేవలం మూడింటికే నిధులు కేటాయించింది. అవి కూడా అరకొర నిధులని, కేంద్రీయ విశ్వవిద్యాలయానికి రూ. 13 కోట్లు, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పెట్రో లియం అండ్ ఎనర్జీకి (ఐఐపీఈ) రూ. 81.82 కోట్లు, ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల గిరిజన విశ్వవిద్యా లయం కోసం ఉమ్మడిగా రూ. 8 కోట్లు కేటాయించారన్నారు. ఎన్నికల ఏడాదిలోనూ నవ్యాంధ్రపై కేంద్రం శీతకన్ను వేసిందని ప్రత్యేక హోదా, పారిశ్రామిక రాయితీలపై ఎలాంటి ప్రస్తావన లేక పోవడం అన్యాయమన్నారు. ఆదాయ పరిమితిని రూ.5 లక్షలకు పెంచడం పై మధ్యతరగతి జీవుల్లో హర్షాతి కాలు వ్యక్తమైనప్పటికీ వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి అమలు చేస్తామని వెలిక పెట్టడం వారిని నిరాశకు గురి చేసిందన్నారు. కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా రుణాల మంజూరుని ఎన్నికల జిమ్మిక్కుగా నాగజగదీష్ కొట్టిపారేశారు. కేంద్రప్రభుత్వ ఉద్యోగులు ఎదురుచూసిన మెరుగైన ఫీట్మెంట్, నూతన పెన్షన్ విధానం రద్దులను గురించి ఎలాంటి ప్రస్తావన చేయకపోవడం రైల్వే కార్మికులను తీవ్ర నిరాశలో ముంచెత్తిందని నాగ జగదీష్ ఆవేదన వ్యక్తం చేసారు.



సంతోషిమాత ఆలయం అభివృద్ధికి సహకారం అందిస్తాం


పైలా ప్రసాదరావు



విరాళం అందిస్తున్న ప్రసాదరావు


మాడుగుల, న్యూస్‌లీడర్: కేజేపురం జంక్షన్‌లో కొలువై ఉన్న శ్రీ సంతోషిమాత ఆలయం అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని ఏపీ జన్మభూమి సమన్వయకర్త, పైలా ఫౌండేషన్ అధినేత పైలా ప్రసాదరావు అన్నారు. శ్రీసంతోషిమాత తీర్థం సందర్భంగా ఏర్పాటు చేసిన ఎడ్ల పందాలకు తనవంతు ఆర్థిక సహాయం పదివేల రూపాయలు ఆలయ కమిటీ ఛైర్మన్ కాళ్ల అమ్మతల్లినాయుడుకు అందించి ఆలయాన్ని బాగా అభివృద్ధి చేశారని పైలా ప్రసాదరావు ఆయన్ని అభినందించారు. ఆలయ అభివృద్ధికి శ్రీమోదమాంబ ఆటో యూనియన్, కేజేపురం గ్రామ ప్రజలు విరాళాలు అందించిన కారణంగా సంతోషిమాత ఆలయం బాగా అభివృద్ధి చెందిందని, ఆలయ అభివృద్ధికి సహకరించిన వారందరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అమ్మతల్లినాయుడు తెలిపారు. శ్రీసంతోషిమాత అమ్మవారిని మాడుగుల శాసన సభ్యులు బూడి ముత్యాలనాయుడు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎడ్ల పందాలకు మాడుగుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి గవిరెడ్డి రామానాయుడు పదివేల రూపాయలు విరాళం అందించారు. అనంతరం ముగ్గుల పోటీల్లో గెలుపొందినవారికి బహుమతులను అందించారు. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా చిన్నారుల నృత్యాలు రేలారే రేలా కార్యక్రమాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో యల్లపు శ్రీనివాసరావు, కేవీఎన్ అప్పారావు, కాళ్ల నర్సింహరాజు, దాడి రామలక్ష్మణ రావు, యల్లపు రాము, రాపేటి జోగినాయుడు, మళ్ల కిశోర్, ఆడారి సన్యాసిరావు పాల్గొన్నారు.

సాగర్ సిమెంట్ యాజమాన్యానికి వైసీపీ అభినందనలు



కశింకోట, న్యూస్‌లీడర్: మండలంలోని బయ్యవరం గ్రామానికి సాగర్ సిమెంట్ ఫ్యాక్టరీకి ఇంటింటా మంచినీటి కొళాయిలకు 30లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించినందుకు వైఎస్సార్ సీపీ మండలపార్టీ అధ్యక్షులు గొల్లవిల్లి శ్రీనివాసరావు, గొల్లవిల్లి నానాజీ, గొల్లవిల్లి బాబూరావు, జనపరెడ్డి సత్యనారాయణ, గొన్నాసత్యనారాయణ సాగర్ సిమెంట్ ఫ్యాక్టరీ గ్రూప్ అధ్యక్షులు కె.గణేష్‌కు, జీఎం కె.శ్రీనివాసరావుకు, పాండురంగాలను పూలబొక్కేలతో అభినందనలు తెలిపారు.

ఓట్లే తప్పా ఉత్తరాంధ్ర ప్రయోజనాలు బీజేపీకి పట్టవా?



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: గత నాలుగేళ్లుగా అడుగడుగునా ఏపీకి తీవ్ర అన్యాయం చేస్తోన్న బీజేపీ నేతలు ఏ ముఖం పెట్టుకుని ప్రజల్లో తిరుగుతారని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి కమిటీ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు ప్రశ్నించారు. చివరి బడ్జెట్ లోనూ ఏపీకి కేంద్రం మొండి చెయ్యి చూపడాన్ని తీవ్రంగా ఖండించారు. విశాఖ వేదికగా పదవులు అనుభవిస్తోన్న ఎంపీ హరిబాబు, ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, ఎమ్మెల్సీ మాధవ్ విశాఖ జోన్ ను ఎందుకు తేలేక పోయారని ప్రశ్నించారు. విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టుకు కూడా అతీగతీ లేకుండా చేసిన కేంద్రాన్ని ఎందుకు నిలదీయలేకపోయారని అడిగారు. వెనుకబడిన ప్రాంతాలకు ఇవ్వాల్సిన ప్రత్యేక నిధుల్ని ఎందుకు ఇవ్వడం లేదని నిలదీశారు. 350 కోట్ల రూపాయల్ని ఇచ్చినట్లే ఇచ్చి వెనక్కు తీసుకున్న విషయం ఏపీ బీజేపీ నేతలకు తెలియదా అని కలిశెట్టి ఎద్దేవ చేశారు. మరోవైపు ఏపీ బీజేపీ అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ ప్రజా ప్రతినిధి అనే విషయాన్ని మరచి రాష్ట్ర ప్రయోజనాలపై దిగజారి మాట్లాడుతున్నారని అన్నారు. తెలుగు వారి ఓట్లతో అధికారాన్ని అనుభవిస్తోన్న బీజేపీ నేతలకు రాష్ట్ర ప్రయోజనాలు పట్టావా అని అడిగారు. మోదీకి తందాన తాన పలుకుతోన్న నేతలకు రోజులు దగ్గర పడ్డాయని విమర్శించారు. స్వార్ధ ప్రయోజనాలకే పరిమితమైన ఏపీ బీజేపీ నేతల వ్యవహారం ప్రజలకు అర్ధం అయ్యిందని చెప్పారు. కేంద్రంపై అయిదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్షల్ని మరియు ఆక్రోశాన్ని అసెంబ్లీ వేదికగా ముఖ్య మంత్రి చంద్రబాబు వెలిబుచ్చారని అన్నారు. అసెంబ్లీలో చంద్రబాబు మాట్లాడిన ప్రతి మాటా ప్రతి ఆంధ్రుడి గుండెచప్పుడని కలిశెట్టి వివరించారు.

పార్వతీపురం. న్యూస్‌లీడర్ : నియోజకవర్గంలో ఉన్న పార్వతీదేవి విశ్వబ్రాహ్మణ సంఘం వారినివై. ఎస్. ఆర్. పార్టీ సీనియర్ నాయకులు జమ్మాన ప్రసన్న కుమార్ చర్చ వేదిక లో మాట్లాడు తూ ఇంత వరకు ప్రభుత్వం వారి యొక్క సమ్యసలను పట్టించు కోక పోవడం చాలా బాధగా ఉంది అన్ని అయన అన్నారు. అలాగేవారికీ ఇచ్చే పెన్స్ నులులో కూడా అన్యాయం జరుగుతుంది అని అయన అన్నారు. .ఈ కార్యక్రమంలో తీళ్ల శివున్నాయుడు, ఎంపీటీసీలు

సమగ్రాభివృద్ధికి వైసీపీ తటస్తులతో చర్చ

చింతల జగన్నాథం, బడే రామారావు రాష్ట్ర విశ్వబ్రాహ్మణ ఉపా ధ్యక్షులు అలజంగి కృష్ణ కార్యదర్శి రమేస్. పల్లి, కొండలరావు, గౌరీశంకర్ కడియం జగన్నాథం, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.వీరంతా పార్వతీపురం అభివృద్ధికి పలు సూచనలు, సలహాలు అందజేశారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే రూ.2లక్షల అందజేత

విశాఖపట్నం,న్యూస్‌లీడర్ : జీవీఎంసీ 27వ వార్డులో నిరుపేద కుటుంబం చెందిన మహిళ అనారోగ్యంతో బాధప డుతూ ఓమ్ని ఆర్కే హాస్పిటల్ లో చికిత్స పొం దుతున్న మహిళా కుమారుడు ప్రసాద్ అయిన డైలీ ఈవర్ ఎమ్మెల్యేకి ఫోన్ చేయగా ఎమ్మెల్యే వెను వెం టనే స్పందించి ఈరోజు సీఎం సహాయనిధి నుం చి వాసుపల్లి గణేష్ కుమార్ రూ.2లక్షలు ఎల్ఓసి ప త్రా లను ఆస్పత్రిలో వారు కుటుంబానికి అందజేసారు.


ఎల్ఓసీ పత్రం అందిస్తున్న వాసుపల్లి

టీడీపీ, వైకాపాలు గిరిజనులకు అండగా నిలవాలి

కురుపాం, న్యూస్ లీడర్ అసలైన గిరిజ నులకు అధికారం తిరిగి నిలుపు కోడా నికి పోరాడుతున్న టీడీపీ, అధికారం సాధించుకోడానికి పోరాడుతున్న వైకాపా పార్టీలు అండగా నిలవాలి అని గిరిజన సంఘాల ప్రతినిధులు నినదించారు. కురుపాం మండలం రస్తాకుంటుబాయిలో ఆదివాసి వికాసపరిషత్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పలు గిరిజన సంఘాల ప్రతినిధులు పాల్గొని మాట్లాడారు.


సమావేశంలో మాట్లాడుతున్న పువ్వల సత్యనారాయణ

ముఖ్య%శీ%గా రాజ్యాంగ పరంగా గిరిజనుల హక్కులైన రిజర్వేషన్ దుర్వినియోగం కాకుండా చూడాల్సిన బాధ్యత రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు గుర్తించాలని పిలుపు నిచ్చారు. ఆదివాసీ వికాసపరిషత్ జిల్లా ప్రధానకార్యదర్శి నిమ్మక సింహాచలం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పదవీవిరమణ పొందిన రెవిన్యూ ఉద్యోగి ఆరిక నీలకంఠం, బ్యా%శీ%కు మేనేజర్ పువ్వల సత్యన్నారాయణ, మాజీ ఎంపిపి, బీజేపీ నాయకులు హిమరిక నీలకంఠం, పత్తిక లక్ష్మయ్య తదితరులు ఉపన్యాసం గిరిజనులను ఉత్తేజ పరిచింది. ఈ సమావేశంలో అధిక సంఖ్యలో పలు గిరిజన సంఘాల ప్రతినిధులు పాల్గొని సంగిభావం ప్రకటించారు. కురుపాం నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి గిరిజనులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సేవల మెరుగుకు చర్యలు

పార్వతీపురం, న్యూస్‌లీడర్ డివిజన్‌లో ఉన్న అన్నీ అంగన్వాడీ సెంటర్ లలో సేవలు మెరుగు పడాలని, అందుకు ఆ యా ప్రాజెక్టు పరిధిలో ఉన్న సీడీపీఓలు తక్షణ చర్యలు చేపట్టాలని ఐటీడీఏపీఓ డాక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో ఉన్న తన ఛాంబర్ లో సీడీపీఓలతో సమావేశం నిర్యహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలోబాలా మృతం, బాలసంజీవిని గిరి గోరు ముద్దలు తదితరపథకాలు అందజేయడం . జరుగుతు ందన్నారు. అంగన్వాడీ కేంద్రానికి రాలేని గిరిజనులకు చంద్రన్నకేంద్రాల ద్వారా, సర్వీస్ ప్రొవైడర్ ద్వారా ఏర్పాటు చేసి గర్భిణులకు భోజనం ఇంటికి పంపించడం జరుగుతుందని అయన తెలిపారు. పార్వతీపురం, సాలూరు, కురుపాం, గుమ్మలక్ష్మీపురం, పాచిపెంట లకు చెందిన సీడీపీఓలకు గిరిపోషక అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహిస్తున్న రిజిస్టర్లు యెక్క నిర్వహణ పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ నెల 5వ తారీకు నుంచి అధికారులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహిస్తారని, ఈ తనిఖీల్లో ఏ టు వంటి అవినీతి, లోటుపాట్లు ఉన్నఉపేక్షించేది లేదని, సంబంధిత సిబ్బందిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈ సమావేశంలో పార్వతీపురం విజయగౌరి,. గుమ్మలక్ష్మీ పురం . శోభారాణి, కురుపాం, రాజ్యలక్ష్మి, పాచిపెంట, సాలూరు, సీడీపీఓ లు పాల్గున్నారు..

వైద్యో.. ప్రసాదో.. హరి



విజయనగరం, న్యూస్‌లీడర్:
ఒకే వ్యక్తిలో రెండు రకాలైన తత్వాలు ఉండటం సహజం. అదే ఒక వ్యక్తికి విభిన్న రంగాలలో నైపుణ్యం ఉండటం అసహజం కాకపోయినా సహజం మాత్రం కాదు. అది ఏ కొందరికో సాధ్యమవుతుంది. అటువంటివారిని వేళ్లపై లెక్కించవచ్చు. వారిని బహుముఖ ప్రజ్ఞాశాలి అని పిలుస్తారు. ఆ కోవకు చెందినవారే విజయనగరానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ వివిఎస్.ప్రసాద్. ఎక్కడో పుట్టి మరెక్కడో పెరిగి ఇక్కడకు వచ్చి ఇంతింతై, వటుడింతై అన్న చందంగా అంచలంచెలుగా ఎదుగుతూ విజయనగరం సిగలో ఒక తలమానికంగా ఆయన వెలుగొందుతున్నారు. వృత్తి వైద్యమైతే ప్రవృత్తి సామాజిక సేవ. సాధారణంగా వైద్యవృత్తిలో ఉన్నవారు సామాజిక సేవా కార్యకలాపాలపై దృష్టి సారించడం బహు అరుదు. ఒక రకంగా వారి వైద్యసేవే సమాజానికి ఎంతో మేలు. దానితోనే సరిపెట్టకుండా సమాజానికి ఏదో చేయాలన్న తపన ఉండటం వివిఎస్.ప్రసాద్‌కు ఉన్న ఒక ప్రత్యేకతగా చెప్పవచ్చు. బహుశా



అందుకేనేమో ఆయనపేరు చెబితే అసంకల్పితంగానే రెండు చేతులు పైకెత్తి ఆయన...దేవుడండీ అనే వారే అత్యధికమంది ఉన్నారు. నిజమే వైద్యుడంటేనే ప్రత్యక్ష దైవం. ఎందుకంటే కనిపించని ఆదేవుడు ఏం మేలు చేస్తాడో చెప్పలేం కానీ,కనిపించే వైద్యుడు శారీరక భాదలను ఇట్టే నయం చేస్తాడు. అందుకే వైద్యవృత్తి పవిత్రమైనది.

సామాజిక చికిత్స..

డాక్టర్ వివిఎస్.ప్రసాద్ వ్యక్తి భౌతికరుగ్మతలనే కాదు. సామాజిక రుగ్మతలను కూడా నయం చేయగల వైద్యులు. ఏదో క్లినిక్ పెట్టామా, రోగులకు చికిత్స చేస్తున్నామా, నాలుగు రాళ్లు వెనకేసుకున్నామా అన్న పాలసీ కాదు ఆయనది. వైద్యచికిత్స అంటే అది ఒక సామాజిక భాద్యతగా భావించే తత్వం ఆయనది. అందుకనే ఆయన విజయనగరంలో 1980 దశకంలో వైద్య వృత్తిని ప్రారంభించారు. అందరికీ

అనితర సేవకుడు... రాజకీయ సవ్యసాచి

అందుబాటులోకి వైద్యం అనేది ఆయన నినాదం. అతి తక్కువ ఖర్చుతో ఆరోగ్యం అన్నది ఆయన సూత్రం. ఇదే భావనతో ఆయన అప్పటికీ, ఇప్పటికీ కూడా అతి తక్కువ రుసుంతో వైద్యసేవలందిస్తూ వచ్చారు. రోగుల దృష్టిలో ఆయన ఓవైద్యుడే కాదు రోగాలను ఆకలింపు చేసుకునే ఓ నిఘంటువు. భాదని అర్థం చేసుకునే ఆత్మబంధువు. మాటలతో రోగాన్ని నయంచేసే ఓ సంజీవని. వైద్యుని వైద్యుడు చేసే చికిత్స కన్నా అతని మాటలే ఆత్మస్థైర్యాన్ని నింపుతాయి. అదే చికిత్సకు తొలి సోపానం. రోగి నాడితెలిసిన ప్రసాద్ అత్యవసరమైతేనే తప్ప వ్యాధి నిరోధక మందుల జోలికి వెళ్లకపోవడం విశేషం. అంతేకాదు చీటికీ,మాటికీ ఏ పరీక్షలు రాయరు. ఎవరొచ్చినా ముందుగా వారి భాదను వింటారు. రోగాన్ని ఆకలింపు చేసుకుంటారు. రోగిని ఆప్యాయంగా పలకరిస్తారు. అక్కడే సగం రోగం తగ్గిపోతుంది. మూడు రోజులకు కూడా ఆరోగం తగ్గకపోతే అప్పుడు పరీక్షలు రాస్తారు. లోతుగా పరిశీలిస్తారు.రోగి వెన్ను తట్టి నేనున్నానంటూ భరోసా ఇస్తారు. అందుకే ఆయన క్లినిక్‌లో అడుగుపెడితే అదొక మృత్యుంజయ లోకమే. ఎంతటి రోగమైనా ఆయన దృష్టి పడితే అంతే మరి.

నిరంతర విద్యార్థి.. సామాజిక సంస్కర్త..

వైద్య శాస్త్రంతో ఆయన సరిపెట్టుకోలేదు. ఇంకా నేర్చుకోవాలన్న తపన ఈ అనంత విశ్వం ముందు ఆయనను ఓ విద్యార్థిగా నిల్చోబెట్టింది.అత్యంత ఆసక్తిగా న్యాయశాస్త్రం కూడా పూర్తి చేసారు. అంతే కాదు నేర శాస్త్రాన్ని ఆకలింపు చేసుకున్నారు. వైద్యరంగంలోని అన్ని కోర్సులను అభ్యసించారు. ఆయా శాస్త్రాలలో థీసిస్‌లను కూడా సమర్పించారు. వైద్యవృత్తిలో ఉంటూ కూడా అనేక శాస్త్రాలను అభ్యసించారంటే ఆయన భార్య పద్మజ ఇచ్చిన ప్రోత్సాహం. ఆయనకు తన శ్రీమతి పై ఎంత ప్రేమో తన క్లినిక్ కు ఆపేరే పెట్టుకున్నారు.అంతే కాదు తన కుమార్తె సింధూరను పిడియాట్రిక్స్‌లో వైద్యురాలిగా ఎండి స్థాయి వరకూ చదివించారు.ఆయన అల్లుడు డాక్టర్ మల్లినేని నవీన్ విశాఖ ఆంధ్ర మెడికల్ కళాశాలలో ప్లాస్టిక్ సర్జరీ విభాగంలో ఎంసిహెచ్ చేస్తున్నారు. ఒకవైపు వైద్యునిగా అలుపెరగని సేవలందిస్తూనే మరోవైపు సమాజ సేవకునిగా తన గురుతుర భాద్య తలను గుర్తెరిగి నిర్వర్తించారు.

రాజకీయ సవ్యసాచి

విజయనగరం రాజవంశీయులు, తెలుగుదేశం పార్టీ పెద్ద దిక్కు పూసపాటి అశోక గజపతిరాజు రాజకీయ గ ం ం వ గా ప్రసాద్ ఆనందంలో కూడా తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని సాధించుకోగలిగారు. ఒక సామాన్య కార్యకర్తగా రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన ఆయన తన ప్రజ్ఞ పాటవాలతో ,పనితీరుతో అతితక్కువ కాలంలోనే తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షునిగా గుర్తింపు పొందారు. అంతే కాదు కౌన్సిలర్‌గా గెలచి విజయనగరం పురపాలక సంఘం ఫ్లోర్ లీడర్‌గా కూడా అనితరమైన సేవలను అందించారు. అశోక్ విశ్వసించేవారిలో డాక్టర్ వివిఎస్.ప్రసాద్ ప్రధములంటే ఎవ్వరికైనా ఆశ్చర్యం కలిగించకమానదు.

ఆప్నా అధ్యక్షుడు

డాక్టర్ వివిఎస్.ప్రసాద్ వైద్యరంగంలో ఆయన చేసిన కృషికి గుర్తింపుగా పలు ఉన్నతమైన పదవులనే అలంకరించారు. అందుకే ఆయన భారతీయ వైద్య సంఘానికి రాష్ట్ర అధ్యక్షునిగా విశేష సేవలందించారు. ఆయన సేవలకు గానూ ఆసంఘం జాతీయ అధ్యక్షులు ప్రసాద్‌ను ఉత్తమ రాష్ట్ర అధ్యక్షునిగా గౌరవించి సత్కరించింది. ఆయన పనితీరును, ఆయనలోని సేవా తత్పరతను గుర్తించిన ప్రభుత్వం ఆయనకు జిల్లా వైద్యశాలల అభివృద్ధి కమిటీ ఛైర్మన్‌గా చేసింది. ఈ కారణంగానే డాక్టర్ వివిఎస్.ప్రసాద్‌ను ఆంధ్రప్రదేశ్ నర్సింగ్ హెూం రాష్ట్ర అధ్యక్షునిగా వైద్యులు ఎన్నుకున్నారు. ఆప్నాగా పిలవబడే ఈ అసోసియేషన్ తీరు తెన్నులను మార్చేందుకు సహజంగానే ఆయన ఒక కార్యాచరణతో సిద్ధంగా ఉన్నారు. ఆయన లక్ష్యమిప్పుడు చిన్న,చిన్న నర్సింగ్ హెూంల మనుగడను కాపాడటమే. చిరు నర్సింగ్ హెూంల ఉనికికి చేటు తెచ్చే కేంద్ర ప్రభుత్వ బిల్లుల పై న్యాయపోరాటం చేస్తూ సంఘటిత శక్తిగా ఎదుర్కోవాలన్నదే ఆయన ఆశయం. ఇందులో కూడా ఆయన విజయం సాధిస్తారనడంలో ఎలాంటి సందేహం లేదు.



బీజేపీ పదాధికారుల సమావేశం


సమావేశంలో మాట్లాడుతున్న కన్నా లక్ష్మీనారాయణ

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: బీజేపీ నగర కార్యాలయంలో పదాదికారుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు కన్నా లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సమావేశంలో 4వతేదీన బీజేపీ జాతీయ అధ్యక్షులు అమిత్‌షా పర్యటనలో చేసుకోనున్న విషయాలపై చర్చించారు. అదేవిధంగా 16వ తేదీన విశాఖలో ప్రధాని మోడీ సభగురించి చేపట్టవలసిన చర్యల గురించి పార్టీకేడర్‌కు, కార్యకర్తలకు సూచనలు ఇచ్చారు. ఫిబ్రవరి 10న గుంటూరులో నిర్వహించనున్న మోడీ సభకు విశాఖనుండి అధిక సంఖ్యలో కార్యకర్తలు హాజరు కావాలని పిలుపునిచ్చారు.

నిఘా వర్గాలకు సవాల్‌గా మారిన బెల్ట్ దుకాణాలు



కురుపాం,న్యూస్‌లీడర్: పార్వతీపురం డివి జన్లో అక్రమంగా మద్యం అమ్మకాలు కోసం వెలసిన బెల్టు దుఖాణాలు నిలువరించడం ని ఘా వర్గాలకు సవాల్ గా మారింది. పట్టణం, ఏజెన్సీ ప్రాంతం అన్న తేడా లేకుండా అనధి కారిక మద్యం అమ్మకాలు విచ్చలవిడిగా జరు గుతున్నాయి. యిది ఒక్క అక్రమంగా మద్యం అమ్మకాలు పరిస్థితి అనుకుంటే పొరపాటే. రాష్ట్రవ్యాప్తంగా మహిళలు పోరాటాలు ఫలి తంగా ప్రభుత్వం నిషేధించిన సారా అమ్మకాలు అదుపు లేకుండా సాగు తున్నాయి. ప్రతి క్వార్టరు బాటిల్ పై ప్రభుత్వ అనుమతితో నిర్వహిస్తున్న మ ద్యం దుఖాణదారులు అదనంగా రూ.5లు వసూళ్లు చేసి నిబంధనలకు విరు ద్ధంగా అధిక సంఖ్యలో కేసుల కొలది గంపజట్టుగా సరఫరా చేస్తూ బెల్టు దుఖాణాలు ముసుగులో అక్రమాలకు పాల్పడుతున్నారు. యిలా వసూలైన అక్రమార్జన లక్షలాది రూపాయలు మొత్తాన్ని నెలవారీగా మద్యం వ్యాపారాలు సిండికేట్ గా ఏర్పడి సంభదిత శాఖపర ఉన్నతాధికారులకు, నిఘావర్గాలకు, అక్రమాలకు సహకారం అందించే రాజకీయ ప్రాబల్యం ఉన్న నాయకులకు చెల్లిస్తూ ప్రభు త్వ ఆదాయానికి గండికొట్టడంతో బాటు ప్రభుత్వం నిబంధనల ఉల్లం ఘనలకు పాల్పడుతు న్నారన్న అనుమానాలు సర్వత్రా వ్యక్తమవు తున్నాయి.

అక్రమ మద్యం, నిషేధిత సారా, గంజాయి తది తర అనారోగ్యం కారకాలను నిలువ రించ డా నికి పార్వతీపురంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్స యిజ్ అసిస్టెంట్ సూప హెండెం ట్ కార్యాలయం ఏర్పాటు చేసింది. ఈ కార్యాలయం లో అసిస్టెంటు సూపరెం డెంట్ ఆఫ్ ఎక్సయిజ్ పోలీస్ అధికారి, సిఐ, ఎన్ ఫోర్స్మెంట్ సిఐతో పాటు ఇద్దరు ఎస్ఐ లు, సిబ్బం దిని నియ మించింది. అలాగే మరో డివిజన్ కార్యా లయం ఏర్పాటు చేసి ఒక సిఐ, ఇద్దరు ఎస్ఐ లతో ఇద్దరు హెస్సీలతో కలిపి 22 సిబ్బందిని నియ మించి పార్వతీపురం, పార్వతీపురరూరల్ సీతానగరం, గరుగుబిల్లి, కొమరాడ, జియ్యమ్మవలస మండలాల బాధ్యతలను కట్టబెట్టింది. కురుపాంలో డివిజన్ కార్యాలయం ఏర్పాటు చేసి ఒక సిఐ, ఇద్దరు ఎస్ఐ లు,యిద్దరు హెచ్ సీ లను నియమించి ఏజెన్సీ ప్రాంతమైన కురుపాం, గుమ్మలక్ష్మీపురం మండలాల బాధ్యతలను అప్పగించింది. అయితే కార్యాల యాల నిర్వహణ,వాహనాలు ఖర్చులు, అధికారులు, సిబ్బంది జీతభత్యాలు క్రింద ప్రతి నెల లక్షలాది రూపాయలు ప్రభుత్వఖజానాకు భారం తప్పా లక్ష్యం నెరవేరడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే శాఖాపరమైన లక్ష్యాలు మేరకు ముడుపులు చెల్లింపులు జరగని వ్యాపారాలు పై దాడులు నిర్వహిస్తూ నెలవారీ కేసుల టార్గెట్ అధిగమిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి.

పాలిటెక్నిక్ కాలేజీ వార్షికోత్సవ వేడుకలు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: మెస్సర్ ఎవిఎన్ కాలేజీ పాలిటెక్నిక్ కళాశాల వార్షికోత్సవ సంబరాలుఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా గర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల కెమికల్ఇంజినీరింగ్ ప్రిన్సి పాల్ బి దేముడు, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్వీ రమణరావు హాజర య్యారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తూ నాణ్యతతో కూడిన విద్య నభ్యసించడం వల్ల ఉపాధి అవకాశాలు మెండుగా లభిస్తా యన్నారు. ఎవిఎన్ కళాశాల కరస్పాండెంట్ ఎవి అదీప్ భానోజీరావు ఇటు వంటి వార్షికోత్సవ వేడుకలు జరగడం అభినందనీయమన్నారు కళాశాల ప్రిన్సిపాల్ డివి ప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థులకు క్యాంపస్ఇంటర్వ్యూల ద్వారా లభిస్తున్న ఉపాధి అవకాశాల గురించి వివరించారు. ఈసందర్భంగా హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎన్ వెంకటరావు ప్రతిభావంతులైన విద్యార్థులకు మెమెంటోలను అందచేశారు. ఈ కార్యక్రమంలో ఉపా ధ్యాయులు, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్ చారిత్రాత్మకమైనది


బీజేపీ నగర అధ్యక్షుడు ఎం.నాగేంద్ర



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: పార్ల మెంటులో ప్రవేశపెట్టిన మధ్యం తర కేంద్ర బడ్జెట్టు చారిత్రాత్మ కమైన బడ్జెట్‌గా బీజేపీ నగర అధ్యక్షులు ఎం.నాగేంద్ర పేర్కొ న్నారు. 5 ఎకరాల లోపు పొలం ఉన్న చిన్న, సన్నకారు రైతులకు ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా నేరుగా వారి బ్యాంకు ఖాతాలలోకి సంవత్సరానికి 6 వేల రూపాయలు బదిలీ చేయటం ఒక సాహసోపేతమైన నిర్ణయంగా పేర్కొన్నారు. అందులో భాగంగా మొదటి విడతగా 2 వేల రూపాయలు ఈ ఆర్థిక సంవత్సరంలోనే లభించనుందని తెలియజేసారు. ఉద్యోగులు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న ఆదాయ పన్ను పరిమితిని వార్షిక ఆదాయం 5 లక్షల వరకు పెంచుతూ నిర్ణయం తీసుకొని మధ్య తరగతి, ఉద్యోగుల హృదయాలలో సుస్థిరమైన స్థానాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పొందారని తెలియజేసారు. ప్రధానమంత్రి గారు వీటితో పాటుగా అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కొరకు, సంక్షేమం కోసం బడ్జెట్ లో పలు నిర్ణయాలు తీసుకున్నారని, అలాగే ఎన్నడూ లేని విధంగా దేశ రక్షణ కొరకు బడ్జెట్‌లో 3 లక్షల కోట్లు కేటా యించడం దేశ రక్షణపై బీజేపీ ప్రభుత్వ శ్రద్ధకు నిదర్శనంగా పేర్కొన్నారు.

ఏపీకి ఎలాంటి కేటాయింపులు కనిపించలేదు

బడ్జెట్‌పై టీఎస్సార్ స్పందన




కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు కేటా యింపులు కనిపించలేదు. రైల్వే జోన్ ఊసే లేకపోవడం విచార కరం. ఇన్నాళ్లు రైతులను ఇబ్బం దులకు గురిచేసిన ప్రభుత్వం ఇప్పుడు తాయిలాలు ప్రకటిం చడం ఎన్నికల నేపథ్యంలో ఓట్ల కోసమేనని అర్థమవుతోంది. ఆదాయపు పన్ను పరిధి పెంపు కూడా రాజకీయ జిమ్మిక్కే. ఎన్నికల సందర్భంగా తాయిలాలు ప్రకటించారు తప్ప సామాన్య ప్రజలకు లబ్ధి చేకూర్చేలా బడ్జెట్ రూపకల్పన లేదు.

ఆంధ్రప్రదేశ్ ఊసేలేదు

సీపీఎం జిల్లా కార్యదర్శి లోకనాథం

2019-20 సంత్సరానికి పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన ఓట్ ఆన్ బడ్జెట్ రాష్ట్ర ప్రజలకు తీవ్ర నిరాశ మిగిల్చింది. ఈ బడ్జెట్‌లో వూకదంపుడు ప్రసంగమే తప్ప ఆంధ్రప్రదేశ్ ఊసేలేదు. ఆంధ్ర ప్రదేశ్ విభజన హామీలకు ఒక్క పైసా కూడా కేటాయించలేదు. ప్రత్యేక రైల్వే జోన్ గురించి ఒక్క మాట కూడ మాట్లాడకుండా ఉత్తరాంధ్ర ప్రజల ఆశలపై నీళ్ళు జల్లింది. వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు నిధులు కేటాయింపులు లేవు. ఈ బడ్జెట్ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసింది. మరోసారి మోడీ ప్రభుత్వం తెలుగు ప్రజలకు ద్రోహం చేసింది. కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని చంద్రబాబు ఎన్నికల ముందు విశాఖను ప్రత్యేక రైల్వేజోన్ చేస్తామని హామీనిచ్చారు. కేంద్ర, రాష్ట్రంలో అధికారంలోకి నాలుగేళ్ళు అవుతున్నా నేటికీ రైల్వేజోన్ ప్రకటించకపోవడం అన్యాయం. విశాఖ పార్లమెంట్ సభ్యులు కె.హరిబాబు, అధికార పార్టీ ఎం.ఎల్.ఎలు ఆశలు కల్పించారు. కాని ఈరోజు ఆర్థికశాఖా మంత్రి ప్రసంగంలో రైల్వేజోన్ ప్రస్తావనే లేదంటే విశాఖ ప్రజలను మరోసారి మోసం చేయడమే.దేశంలో తీవ్రమౌతున్న వ్యవసాయ సంక్షోభాన్ని నివారించే చర్యలు ప్రతిపాదించలేదు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని ప్రకటించినా దేశంలోని రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర దక్కలేదు. దేశవ్యాప్తంగా రైతుల రుణమాఫీ కోసం డిమాండ్ చేస్తున్నారు. వారి ఘోషను పట్టించుకో వడంలేదు. ధరల నియంత్రణ చేశామని, అవినీ తిని అరిక ట్టామని ప్రకటించడం హాస్యాస్పదం. నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలకు అడ్డులేకుండా పోయింది. పెట్రోల్, డీజిల్ ధరలు విపరీతంగా పెరిగాయి. జీఎస్‌టి పేరుతో అన్ని రకాల వస్తువులు, సేవల ధరలు పెరిగాయి. నోట్లు రద్దుతో ఆర్థిక వ్యవస్థనే దెబ్బతీసి మోడీ ఇప్పుడు అవాస్తవాలతో వా టిని కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తోంది. మొత్తంగా బడ్జెట్ చూస్తే చెప్పేది ఎక్కువ చేసింది తక్కువ. ఈ బడ్జెట్ ధనిక వర్గా లకు మరింత లాభం చేకూర్చేదిగాను, పేదలను మరింత పీల్చి పిప్పు చేసేదిగాను ఉంది. బడ్జెట్ ఉపన్యాసం అంతా అబ ద్దాలుగానే వుంది. ఎన్నికల యావ తప్ప ప్రజలధ్యాస లేదు.



బడ్జెట్ బీఎంఎస్ స్వాగతిస్తుంది

మళ్ళా జగదీశ్వరరావు

పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్ భారతీయ మాజ్దూర్ సంఘ్ స్వాగతి స్తుందని భారతీయ మజ్దూర్ సంఘ్ జాతీయ ఉపాధ్య క్షుడు మళ్ళా జగదీశ్వరరావు తెలిపారు. మొదటి సారిగా కేంద్ర ప్రభుత్వం జీడీపీలో 50శాతం 42కోట్ల మంది వున్న అసంఘటిత కార్మికుల వలనే వస్తుందని అంగీకరించారు. అసంఘటిత కార్మికులకు నెలకు రూ.3వేలు పెన్షన్‌ను బిఎమ్ఎస్ స్వాగతిస్తూంది. అయితే, ఈపీఎస్-95 పెన్షనర్‌కి కూడా కనీస పెన్షన్ పెంచాలని బిఎమ్ఎస్ కోరుతుంది. ఆదయపుపన్ను మినహాయింపుని 5లక్షలకు పెంచడం బిఎమ్ఎస్ స్వాగతిస్తుంది. అలాగే రైతులకు సంవత్సరానికి రూ.60వేలు నగదు సహాయం చేయడాన్ని బిఎమ్ఎస్ స్వాగతిస్తుంది. అలాగే దేశంలో వున్న లక్షలాది మంది మత్స్యకారులు సంక్షేమం కొరకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయడాన్ని బిఎమ్ఎస్ స్వాగతిస్తుంది. మొత్తం మీద ఈ బడ్జెట్ కార్మికులకు, మధ్యతరగతి, రైతులకు, అసంఘటిత కార్మికులకు మేలు చేసేటటువంటిదిగా ఉందని బిఎమ్ఎస్ భావిస్తోంది.
స్వాగతిస్తున్నది.

ఓట్లకు గాలం వేసే మోడీ బడ్జెట్


సీపీఎం నగర కార్యదర్శి గంగారావు



పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ విస్తారంగా ఉన్న, రైతాంగం, మధ్య తరగతి ఉద్యోగులు, అసంఘటిత రంగ కార్మికులు తదితర సెక్షన్ల ఓట్లకు గాలం వేసేలా ఉంది. మోడీ ప్రభుత్వం చివరి బడ్జెట్లోనైనా ఆంధ్రాకి ప్రత్యేక హెూదా, విశాఖరైల్వే జోన్, విశాఖ మెట్రో రైలుకు నిధులు, ఉత్తరాంధ్రాకు ప్రత్యేక పేకేజీ వంటి ప్రతిపాదనలు ఉంటాయన కున్న విశాఖ ప్రజలకు తీవ్ర నిరాశ మిగిల్చింది. దేశంలో పెరుగుతున్న నిరుద్యోగ సమస్య తీవ్రతను తగ్గించి యువతీ యువకులకు ఉపాధి కల్పించే ప్రతిపాదనలేవీ లేవు. ప్రజాధనంతో నిర్మించిన ప్రభుత్వరంగ సంస్థల వాటాలను ఈ సంవత్సరం కూడా 90 వేల కోట్ల మేరకు అమ్మడం ద్వారా ప్రభుత్వరంగాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు పూనుకుంది. అసంఘటితరంగ కార్మికులకు 3 వేల రూ॥ పెన్షన్ అంటూ ఆ భారాన్ని తిరిగి కార్మికులపైనే మోపింది. 8 లక్షలలోపు ఆదాయం ఉన్న ఈబిసిలకు రిజర్వేషన్ కల్పించిన ప్రభుత్వం ఇన్‌కంటాక్స్ రిబేట్ మాత్రం 5 లక్షలకే కుదించడం హాస్యాస్పదం. మధ్య తరగతి ఉద్యోగులకు ఇచ్చింది ఇన్‌కం టాక్స్ రిబేట్ తప్ప మినహాయింపు కాదు. ఈ ప్రయోజనం కూడా 5 లక్షల వరకు ఆదాయం ఉన్న వారికి తప్ప మిగిలిన వారికి ఎటువంటి ఉపశమనం లేదన్నారు. రుణమాఫీ, స్వామినాథన్ కమీషన్ సిఫార్సులను అమలుచేయాలని సుమారు ఐదేళ్ళుగా కోరుతున్న రైతాంగానికి బడ్జెట్‌లో బిచ్చ మేసినట్లు సంవత్సరానికి 6 వేలు ఇచ్చి అవమానపర్చింది. అధిక ధరలు, నోట్ల రద్దు, జిఎస్టి వంటి వాటి ద్వారా గత నాలుగేళ్లుగా ప్రజల్ని కష్టాల పాలు చేసిన మోడీ ప్రభుత్వం, ఈ రాయతీల నైనా ప్రకటించాల్సి వచ్చిందంటే రైతాంగం కార్మికులు తదితర సెక్షన్లు చేసిన పోరాటాల ఫలితమే! వాస్తవానికి ఇది ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ కాబట్టి రాబోయే ఎన్నికలలో ప్రజల ఓట్లకు ఎరగా వేయబడిన బడ్జెట్ తప్ప మరోటి కాదు. అది కూడా శబ్దం ఎక్కువ సరుకు తక్కువ!

బడ్జెట్‌లో ఉత్తరాంధ్రకు తీరని ద్రోహం

సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నర్సింగరావు



2019-20 సంత్సరానికి పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌లో విశాఖ కేంద్రంగా రైల్వేజోన్, వెనుకబడిన జిల్లాలకు నిధులు కేటాయింపు, ప్రత్యేకహోదా గురిరించి ఒక్క మాట కూడ మాట్లాడకుండా ఉత్తరాంధ్ర ప్రజలకు మోడీ ప్రభుత్వం ద్రోహం చేసింది. గత నాలుగేళ్ళుగా మోసం చేసినట్లే ఇప్పుడు కూడా మోసం చేసింది. బిజెపి వైఖరి వల్ల ఆంధ్రప్రదేశ్ 10ఏళ్ళు వెనక్కి నెట్టబడింది. మొత్తంగా ఈ బడ్జెట్ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసింది. మోడీ ప్రభుత్వం మరోసారి తెలుగు ప్రజలకు ద్రోహం చేసింది. బిజెపి ప్రభుత్వం గత 5 ఏళ్ళుగా ప్రభుత్వరంగ సంస్థలకు తీరని హాని చేసింది. అసంఘటిత రంగ కార్మికులకు పెన్షన్ ఇస్తామంటూనే వారిపైనే బీమా భారాన్ని మోపింది. దేశవ్యాప్తంగా నూతన పెన్షన్ విధానాన్ని (సిపిఎస్) రద్దు చేయాలని ఉద్యోగులు, ఉపాధ్యాయులు కోరుతున్నా ప్రభుత్వం దాని గురించి చెప్పకపోవడం అన్యాయం. ఏటా 2 కోట్లు ఉద్యోగాలు కల్పిస్తామని ప్రకటించారు. కొత్త ఉద్యోగాలు లేవు సరికదా ఉన్న ఉద్యోగాలకే మోడీ ప్రభుత్వం ఎసరు పెట్టింది. నోట్లురద్దు వల్ల దాదాపు కోటి 10 లక్షల మంది ఉద్యోగాలను కోల్పోయారు. . ప్రస్తుతం 6.1శాతానికి నిరుద్యోగం పెరిగింది. నిరుద్యోగ సమస్య పరిష్కారానికి చర్యలు శూన్యం. నిరుద్యోగ సమాచారం లేకుండా మోడీ పాలన సాగుతోంది. మొత్తం బడ్జెట్ ఎన్నికల వాగ్దానాలతో లబ్ధిపొందాలని చూసింది తప్పా మౌలిక సమస్యలు పరిష్కారం కోసం చర్యలు లేవు.

సంచలన వార్తా పత్రిక
లీడర్
విశాఖపట్నం
ఆదివారం 3-2-2019

ముగ్గురిపై చిరుత పంజా



పంజాబ్: పంజాబ్‌లోని జలంధర్‌లో ఓ చిరుత హడలెత్తించింది. అటవీ ప్రాంతం నుంచి వచ్చిన ఇది గురువారం లంబా పిండ్లోని ఓ ఇం ట్లోకి ప్రవేశించింది. దీంతో ప్రాణాలు అరచేత పట్టుకుని అందరూ పరుగులు తీశారు. ఇళ్లపై నుంచి దూకుతూ అక్కడు న్నవారిపై చిరుత పంజా విసిరి ముగ్గురిని గాయపరిచింది. ఓ గదిలోకి ప్రవేశించిన దాన్ని అట వీ సిబ్బంది పట్టుకున్నారు.

ఎలగెలగా..!!

బాబు చేస్తున్నదేమిటి గల్లా?



ఎన్నికల ముందు ఓటమి భయంతో ప్రధానిమోడీ వరాలు కురిపిస్తు న్నారని ఎంపీ గల్లా జయదేవ్ విమర్శించారు. ఆయనే కాదు, తెలుగుదేశం జనాలు, కాంగ్రెస్ లీడర్లు అదే మాట. వీళ్లంతా గడచిన పక్షం రోజులుగా చంద్రబాబు చేస్తున్నవి అన్నీ గమనించారో లేదో? నాలుగేళ్లపాటు బాబు ఎలా పాలిస్తూ వస్తున్నారో అందరికీ తెలిసిందే. ఇప్పుడు వున్నట్లుండి ఫిం ఛన్ డబుల్ చేసారు. నిరుద్యోగుల భృతి పెంచేసారు. మహిళలకు ఏకంగా పదివేలు ఖాతాల్లో వేసేస్తున్నారు. గత ఏడాది స్కూలు ఆడపిల్లలకు సైకిళ్లు ఇవ్వనేలేదు. ఈ ఏడాది ఇప్పటికిప్పుడు ఇచ్చే ఏర్పాట్లు చేస్తున్నారు. అన్న క్యాంటీన్ కూడా ఎన్నికల ముందే గుర్తుకు వచ్చింది. ఇక ఉద్యోగుల సమస్యలు కూడా ఇప్పటి వరకు గుర్తులేవు ఫింఛనుదారుల డిఆర్ సవరిం చి మే నుంచి ఇస్తామని జీవో ఇచ్చారు. ఇవన్నీ ఏమిటి? ఎన్నికల తాయిలాలు కాదా?


మోడీపై జగన్ ఫైర్



మోడీ.. జగన్ కుమ్మక్కయ్యారు. నిత్యం తెలుగు తమ్ముళ్ల నోట వినిపించే మాట ఇది. అందుకు సాక్ష్యంగా.. చూశారా జగన్ ఇప్పటివరకూ ప్రధాని మోడీని ఉద్దేశించి ఒక్క విమర్శ చేయలేదు? నిజంగా ఆయన మోడీకి సాను కూలం కాకుంటే ఇప్పటికి తీవ్ర వ్యాఖ్యలు చేసే వారు కదా? అంటూ టన్నుల టన్నులుగా ఉన్న తమ తెలివిని బయటపెట్టే పని చేస్తుంటారు ఏపీ అధికారపక్ష నేతలు. తాజాగా మోడీ సర్కారు ప్రవేశ పెట్టిన బడ్జెట్ పై జగన్ స్పందన చూసినప్పుడు.. ఆయనకు.. ప్రధానికి మధ్య లాలూచీ ఉందా? లేదా? అన్న విషయం ఇట్టే అర్థమైపోతుంది. ప్రధాని మోడీని ఉద్దేశించి జగన్ ఫైర్ కావటమే కాదు.. ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇంతకీ మోడీ సర్కారు ప్రవేశ పెట్టిన బడ్జెట్ పై ఏపీ విపక్ష నేత వైఎస్సార్ కాంగ్రెస్ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్పందిస్తూ.. నాలుగు నెలలకు ప్రవేశపెట్టే బడ్జెట్ లో వరా లు.. పథకాల్ని ప్రకటించటాన్ని ప్రలోభం పెట్టే ప్రయత్నం చేసినట్లేనని చెప్పారు. మోడీ సర్కారు తీరు చూస్తే ప్రజల్ని మోసం చేసినట్లేనని వ్యాఖ్యానించారు.

వోటు ఆన్ అకౌంట్ బడ్జెట్ అంటున్న మీడియో!!!

"పేదలు రైతులు శ్రామికులు పింఛన్దారులకు లబ్ధి చేకూర్చేలా బడ్జెట్ రూపొందించామని కేంద్రం సగర్వంగా చాటుకుంటోంది. తాత్కాలికంగా ఒనగూడే ప్రయోజనాలు, జీవన పోరాటంలో డస్సిపోతున్న వర్గాల స్థితిగతుల్ని శాశ్వతంగా మార్చలేవు. దేశార్థికానికి వెన్నెముక అయిన గ్రామీణ భారత ముఖచిత్రాన్నీ తేటపరచలేవు. 'ప్రధానమంత్రి శ్రమ్ యోగీ మాన్ధన్' పేరిట నెలనెలా వంద రూపాయలు కడితే అరవై ఏళ్ల వయసు వచ్చాక నెలకు మూడు వేల రూపాయల పింఛను అందిస్తామనడం- అసంఘటిత రంగాన నిజంగా ఎన్ని జీవితాల్ని నిలబెడుతుంది? సేద్యరంగాన, పల్లెపట్టుల్లో నెలకొన్న నైరాశ్యాన్ని తరిమికొట్టాలి.." ఇది ఈనాడు సంపాదకీయంలోని ఓ పార్ట్.




ఓటాన్ అకౌంట్. అంటే పూర్తి స్థాయి బడ్జెట్ గాకుండా కొత్త ప్రభుత్వం ఏర్పడేలోపు వ్యయానికీ, కేటాయింపులకూ ఢీకా లేకుండా ప్రవేశపెట్టే ఓ తాత్కాలిక బడ్జెట్... మళ్లీ కొత్త ప్రభుత్వం పూర్తి బడ్జెట్ ప్రవేశపెట్టి అనుమతి పొందుతుంది. ఇదీ ఓటాన్ అకౌంట్ అంటే...! కానీ మోడీ ప్రవేశపెట్టింది వోటు ఆన్ అకౌంట్... అనగా వోట్ల కోసం ఉద్దేశించిన పూర్తి స్థాయి బడ్జెట్.. రాట్, ఇది దుస్సంప్రదాయం అని తేల్చిపారేసింది సాక్షి... అనగా వైసీపీ..! ఉద్యోగులకో, కర్షకులకో నాలుగు వరాలు 'ఏదో ఓ బడ్జెట్'లో (దాని పేరు ఏదయితేనేం..?) ప్రకటిస్తే సాక్షికి, వైసీపీకి వచ్చిన బ నష్టమేమిటట..? నో, వీల్లేదు అని చెబుతున్నారా..? ఎస్. ఈబడ్జెట్ వోట్ల వేట తాపత్రయమే. సందేహం లేదు. కానీ కేంద్రంలో అధికారంలో ఉన్నదీ ఓ రాజకీయ పార్టీయే... వాళ్లు చేసేదీ రాజకీయమే... కేసీయార్ భాషలో చెప్పాలంటే హస్తినను ఏలేది అహోబిలం మఠం ఏమీ కాదు...! పైగా ఎవరో ఒకరు మొదలుపెట్టకపోతే కొత్త సంప్రదాయం ఎలా ప్రారంభం అవుతుంది..? ఇది దుస్సంప్రదాయం అని ఎలా తేల్చేస్తారు..? బీజేపీతో అంటకాగినట్టు బయటికి కనిపించకూడదు కాబట్టి ఏవో ఇలాంటి పడికట్టు. ఢిల్ల పదాలతో నామ్కేవాస్తే విమర్శ, కేంద్రాన్ని, మోడీని తమ లపాకులతో కొట్టినట్టు..!మా చంద్రబాబుకు నచ్చకపోతే ఎదుటోడు మోడీ గానీ, ట్రంపు గానీ, పుతిన్ గానీ... జాతి ద్రోహులు అవుతారు. విశ్వ ద్రోహులు అవుతారు... దటీజ్ ఈనాడు, ఆంధ్ర జ్యోతి స్టయిల్.. తిరుగు లేదు.. జస్ట్, చంద్రబాబు కళ్లద్దాలను పెట్టుకుని ప్రపంచాన్ని చూడ టమే.. ఇక్కడా అదే. . అయ్యా..

ఇదే చంద్రబాబు చేసింది ఏమిటి..? నిరుద్యోగ భృతిని పెంచేయడం, పెన్షన్లను పెంచేయడం, పసుపు-కుంకుమ పంచేయ డం వంటి తాజా చర్యలన్నీ ఏ కోవలోకి వస్తాయి..? మరి ఆ వార్తలు రాసినప్పుడేమో అవి వరాలజల్లుల్లా, జాతిని ఉద్ధరించేవిగా కనిపించాయా మీకు..? ఇప్పు డేమో తాత్కాలిక ప్రయోజనాలు ఎవరి జీవన స్థితిగతు లను శాశ్వతంగా మార్చవు అనే చేదునిజం గుర్తొ చ్చిందా మీకు..? ఏదైనా విశేష సందర్భం వచ్చినప్పుడు ఈనాడు ప్రత్యేక పేజీల్లో కొంత ప్రొఫెషనలిజం కనిపిస్తూ ఉంటుంది. ఈ బడ్జెట్ కవరేజీలో మాత్రం ఫ్లాప్.. ప్రత్యేక పేజీలన్నీ రంగు, రుచి, వాసన లేకుండా పోయాయి. ఇక ఆంధ్రజ్యోతికి ..పేరుకు అది తాత్కాలిక బడ్జెట్...కానీ నిజానికది ఓట్ల అకౌంట్‌పూర్తి స్థాయి బడ్జెట్ కాదన్నారు....కానీ అందులో పన్ను రాయితీలు, పథకాలుపేరుకు ఐటీ రాయితీ 5 లక్షలకు పెంపు...కానీ ఎగువ మధ్యతరగతికి వర్తిం చదువ్యవసాయానికి రూ.6 వేల వార్షిక సాయం ...కానీ ఒక ఎకరానికి కాదు, ఒక రైతుకుఅసంఘటిత కార్మికులకు నెలకు 3 వేల పెన్షన్...కానీ ప్రభుత్వ కేటాయింపు నామమాత్రమే.... ఇలా రాసుకుంటూ పోయింది. పూర్తి స్థాయి బడ్జెట్ కాదు సరే, అయితే పన్ను రాయితీలు, పథకాలు.... ఇలా రాసుకుంటూ పోయింది... పూర్తి స్థాయి బడ్జెట్ కాదు సరే, అయితే పన్ను రాయితీలు, పథకాలు ప్రకటించకూడదా..? లేదా అది మోడీకి వోట్లు తెచ్చిపెడుతుందేమో, మా చంద్రబాబుకు అది నష్టం చేస్తుందేమో అనే ఆవేదన, ఆక్రోశం తప్ప ఏముంది ఇందులో? పైగా ఐటీ మినహాయింపులు ఉద్యోగుల్ని ఉసూరుమనిపించిందట... లబోదిబోమన్నారు. దాదాపు ప్రతి తెలుగు పత్రిక అదే.. వాళ్లు ధరించిన రాజకీయ కళ్లజోళ్ల నుంచే బడ్జెట్ ను చూశాయి. నమస్తే తెలంగాణ బడ్జెట్ కవరేజీ మరింత పేలవంగా ఉంది. జస్ట్, మా కేసీయార్ ను మోడీ కాపీ కొట్టాడు అంటూ ఏదో ఓ ఫాల్స్ ప్రిస్టేజీ కోసం కూడా ప్రయత్నించింది. రైతులకు నేరుగా సాయం అనేది ఓ వినూత్నమైన ఆలోచన ఏమీ కాదు. అది జగన్ నవరత్నాల్లోనూ ఉన్నదే. కాకపోతే అమల్లోకి తెచ్చిన క్రెడిట్ మాత్రం కేసీయార్.. సో, వాట్.. వోట్ల వేటకు బాగా పనికొస్తుందీ అనుకున్నాడు కాబట్టే మోడీ దాన్ని జాతీయ వ్యాప్తం చేశాడు... మోడీ ఓ ఎన్నికల బడ్జెట్ ప్రవేశపెట్టబోతున్నాడు అని తెలిసి, దానికి బాగా పాజిటివ్ ప్రచారం వస్తుందేమోననీ సందేహించి, దానికి అమిత ప్రచారం రాకుండా చేయటానికి, డైవర్షన్ స్కీంలో భాగంగా, అత్యంత చాకచక్యంగా నల్ల దుస్తులతో ఓ ప్రహసనం నడిపించింది యెల్లో బ్యాచ్... ఇంకేముందీ, సేమ్ ఆ స్కీముకు తగ్గట్టే కేంద్ర బడ్జెట్ కవరేజీకి దీటుగా, ఆ ప్రయారిటీకి దీటుగా 'బాబు నల్ల దుస్తుల నయా నిరసన ప్రహసనానికీ' కవరేజీ ఇచ్చి 'ఆపరేషన్ డైవర్షన్'కు డప్పులు కొట్టాయి ఈనాడు, ఆంధ్రజ్యోతి. కొన్ని టీవీ చానెళ్లు..!

ఏపీ బంద్ అట్టర్ ఫ్లాప్..

బాబులో మళ్లీ భయం



సమస్యల పరిష్కారం కోసం ప్రతిపక్షాలు ధర్నాలు, బంద్ లు చేయడం చూస్తుంటాం. కానీ అధికారంలో ఉన్నవారే ధర్నాలకు దిగడం, నిరసనల పేరుతో నానాయాగీ చేయడం ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ నుంచే ఎవ్వైనా నేర్చుకోవాలి. చంద్రబాబు కూడా అదేబాట పట్టారు. అధికారంలో ఉండీ ఏపీ బంద్ లో భాగస్వామి అయి పరువు పోగొట్టుకున్నారు.బంద్ ప్రభావం రాష్ట్రంలో ఎక్కడా కనిపించలేదు. ప్రధాన ప్రతిపక్షం వైసీపీ సహా బీజేపీ, జనసేన ఈ బంద్ కి దూరంగా ఉన్నాయి. టీడీపీ నేతలు వస్తున్నా రనే వంకతో అఖిలపక్షానికి డుమ్మాకొట్టిన వామపక్షాలు మాత్రం తగుదు నమ్మా అంటూ బంద్ లో పాల్గొన్నాయి. టీడీపీ నేతల సరసన పచ్చ జండా లతో కలసి ఎర్రజండాలు కూడా నిరసనకు దిగాయి. సుభిక్షంగా ఉన్న రాష్ట్రాన్ని విభజించి, ప్రత్యేకహోదా లేకపోతే ఏపీ ప్రజలకు బతుకే లేదన్నంత దీనస్థితికి దిగజార్చిన కాంగ్రెస్ నేతలు కూడా నిస్సిగ్గుగా బంద్ లో పాల్గొన్నారు. ప్రతిపక్షం బంద్ చేస్తే ఉదయాన్నే ఫస్ట్ బస్ కూడా రోడ్డెక్కకుండా డిపోల ముందే అడ్డం కూర్చుంటారు నేతలు, కార్యకర్తలు. ఇది అధికార పక్షం చేపట్టిన బంద్ కదా.. అందుకే తీరిగ్గా టిఫిన్లు చేసి, టీలు తాగి రోడ్డెక్కారు. ప్రత్యేకహోదా జేఏసీ మళ్లీ జూలు విదిల్చి అపర మేథావి చలసాని నేతృత్వంలో ధర్నాకు దిగింది. విద్యార్థులను కూడా రెచ్చగొట్టి రోడ్లపైకి తీసుకొచ్చారు.అంతాకలసి ఉదయం 11 గంటలకు రోడ్లపైకి వచ్చి ప్రత్యేకహోదా ఆంధ్రుల హక్కు అంటూ నినదించారు. హోదా వద్దు, ప్యాకేజీయే ముద్దు అన్నవారంతా ఇప్పుడు హోదా కావాల్సిందేంటూ మొత్తుకున్నారు. జనం మాత్రం ఈ విచిత్రం చూసి నవ్వుకున్నారు.

స్పందించిన హృదయం..

అగ్నిప్రమాదంలో గాయపడిన ప్రవీణకు డాక్టర్ రఘు చేయూత



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: రెక్కాడితేగానీ డొక్కాడని కుటుంబం వారిది... కాయకష్టం చేసుకొని వారి కూతురిని చదివిస్తున్నారు... పాపం ఆ చిన్నారిని కొవ్వొత్తు రూపంలో దురదృష్టం వసొత్తు కొవ్వొత్తు డ్రెస్సుకి అంటుకొని ఒళ్లంతా కాలిపోయింది.. గత మూడు నెలలుగా కేజిహెచ్ లోని బర్న్ వార్డులో చికిత్స పొందుతోంది...విషయం ఆనోటా ఈ నోటా ఉత్తర నియోజకర్గంలోని జనసేన నాయకులు డాక్టర్ రఘు దృష్టికి వెళ్లింది... ఆపదలో ఉన్నవారికి చేయూనందించే ఆయన అనుకున్నదే తడ వుగా ఆ చిన్నారిని చూసి, చలించిపోయిన ఆయన తక్షణ సహాయం నిమి త్తం రూ.5వేలు ఆర్థిక సహాయం చేయడంతో పాటు, కావాల్సిన రక్తాన్ని కూడా తనే అందిస్తానని హామీ ఇచ్చారు. మురళీ నగర్ ప్రాంతానికి చెందిన ఎస్.సన్యాసిరాజు, సరళ దంపతులకు ప్రవీణ(10) అనే అమ్మాయి సంతానం. మూడు నెలల క్రితం ఇంట్లో కొవ్వొత్తు వెలిగిస్తుండగా అది కాస్త శరీరంపై పడి శరీరం మొత్తం కాలిపోయింది. జనసేన నాయకులు చేసిన ఈ సహాయం పలువురిని ఆలోచింప జేసింది. కార్యక్రమంలో జన సైనికులు ఎల్లాజీ, రమేష్, గణేష్, బాబూరావు, కాళ్ల సాయి, శ్రీను, రాము, అమర్, సుబ్బారావు,పాల్గొన్నారు.

అమెరికాలో భారతీయులు అరెస్టు

విద్యార్థుల కోసం హాట్‌లైన్ తెరిచిన భారత ఎంబసీ

వాషింగ్టన్: అమెరికాలో నకిలీ విద్యార్థి వీసా రాకెట్ కలకలం సృష్టించింది. విద్యార్థి వీసా ముసుగులో వందల మంది విదేశీయులకు అమెరికాలో అక్రమంగా నివసించేందుకు, ఉద్యోగం చేసుకునేందుకు వీలు కల్పించిన 8 మంది దళారులను ఇక్కడి ఇమ్మిగ్రేషన్ అధికారులు అరెస్టు చేశారు. నకిలీ విద్యార్థి వీసాలతో అక్రమంగా తమ దేశంలో ఉంటున్న 130 మంది విదేశీయులను కూడా అదుపులోకి తీసుకున్నారు. కాగా.. వీరిలో 129 మంది భారతీయులేనని అధికారులు తాజాగా వెల్లడించారు. మరోవైపు అరెస్టయిన విద్యార్థులకు సాయం చేసేందుకు అమెరికాలోని భారత ఎంబసీ 24 గంటల పాటు పనిచేసే హాట్‌లైన్‌ను తెరిచింది. విద్యార్థులు, వాటి కుటుంబసభ్యులకు నిరంతరం అందుబాటులో ఉండేందుకు ఓ నోడల్ అధికారిని కూడా నియమించింది. టెక్సాస్‌లోని డిటెన్షన్ సెంటర్‌లో ఉన్న భారత విద్యార్థులను అక్కడి భారత కాన్సులేట్ అధికారులు కలిశారు. విద్యార్థులకు అన్ని విధాల సాయం చేస్తామని హామీ ఇచ్చారు.ఇదిలా ఉండగా.. అండర్‌కవర్ ఆపరేషన్‌లో భాగంగా అధికారులు ప్రారంభించిన ఫార్మింగ్‌టన్ యూనివర్శిటీ నకిలీదని విద్యార్థులకు తెలియదని ఇమ్మిగ్రేషన్ అటార్నీ అధికారులు చెబుతున్నారు. ఈ వ్యవహారంలో ఫెడరల్ అధికారుల తీరును తప్పుబట్టారు. అమెరికాలో కొన్ని యూనివర్శిటీలు తొలి రోజునుంచే కరిక్యులర్ ప్రాక్టికల్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ నిర్వహిస్తాయని, ఇది కూడా అలాంటిదేనని భావించి విద్యార్థులు చేరినట్లు తమకు తెలిసిందని అట్లాంటా అటార్నీ మైఖేల్ సోఫో తెలిపారు.

విజ్ఞాన్‌లో యువతరంగ్ పోస్టర్ ఆవిష్కరణ



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: విజ్ఞాన్స్ యువ తరంగ్ 2కె19 పోస్టర్ మరియు వెబ్ సైట్ స్థానిక దువ్వాడలోని విజ్ఞాన్ గ్రూప్ అఫ్ ఇంజనీరింగ్ ఇన్స్టిట్యూట్స్ సంయుక్తంగా నిర్వహించే యువ తరంగ్ 2కె19 పోస్టర్, వెబ్ సైట్ శుక్రవారం సినీ కథానాయ కుడు అక్కినేని అఖిల్, కథానాయిక నిధి అగర్వాల్ విజ్ఞాన్ సంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య చేతుల మీదుగా విడుదల చేసారు. కళాశాల ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమానికి మిస్టర్ మజ్ను సినిమా యూనిట్, డైరెక్టర్ వెంకీ అట్లూరి, నిర్మాత బి వి ఎస్ ఎన్ ప్రసాద హాజరయ్యారు. ఈ సందర్భంగా అఖిల్ మాట్లాడుతూ యూత్ ఫెస్ట్ లు చాల ఉత్సాహాన్ని నింపుతాయని దానితోపాటు కార్యక్రమ నిర్వహణ నైపుణ్యాన్ని పొంద వచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల రెక్టర్ వి మధుసూధన్ రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ బి.అరుంధతి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.మధుసూధనరావు, డీన్స్, వివిధ విభాగాధిపతులు, సిబ్బంది, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ఆపడం సాధ్యం కాదు

తన సన్నిహితుడు అమర్ సింగ్ విషయంలో స్పందించారు జయప్రద. తామిద్దరి బంధం గురించి చాలా మంది చాలా రకాలుగా అనుకుంటూ ఉంటారని జయ అన్నారు. వారిని ఆపడం సాధ్యం కాదు అని.. ఆఖరికి అమర్ కు తను రాఖీ కట్టినా తప్పుగా మాట్లాడే వాళ్లను ఆపతరం కాదని జయప్రద వ్యాఖ్యానించారు. అమర్ సింగ్ తనకు గాడ్ ఫాదర్ అని ఈ వెటరన్ నటీమణి అన్నారు. తను జీవితంలో చాలా ఇబ్బందికరమైన పరిస్థితులను ఎదుర్కొన్నప్పుడు అమర్ తనకు అండగా నిలిచారని జయప్రద అన్నారు. సమాజ్ వాదీ పార్టీ నేత ఆజాం ఖాన్ నుంచి తను తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొన్నట్టుగా ఆమె వివరించారు. తనపై యాసిడ్ పోస్తామని కూడా ఆజాం ఖాన్ హెచ్చరించాడని జయప్రద అన్నారు.

పబ్జిని నిషేధించండి

11ఏళ్ల విద్యార్థి హైకోర్టుకు



ముంబయి: ఆన్‌లైన్ గేమ్ పబ్జిపై నిషేధం విధించాలని కోరుతూ 11ఏళ్ల విద్యార్థి బాంబే హైకోర్టును ఆశ్రయించాడు. అంతకుముందు ఈ విషయంపై మహారాష్ట్ర ప్రభుత్వానికి, కేంద్రమంత్రి రవిశంకర్ ప్రసాద్‌కు లేఖ రాసిన ఆ విద్యార్థి.. హైకోర్టులో పిటి షన్ దాఖలు చేశాడు. అహద్ నిజాం అనే విద్యార్థి తన కుటుంబంతో కలిసి ముంబయిలోని బంద్రాలో నివాస ముంటున్నాడు. పబ్జి కారణంగా అనేక మంది విద్యా ర్థులు హింసకు ప్రేరేపితులవుతున్నారని, దీన్ని వెంటనే నిషేధించాలని కోరుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వానికి, కేంద్రమంత్రికి లేఖ రాశాడు. తాజాగా తన తల్లితో కలిసి బాంబే హైకోర్టులో పిటిషన్ వేశాడు. అంతేగాక ఆన్‌లైన్‌లో ఇలాంటి హింసను ప్రేరేపించే కంటెంట్‌ను పరిశీలించడానికి ఓ ఆన్‌లైన్ ఎథిక్స్ రివ్యూ కమిటీని ఏర్పాటు చేసేలా కేంద్రప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలని అహద్ తన పిటిషన్‌లో పేర్కొన్నాడు. అంతకుముందు జమ్ము కశ్మీర్ విద్యార్థి యూని యన్ కూడా ఈ గేమ్‌పై నిషేధం విధించాలని ఆ రాష్ట్ర గవర్నర్ సత్యపాల్ మాలిక్‌ను కోరింది. పబ్జి వల్ల విద్యా ర్థులు చదువు పట్ల శ్రద్ధ పెట్టట్లేదని, తద్వారా పరీక్షల్లో ఫెయిల్ అవుతున్నారని విద్యార్థి యూనియన్ పేర్కొంది. కాగా.. ఇటీవలే గుజరాత్ ప్రభుత్వం దీనిపై ఆంక్షలు విధించింది.

జనసేన మహిళా అధ్యక్షురాలిగా రేఖ



అమరావతి : జనసేన మహిళా విభాగాల సారథులను పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ శుక్రవారం నియమించారు. జనసేన 'వీర మహిళ' విభాగం అధ్యక్షురాలిగా సీఏ ఆఖరి సంవత్సరం చదువుతున్న రేఖ జవ్వాజికి బాధ్యతలు అప్పగించారు. ఈ కమిటీలో నలుగురు ఉపాధ్యక్షులున్నారు. కనుమూరి కవిత సింధూరి (భీమవరం), షేక్ జరీనా (నరసరావుపేట), నూతాటి ప్రియా సౌజన్య (రాజమహేంద్రి), జి. శ్రీవాణి (హైదరాబాద్) నియమితులయ్యారు. అదేవిధంగా పార్లమెంటరీ నియోజకవర్గాల వారీగా వీరమహిళ కన్వీనర్లు, కో కన్వీనర్లు, కోఆర్డినేటర్లను కూడా నియమించారు. పార్టీ పొలిటికల్ అఫైర్స్ కమిటీలో సుజాత పాండాను నియమించారు. పాలసీ వింగ్ చైర్మన్గా కంబాల యామినీ జ్యోత్స్నను నియమించారు. పార్లమెంటరీ ఎగ్జిక్యూటివ్ కమిటీలు, వర్కింగ్ కమిటీల్లోనూ మహిళకు చోటు కల్పించారు.

పార్టీ ప్రచార విభాగం చైర్మన్గా బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పెద్దిశెట్టి ఉషశ్రీని నియమించారు. పార్టీ ఐడియాలజీ వింగ్, సోషల్ మీడియా విభాగా లూ ఏర్పాటయ్యాయి. వీటితోపాటు ప్రెసిడెంట్ జనరల్ అడ్మినిస్ట్రేషన్ డివిజన్ను ఏర్పాటు చేశా రు. అదేవిధంగా ప్రజా ప్రయోగ కౌన్సిళ్లు, కమిటీలను ఏర్పాటు చేశారు. ఇప్పుడు తొలివి డతగా 22 మహిళా విభాగాలకు చోటు కల్పిం చారు. పార్టీ కోసం పనిచేసి మద్దతుగా నిలిచే వారికి సముచిత స్థానం ఇవ్వాలని నిర్ణయిం చామని పవన్ వెల్లడించారు.

వివిధ పరీక్షల తేదీలను సవరించిన ఏపీపీఎస్సీ

అమరావతి: *గత సంవత్సరం జారీ చేసిన నాలుగు నోటిఫికేషన్లకు సంబంధించిన పరీక్షల తేదీలను ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సవరించింది. దీనిలో ప్రధానమైన గ్రూప్-1 సర్వీసెస్ స్క్రీనింగ్ టెస్ట్ తేదీని 21 రోజుల పాటు పొడిగించింది. అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పోస్టులకు మెయిన్స్ తేదీలను, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎండోమెంట్స్ పోస్టులకు స్క్రీనింగ్ టెస్టుతో పాటు మెయిన్స్ తేదీలను కూడా రీషెడ్యూల్ చేసింది. పరీక్షలకు సిద్ధమయ్యేందుకు సమయం చాలదన్న అభ్యర్థుల విజ్ఞప్తితో ఏపీపీఎస్సీ ఈ నిర్ణయం తీసుకుంది.*

'గాంధీ'కి గిన్నిస్ బుక్ వరల్డ్ గుర్తింపు



గాంధీఆసుపత్రి: *గాంధీ ఆసుపత్రికి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ గుర్తింపు లభించింది. గంట వ్యవధిలో వెయ్యి మందికి బీపీ చూసినందుకు ఈ గుర్తింపును బహూకరించినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రావణ్కుమార్ శుక్రవారం వెల్లడించారు. తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు గంట వ్యవధిలో ఎంతమందికి రక్తపోటు (బీపీ) పరిశీలించగలరనే విషయమై పోటీలు నిర్వహించారన్నారు. దేశంలో మొత్తం 37 ఆసుపత్రుల్లో 11,416 మంది రోగులకు రక్తపోటు పరిశీలించారన్నారు. 2018 సెప్టెంబరు 24న గాంధీ ఆసుపత్రిలోని మెడిసిన్ విభాగం వార్డులో గంట వ్యవధిలో 1000 మంది రోగులకు పరిశీలించడం ద్వారా ఈ రికార్డు సాధించామన్నారు. ఇందుకు గిన్నిస్ బుక్ వరల్డ్ ఆఫ్ రికార్డు లభించడం ఆనందదాయకమన్నారు. కార్యక్రమంలో ఆర్ఎంఓలు జయకృష్ణ, శేషాద్రి, జనరల్ మెడిసిన్ విభాగాధిపతి రాజారావు, వినయ్శేఖర్ పాల్గొన్నారు.*

పసుపురంగు నలుపాయే..

(ప్రత్యేక ప్రతినిధి)

నల్లరంగు షర్ట్ వేసుకొని అసెంబ్లీకి వచ్చి ప్రజల ముందు సింపతీ కొట్టేయాలని చూశారు చంద్రబాబు. కానీ బాబు హైటెక్ ఎత్తుగడను తుస్సుమనిపించారు. బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు. మొన్నటివరకు పార్టీలు మార్చిన చంద్రబాబు, ఇప్పుడు రంగులు కూడా మారుస్తున్నారంటూ అసెంబ్లీలో నవ్వులు పూ యించారు."చాలా తక్కువ సమయంలో రకరకాల రాజకీయాల్ని ఈ రాష్ట్ర ప్రజలు చూస్తున్నారు. కలర్స్ మారుస్తున్నారు. పార్టీలు మారుస్తున్నారు. ఇతర పార్టీల్లో ఉన్న వ్యక్తుల్ని తీసుకొస్తున్నారు. ఏ పార్టీకి వ్యతిరేకంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందో.. అదే పార్టీతో కలిసి కూడా ప్రయాణం చేస్తున్నారు. తెలుగు రాష్ట్ర ప్రజలు నివ్వెరపోతున్నారు." చంద్ర బాబు రంగులు మారుస్తున్న విధానం చూసి రాష్ట్ర ప్రజలు కూడా నివ్వెరబోతున్నారన్నారు విష్ణుకుమార్ రాజు. మొన్నటివరకు యూటర్న్‌లు మాత్రమే చూసిన రాష్ట్ర ప్రజానీకం, ఇప్పుడు రకరకాల రంగుల డ్రెస్సులు కూడా చూస్తోందన్నారు."రకరకాల డ్రామా లు, రకరకాల యూటర్న్‌లు మొన్నటివరకు చూశాం. ఇప్పు డు రకరకాల డ్రెస్సులు కూడా వేస్తున్నారు. పసుపు రంగు అంటే చాలా పవిత్రమైన రంగు అనే విషయం ప్రపంచం మొత్తానికి తెలుసు. అలాంటి పసుపు రంగుకు చంద్ర బాబు అన్యాయం చేశారు. ఎన్టీఆర్ మాటను జవదాటారు."నిరసన చేద్దామని నలుపురంగు వేసుకొ చ్చిన చంద్రబాబు... ఏదో జరిగిపోయిందని ప్రజలకు కలరింగ్ ఇవ్వడం కోసమే ఇదం తా చేస్తు న్నారని ఎద్దేవా చేశారు విష్ణుకు మార్ రాజు. రాష్ట్రా నికి మోడీ ప్రభుత్వం ఎన్ని కోట్ల నిధులిచ్చిందో ఆర్థిక మంత్రిగా యనమలకు బాగా తెలుసని, అందుకే నల్లరంగు షర్ట్ వేసుకోవడానికి ఆయన మనసు ఒప్పుకోలేదని అన్నారు రాజు.



డా.ఖలీలుల్లాషరీఫ్‌కు జాతీయ అవార్డు

భారత సేవా రత్న అవార్డుతో సన్మానం



విజయనగరం : అతనొక వ్యవస్థ...వ్యక్తికి బహువచనంగా మారి సమూహశక్తిగా ఎదిగి తన వెంట ఉన్నవారందరినీ, ప్రేమిస్తూ... తనకు దూరంగా ఉన్నా అనాధలను... అభాగ్యులను ఆదరిస్తూ సేవ చేయడం తన నిత్యకృత్యం. తాను ఎక్కడున్నా తన సేవా కార్యక్రమాలను ఆపకుండా ఆప్యాయత ఆలంబనగా తన వారు ..ఆప్తులు కూడా అదే బాటలో...తన మాటగా నడుస్తుంటారు. అందుకే తాను చేస్తున్న ఈ కృషికి... అవార్డులు వరిస్తాయి. రివార్డులు కాళ్ళకు నమస్కరిస్తాయి. అలా మరలా భారత సేవా రత్న అవార్డు అతనిని వరించింది. హైదరాబాద్ పొట్టి శ్రీరాములు యూనివర్శిటీలో 2019వ సంవత్సరానికి ఉత్తమ ప్రజాహిత కార్యక్రమాల, సేవ కుడిగా జాతీయ స్థాయిలో ఏ.టి.కె. స్వచ్ఛంధ సేవాసంస్థ వ్యవస్థాపకఅధ్యక్షులుడాక్టర్ ఎం.డి. ఖలీలుల్లా షరీఫ్‌ను ఆదిలీలా ఫౌండేషన్ (న్యూఢిల్లీ) వారి ఆధ్వర్యంలో భారత సేవారత్న జాతీయ అవార్డును బహూకరించారు.

ఈ విశిష్ట అవా ర్డును ఢిల్లీకి చెందిన రిటైర్డ్ జడ్జి జస్టిస్ పిఎస్.నారాయణ, హైదరాబాద్‌కు చెందిన ఉన్నత న్యాయస్థాన రిటైర్డ్ జడ్జి జస్టిస్ జి.చంద్రయ్య, ఎన్టీఆర్ విజ్ఞాన ట్రస్ట్ అధ్యక్షురాలు నందమూరి లక్ష్మీపార్వతి, ప్రముఖ సంఖ్యాశాస్త్ర నిపుణులు శ్రీదైవజ్ఞ శర్మ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన డా.ఎం.డి.ఖలీలుల్లా షరీఫ్ విలేఖరులతో మాట్లాడుతూ తన తండ్రి సూఫీ మహాత్మ అతావుల్లా షరీఫ్‌షా ఖాదరీ బాబా (చీమలపాడు) వారి ఆదేశానుసారం ఆకలిగొన్న వారికి అన్నం పెట్టడం...అన్నార్తులను అభాగ్యులను చేరదీసి విద్య, వైద్య, వివాహాది కార్యాలకు తన వంతు సాయం అందించడం గత 30 ఏళ్ళుగా చేస్తున్నామని తెలిపారు. విజయనగరం కేంద్రంగా ఏ.టి.కె. సేవా సంస్థ స్థాపించి మిత్రుల, ఆప్తుల సహకారంతో సామాజిక కార్యక్రమాలను చేపట్టి..టెర్రాకోట్ అనే మట్టి పాత్రల తయారీ కేంద్రం ద్వారా మా వెలుగు వృద్ధాశ్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు.

పలువురు హర్షం

డా.ఖలీలుల్లా షరీఫ్‌కు భారత సేవా రత్న అవార్డు బహుకరణపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. ప్రముఖ రాజకీయ నాయకులు, అనేక మంది పీఠాధిపతులు, అధికార, ప్రజా ప్రతి నిధులు, పలు స్వసచ్ఛంధ సేవా సంస్థల నిర్వా హకులు, దేశవిదేశాల నుంచి చరవాణి ద్వారా అభినందనలు తెలుపుతున్నారు. వారంద రికీ ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఏ.టి.కె.ప్రధాన కార్యదర్శి ఎం.విజయ భాస్కర్ మాట్లాడుతూ డా.ఖలీల్ మాటని శిరోధార్యంగా తీసుకుని సంస్థ సభ్యులు వారి అడుగుజాడల్లో నిరంతరం నడుస్తారని...ఆ నాయకత్వ లక్షణాలు నిలువెత్తు మానవతా మూర్తికి నిదర్శనంగా ఉంటాయని తన అడుగు జాడల్లో నడిచి ఎందరో సేవాకార్యక్రమాలకు పునాదులు వేశారన్నారు. చేయూత ఫౌండేషన్ సంస్థ అధ్యక్షులు ముడిదాపు రాము మాట్లాడుతూ వారితో కలిసి నడిచేందుకు ఎందరో ముందు వరసలో ఉంటారన్నారు. డాక్టర్ అబ్దుల్ కలాం సేవా సంస్థ అధ్యక్షులు అజాద్ మాట్లాడుతూ విశాఖ లో కడా మేం వారి సేవాకార్యక్రమాలకు స్పందించి సన్మానించామని తెలిపారు. డా.అవసరాల శ్రీధర్, సంతోష్, నాగరాజు, సంపత్ ఈశ్వరరాజు, ఖదర్‌బాబు, నాగూర్ మీరా, ఇలా ఎందరో వారికి అభినందనలు తెలిపారు.

దక్షిణాధిపతి జన్మదినం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : దక్షిణ నియోజక వర్గ శాసనసభ్యులు వాసుపల్లి గణేష్‌కుమార్ జన్మదినం సందర్భంగా శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవాసంస్థ ఘనంగా సన్మానింబుచిందని సంస్థ సభ్యులు ఎస్.అప్పారావు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే వాసుపల్లికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ప్రజాదర్బార్ నిర్వహించి సమస్యలు పరిష్కరిస్తూ పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలుస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు దూడ రాజు, సిహెచ్. ముత్యాలు, వి. భానోజీరావు, ఎం. నాగేశ్వరరావు, సిహెచ్. రాజారావు తదితరులు పాల్గొన్నారు.





ఎమ్మెల్యే వాసుపల్లికి ఘన సన్మానం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : తెలుగుదేశం అర్బన్ జిల్లా అధ్యక్షులు, విశాఖ దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వాసుపల్లి గణేష్‌కుమార్ జన్మదిన వేడుకలు శనివారం పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. పలువురు ప్రజా ప్రతినిధులు, అధికార, అనధికార ప్రముఖులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పార్టీ కార్యాలయానికి చేరుకొని వాసుపల్లికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వాసుపల్లి కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ వాసుపల్లి గణేష్‌కుమార్ మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.





శత వసంతాల సంగీత సుస్వర కోట

విజయనగరం సంగీత కళాశాల అరుదైన ఘనత.. 3 నుంచి ఘనంగా కార్యక్రమాలు





విజయనగరం, న్యూస్‌లీడర్ : ఇక్కడి చెట్ల ఆకులు సవ్వడి చేస్తే వీనుల విందైన సంగీతమవుతుంది.అడుగుల సవ్వడి అందెల రవళిగా మారుతుంది. దేనిని తాకినా సరిగమల సంగీతం మనసుని పలకరిస్తుంది. అక్కడ అడుగుపెట్టినవారికి అదో ప్రపంచం. సరిగమలను మధుర గళాలలో ఓలలాడిస్తూ మనసును మైమరపించే రాగాల గని.ఇది దేని గురించో ఇప్పటికే అర్థమయిపోయి ఉంటుంది. కళలకు కాణాచి అయిన విజయనగరంలో సంగీత సారస్వత, సాహిత్యాధి కళలకు నెలవైన ఎందరో మహానుభావులు నడయాడిన నేల.ఆ నేలలో విరబూసిన ఓ వసంతం మహారాజా ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల. ఉత్తరాంధ్ర లోనే కాదు యావత్ దక్షిణ భారతదేశంలోనే పేరెన్నికగన్న గానశాల. గాన గంధర్వుడు ఘంటసాలను తన అక్కున చేర్చుకుని సినీ వినీలాకాశంలో ఒక ధృవతారను చేసిన ఘన చరిత్ర ఉంది. ఒకప్పుడు ఒక పాఠశాలగా ప్రారంభమై దిన దిన ప్రవర్ధమానమై కళాశాలగా అవతరించి







నేటికి వంద సంవత్స రాలు పూర్తి చేసుకుంటున్న విజయనగరం మహారాజా ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాల గూర్చి ఎంత చెప్పినా తక్కువే.

నేపధ్యం ...

విజయనగరం పేరు చెప్పగానే ఎవ్వరికైనా స్మృతి పథంలో మెదిలేది మహారాజా ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల. నాటి విజయనగరం మహారాజులు 64 కళలను పోషించారు. కళాకారులను ప్రోత్సహించారు. సంగీతానికి, సాహిత్యానికి, నృత్యానికి ఎనలేని ప్రాధాన్యత నిచ్చారు. అదిగో అలా దక్షిణ భారతదేశంలోనే మొట్టమొదటి సంగీత కళాశాలగా ఇది అవతరించింది. ప్రస్తుతం సాహితీ,సంగీత ప్రపంచాలను ఏలిన, ఏలుతున్న అతిరధ మహారాజులు ఎందరో ఈ సంగీత కళాశాలలో అభ్యాసన చేసినవారే. విజయనగరం సంస్థానా ధీశుల కృషి ఫలితంగా ఆవిర్భవించిన ఈ సంగీత కళాశాల ఎందరో సంగీత విధ్వాంసు లకు వేదికగా మారింది.ఓ గాన గంధర్వుడు, ఓ గాన కోకిల ఈ కళాశాల మహావృక్షం నుంచి గొంతు సవరించిన వారే.రాష్ట్రంలో 11 సంగీత కళాశాలలు, పాఠశాలలు ఉన్నప్పటికీ, దక్షిణా దిలో మొట్టమొదటిగా వెలసిన సంగీత కళాశా లగా దీనికి గుర్తింపు ఉంది. అజ్జాడ ఆదిభట్ల నారాయణ దాస నేతృత్వంలో ప్రారంభమైన ఈ సంగీత కళాశాల ద్వారం వెంకటస్వామి నాయుడు, నూకచిన సత్యనారాయణ, నేదునూరి కృష్ణమూర్తి, వయోలిన్ సుధాకర్, ఘంటసాల వెంకటేశ్వరరావు, పి.సుశీల, సాలూరు రాజశ్వం౯రావు వంటి విశేష ప్రజ్ఞావం తులను ఆంధ్ర రత్నాలుగా తీర్చి దిద్ది జాతికి అర్పించింది. ఈ కళాశాలలో సంగీత కళానిధి, సంగీత రత్నాకర బిరుదాంకితులు డాక్టర్ ద్వారం వెంకటస్వామి నాయుడు, సంగీత కళా భూషణ ద్వారం నరసింగరావునాయడు, ఆచార్య డొక్కా శ్రీరామ మూర్తి, సంగీత చూడా మణి నేదునూరి కృష్ణ మూర్తి, శ్రీరంగం గోపాల రత్నంలు అధ్యాప కులుగా పనిచేసారు. వీరిలో కొందరు సినీరంగాన్ని ఆశ్రయించి రస హృదయులైన ప్రేక్షకులను రంజిపచేసారు. తమ గానామృ తంతో ఉర్రూతలూగించారు. సంగీత శాస్త్రానికి పరిధి లేదు పరమావధి తప్ప. జనహృదయా లను రస సాగరంలో రాగాల అలలపై ఓలలా డించడమే సంగీతోపాసకుల ప్రధాన ధ్యేయం. రాగాల సమ్మేళనమే సంగీతమ యితే ఆరాగాల నిర్ధారణ నిశీధిలో నక్షత్రాలను లెక్కించడమే అవుతుంది. జనబాహుళ్యానికి పరిచయమైనవి కేవలం 46 రాగాల యితే, సంగీత విద్వాం సులకు ఆలవాల మైనవి 72 రాగాలుగా చెప్ప వచ్చు. విద్వాం సులకు 200 రాగాలను మూర్ఛను లుగా మార్చి గళంలో పలికించ గలరు. అయితే ఏ రాగాలు వెతు క్కోకుండానే భక్తితో తాధ్యాత్మికత పొంది ఓ త్యాగరాజు, ఓ అన్నమయ్య, దీక్షితారులు కృతులను సృష్టించి సంగీతానికి ,సాహిత్యానికి ఉన్న అవినాభావ సంబంధాలను ప్రపంచానికి చాటి చెప్పారు.శతజయంతి జరుపుకుంటున్న ఈ సంగీత కళాశాలను ఒక అంధునికోసం మహారాజులు ప్రారంభించారంటే ఆశ్చర్యం కలగక మానదు. అప్పట్లో రాజస్థానంలో పనిచేసే ఒక చిరుద్యోగి కోసం, అందులోనూ ఒక అంధుని కోసం రాజులు సంగీత కళాశాలను ఏర్పాటు చేసారంటే వారి ఔదార్యం ఏ పాటిదో గ్రహించవచ్చు.

వర్తమానం ...

ఈ ఏడాది ఫిబ్రవరి 5కు సంగీత కళాశాల వంద సంవత్సరాలను పూర్తి చేసుకుంటుంది. ఈసంధర్భంగా ఈ కళాశాల శతజయంతి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందుకు సంగీత కళాశాలను ముస్తాబు చేసారు.ఈనెల 3,4,5 తేదీల్లో సంగీత కళాశాల ప్రాభవాన్ని జన బాహుళ్యానికి మరోసారి తెలియజెప్పే రీతిలో పలు కార్యక్రమాలను ఏర్పాటు చేసారు. సంగీత సారస్వతాన్ని గుర్తించి బీజం వేసిన మహారాజులకు జేజేలు. కళను గుర్తించి కళాభ్యాసనల్లో జీవితాలను తరింపచేసుకున్న ఎందరో మహానుభావాలు వారందరికీ కళాభివందనాలు. కళాభిమానులకు జోహార్లు. జయహో... విజయనగరం మహారాజా ప్రభుత్వ సంగీత, నృత్యకళాశాల... జయహో...



పదేళ్ళ ప్ర.ర.వే.

శనివారం ఏయూ హిందీ విభాగంలో యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ సెమినార్ హాల్‌లో సదస్సు జరిగింది. సిరిపురం నుండి హిందీ విభాగం వరకు రచయితలు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

(న్యూస్‌లీడర్, విశాఖపట్నం)



సదస్సులో మాట్లాడుతున్న కే.ఎన్. మల్లీశ్వరి



సదస్సులో పుస్తకావిష్కరణ చేస్తున్న ప్రముఖులు



ర్యాలీ నిర్వహిస్తున్న రచయితలు, వివిధ సంఘాల ప్రతినిధులు

జగన్‌తోనే ప్రజా సమస్యల పరిష్కారం

వైసీపీ నగర మహిళా అధ్యక్షురాలు గరికిన గౌరీ

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : రాష్ట్ర ప్రజల సమస్యలు పరిష్కారం కావాలంటే జననేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయితేనే సాధ్యమని, అందుకు ప్రజలంతా సహకరించాలని మాజీ కార్పోరేటర్, వైఎస్ఆర్‌సీపీ నగర మహిళా అధ్యక్షురాలు గరికిన గౌరీ పిలుపునిచ్చారు. దక్షిణ నియోజవర్గంలోని 28 వ వార్డుల్లో పార్టీ వార్డు మహిళా అధ్యక్షురాలు చిన్నమ్ములు ఆధ్వర్యంలో శనివారం “ రావాలి జగన్.. కావాలి జగన్”కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌరీతో పాటు పలువురు మహిళా నాయకులు,కార్యకర్తలు పాల్గొని ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందచేసి జగన్మోహన్‌రెడ్డి ఆశయాలు, సిద్ధాంతాలు వివరించారు. వైసీపీ ప్రకటించిన నవరత్నాలు, ఇతర కార్యక్రమాలు గురించి ప్రజల్లో అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా గౌరీ మాట్లాడుతూ అధికార తెలుగుదేశం పార్టీ ప్రజా వ్యతిరేక, నిరంకుశ



విధానాలుఅవలంభిస్తోందన్నారు.

ప్రజా సంక్షేమాన్ని, అభివృద్ధిని గాల్లోకి వదిలేసి టీడీపీ స్వంతలాభాన్ని చూసుకుందున్నారు. ప్రత్యేక హోదా విషయంలో కూడా టీడీపీ ప్రజలతో దోబూచులాడుతోందన్నారు. ఈ నగ్న సత్యాన్ని ప్రజలంతా గమనించారని, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీని ఓడించేందుకు సిద్దమౌతున్నారన్నారు. దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా ఆయన తనయుడు, రాష్ట్ర ప్రతిపక్షనేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజా పక్షాన పోరాడుతున్నారన్నారు. జగన్ అధికారంలోకి వస్తే రాష్ట్రానికి మళ్లీ రాజన్న రాజ్యం రాబోతోందన్నారు. రాష్ట్ర ప్రజలంతా జగన్‌ను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు వైపీపీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by V.V.Ramana Murthy and Printed at LEADER PRESS, 58-14-109/5, Block No. 113 A, VUDA Layout, Marripalem, Visakhapatnam - 530009, A.P. and Published at 47-10-7/3, Diamond Park Junction, Visakhapatnam - 530016, A.P.
EDITOR - V.V. RAMANA MURTHY, RNI NO: 72163/99, Registered Postal Regd. No. - VSP/211/2015-17 E-MAIL andhraleader@gmail.com, Telephone Nos. 0891-6660909, 93485 50909